ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

22-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 81, పేజీలు : 10+4 వెల : 6.50


**గోద్రా రైలు దగ్ధం కేసులో 8మందికి బెయిలు** 5లో

**బ్రిటన్ ఉప ప్రధాని డొమినిక్ రాబ్ రాజీనామా**

# ఆ 40 కోట్లు.. ఎవరికెంత?



## దస్తగిరి చెబుతున్నది నిజమేనా అని అవినాష్‌ను ప్రశ్నించిన సిబిఐ

## మూడవ రోజు కొనసాగిన విచారణ

## భాస్కర్ రెడ్డి, ఉదయ్‌ల సమక్షంలో ఆరుగంటలు ప్రశ్నల వర్షం

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న సి బిఐ విచారణ వేగం పుంజుకుంది. ఈ కేసులో అనుమానితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని వరుసగా మూడవ రోజు సిబిఐ అధికారులు ఆరు గంటలపాటు విచారించారు. ఇప్పటికే బుధ, గురువారాల్లో అవినాష్ రెడ్డిని విచారించిన సిబిఐ తాజా విచారణలో భాగంగా ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగించారు. ఇదే సమయంలో ఈ కేసులో ఇప్పటికే అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీలుగా వున్న అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, వీరి ముఖ్యఅనుచరుడు ఉదయ్ కుమార్‌రెడ్డిలను సిబిఐ అధికారులు చంచల్ గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకుని ఆరు గంటలకు పైగా విచారించారు. అవినాష్ రెడ్డిని ఈ నెల 25వ తేదీ వరకు నిత్యం విచారించేందుకు సిబిఐ అధికారులు హైకోర్టు నుంచి అనుమతి పొందడం తెలిసిందే. ఇదే ≫2

# ఆదాయ వృద్ధికి మెరుగైన చర్యలు



## గత ఆర్థిక సంవత్సరంలో వాణిజ్యపన్నుల ఆదాయం రూ.51,481 కోట్లు

## ఆదాయ రంగాల్లో మానవ ప్రమేయం తగ్గాలి: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ఆదాయాన్ని అందించే శాఖలల్లో మెరుగైన విధానాలను అమలు చేయాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహ్‌నరెడ్డి అధికారులను ఆదేశించారు.ఆయా శాఖల్లో ఆదాయవృద్ధి విధానాలు పటిష్టంగా ఉండేందుకు వీలుగా మానవ ప్రమేయాన్ని తగ్గించి,అత్యాధునిక సాంకేతికపరిజ్ఞానం ద్వారా సేవలను వినియోగించాలన్నారు.ఏపీ సీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో ఆదాయాన్ని అర్జించే శాఖలతో సమీక్షను శుక్రవారం నిర్వహించారు. వినూత్న విధానాలను అనుసరించడం ద్వారా గడిచిన ఆర్థిక సంవత్సరం(2022-23)లో ఎంత మేరకు లక్ష్యాలను సాధించామో వివిధ శాఖల అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం(2023-24)లో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.గత ఏడాదితో పోలిస్తే వాణిజ్యపన్నుల ఆదాయ వృద్ధిలో ఏపీ మెరుగైన పనితీరు కనపర్చినట్లు తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్రల కంటే మెరుగైన స్థానంలో ఏపీ ఉందన్నారు,గత ఏడాదితో పోలిస్తే కర్ణాటకలో 27.51శాతం, మహారాష్ట్రలో 24.4శాతం,ఆంధ్రప్రదేశ్‌లో 25,29శాతం వృద్ధి సాధించిందన్నారు.2022-23లో రాష్ట్రంలో వాణిజ్యపన్నుల ఆదాయం రూ.51,481 కోట్లు,93.24 శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్లు వెల్లడించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో అంటే 2023-24లో రూ.60,191కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.లీకేజీలను అరికట్టి, సమగ్ర పర్యవేక్షణల ద్వారా లక్ష్యాలను సాధించాలన్న సీఎం జగన్ ఆదేశాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.డేటా అనలిటిక్స్,ఆటోమేషన్‌శాఖలతో సమన్వయం, ఎగవేతల పట్ల అప్రమత్తత,సమర్ధత పెంచుకునే పద్ధతుల ద్వారా పనితీరును మెరుగుపర్చుకుంటున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.యంత్రాంగంలో సరైన విధానాలను అమలు చేయడం ద్వారా సమర్ధత గణనీయంఆ పెరుగుతుందని ఈ సందర్భంగా సీఎం జగన్ వ్యాఖ్యానించారు.దీని వలన లీకేజీలు అరికట్టడమే కాకుండా పన్ను చెల్లింపుదారులకు చక్కటి సేవలు అందుతాయన్నారు.తద్వారా ఆదాయాలు పెరుగుతాయన్నారు. స్టాంపులు రిజిస్ట్రేషనుల ఆదాయం వృద్ధి చెందినట్లుగా అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.2018-19లో ఈ శాఖ ఆదాయం రూ.4725కోట్లుగా ఉందన్నారు. ఇప్పుడు అంటే 2022-23ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేనాటికి రూ.8071కోట్లుకు ఆదాయం చేరినట్లు తెలిపారు.రిజిస్ట్రేషన్లు ,టౌన్ ప్లానింగ్ విభాగాలు,మండలకార్యాలయాలు, గ్రామవార్డు సచివాలయాల సహా ఇతర చోట్లకూడా ఎక్కడా కుడా అవినీతికి ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. సేవలు అందించడంలో అత్యంత పారదర్శకత ఉండాలన్నారు.ఎవరికి ఫిర్యాదు చేయాలన్న దానిపై ఏసీబీ నెంబర్లను ఆయా కార్యాలయాల్లో ప్రముఖంగా కనిపించేలా హోర్డింగ్స్ ఉంచాలన్నారు.మానవ ప్రమేయం తగ్గించి పారదర్శకతను పెంచే సాంకేతిక విధానాలపై అధ్యయనం చేసి వాటిని అమలులోకి తీసుకురావడంపై దృష్టిపెట్టాలన్నారు, వచ్చేసమీక్షా సమావేశంనాటికి మంచి మార్పులు కనిపించాలని ≫2

# సిఫార్సు లేఖలతో ఓ ఎమ్మెల్సీ 'వ్యాపారం'

## ఆరు విఐపి బ్రేక్ టిక్కెట్లకు రూ.1.05 లక్షలు వసూలు

## ఏలూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పిఎ, డ్రైవర్‌పై ఛీటింగ్ కేసు

**తిరుమల,ఏప్రిల్ 21 ప్రభాతవార్తప్రతినిధి:** బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉంటూ అనుచరులు, బంధువులు, ఇతరవర్గాల వారికి సేవాభావంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి సిఫార్సు లేఖలు జారీచేయాల్సిన ఆయన ఏకంగా దేవుని పేరుతో వ్యాపారాలు చేస్తూ టిటిడి విజిలెన్స్‌కు అడ్డంగా దొరికిపోయారు. స్వయంగా తానే దర్శనానికి వస్తున్నట్లు తన పిఎ ద్వారా విఐపి బ్రేక్ దర్శనానికి 10మందికి సిఫార్సు లేఖ ఇచ్చి మంజూరైన టిక్కెట్లను ఆధార్‌కార్డు మార్ఫింగ్‌చేసి శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ బ్రేక్‌లో వేరే భక్తులకు దర్శనం చేయించడంతో దొరికిపోయాడు. ఆయన ఏకంగా ఈనెలలోనే 19 సిఫార్సు లేఖలు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులకు ఎక్కువగా జారీ అయిన లేఖలతో అనుచరులే దళారులుగా మారారనేది వెల్లడైంది. దీనికి సంబంధించి టిటిడి విజిలెన్స్ వింగ్, తిరుమల 2టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలు చేయిస్తామని దళారులు భక్తులను ఏమార్చడం ఒకవైపు అయితే తమకు కావలసినవారికి, అనుచరులకు దేవుని దర్శనం చేయించాల్సిన ఎమ్మెల్సీ ఏకంగా దర్శనాలు దందా నడుపుతున్నాడు. ఒకనెల రోజుల్లోనే 19 సిఫార్సు లేఖలు ఆ ఎమ్మెల్సీ ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులకు ఇవ్వడం, తాజాగా శుక్రవారం ఉదయం పదిమంది భక్తులకు విఐపి బ్రేక్ దర్శనాల పేరుతో స్వయంగా వెంట తీసుకువచ్చిన ఎమ్మెల్సీ షేక్ షబ్జీ ఆధార్‌కార్డుల మార్ఫింగ్‌తో విఐపి బ్రేక్‌దర్శనం చేయించి 1.05లక్షల రూపాయలు తీసుకున్నట్లు టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు గుర్తించారు. భక్తుల నుంచి ఫిర్యాదుతో విజిలెన్స్ వింగ్ అధికారులు ఎమ్మెల్సీని అదుపులోకి తీసుకుని తదుపరి సమగ్రదర్యాప్తునకు తిరుమల 2టౌన్ పోలీసులకు అప్పగించారు. సిఫార్సు లేఖలపై దర్శనాలు చేయించడం వెనుక అనుమానం రావడంతో తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయం సిబ్బంది ఫిర్యాదుపై విజిలెన్స్ వింగ్ అధికారులు ఈ అక్రమాల గుట్టును రట్టుచేశారు. 2021లో ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా షేక్‌షబ్జీ గెలిచారు. ఆయన ఏకంగా తిరుమల వెంకన్న దర్శనాలకు సంబంధించి కల్పించిన కోటాను వినియోగించుకునేందుకు తిరుపతిలో వేణుగోపాల్ అనే పిఎను, కారుడ్రైవర్ దేగరాజును నియమించుకున్నారు. ఆయనకు సంబంధించిన దర్శన సిఫార్సు లేఖలను వీరిద్దరే నిర్వహిస్తున్నారు. ఇలా ఏకంగా ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ పేరున దర్శనాలకు సిఫార్సు లేఖలు వీరిద్దరే వ్యాపారం సాగించడం మొదలుపెట్టాడు. ఇప్పటికే నెలరోజుల వ్యవధిలో 19 సిఫార్సు లేఖులు భక్తులకు ఇచ్చినట్లు టిటిడి వద్ద సమాచారం ఉంది. ఇదే నేపథ్యంలో గురువారం ఉదయం కూడా తిరుమలకు చేరుకుని తనపేరుపై శుక్రవారం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలకు దరఖాస్తుచేశాడు. ఆయన వ్యక్తిగతంగా హాజరవుతుండటంతో టిటిడి అధికారులు కూడా విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీ చేశారు.ఈ టిక్కెట్లతో ఎమ్మెల్సీ కర్ణాటక బెంగుళూరుకు చెందిన భక్తులు రవీంద్ర మరో9మంది పేరున ఆధార్‌కార్డులతో విఐపి బ్రేక్ దర్శ ≫2



రాకెట్ శీర్షభాగంలో అమర్చిన ఉపగ్రహాలు

# పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగం నేడే

## ఒక్క నిమిషం ఆలస్యంగా కౌంట్‌డౌన్ ప్రారంభం

## ఇక నెలకో పిఎస్ఎల్‌వి రాకెట్ ప్రయోగం : సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు సరికొత్త పరిశోధనలు, ప్రయోగాలు చేస్తున్నారు. తాజాగా పిఎస్ఎల్‌వి రాకెట్‌ను వడివడిగా అనుసంధానం చేసి సమయం ఆదా చేసుకునేందుకు షార్‌లో మరో సౌకర్యాన్ని నిర్మించుకున్నారు. అక్కడ అనుసంధానం చేసిన రాకెట్‌లోని రెండు దశలను ప్రయోగ వేదికపైకి చేర్చి నాలుగు దశల పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్‌ను రూపొందించుకున్నారు. ఈ రాకెట్ ప్రయోగం శనివారం మధ్యాహ్నం 2.20 గంటలకు జరగనుంది. శుక్రవారం మధ్యాహ్నం 12.50గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. ముందుగా అనుకున్న దానికి ఒక్క నిమిషం ఆలస్యంగా కౌంట్‌డౌన్ ప్రారంభం కావడంతో ఇరవై ఐదున్నర గంటల కౌం ≫2

# 1 నుంచి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ బంద్!


**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** బిల్లుల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఏపీలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లోని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు నిర్ణయించాయి.తమకు రావాల్సిన సుమారు రూ.2వేల కోట్లు బిల్లులు చెల్లించనిదే ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించమని నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాలు ప్రభుత్వానికి తెలిపినట్లు సమాచారం.ఈ మాసాంతానికి కల్లా తమ బిల్లుల చెల్లింపు అంశాన్ని పరిష్కరించకుంటే సేవలు నిలిపివేస్తామని ప్రకటించాయి.మే 1 నుంచి సేవలను కొనసాగించలేమని నెట్‌వర్కు ఆస్పత్రుల యాజమాన్యాల సంఘం ఆరోగ్యశ్రీ సీఈవోకు లేఖను పంపించింది.భారీగా బకాయిలు పేరుకుని పోవడం వలన తాము సేవలను అందించడం కష్టమవుతుందని యాజమాన్యాల సంఘం తన లేఖలో తెలిపింది. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ప్రభుత్వం ఉచిత సేవలు అందిస్తుంది. వారి కేన్సర,బోన్‌మ్యారో తదితర సంక్లిష్ట వ్యాధులతో సహా ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలో నెట్‌వర్కు ఆస్పత్రుల ద్వారా ప్రభుత్వం వారికి వైద్యం అందిస్తోంది.అందుకయ్యే ఖర్చును ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లిస్తోంది. అలా చెల్లించాల్సిన బిల్లులు భారీగా ప్రభుత్వం తమకు పడిందని నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాల అభియోగం.

**బిజెపిలో చేరిన తులసి రామ చంద్ర ప్రభు** 2లో

# రైతు ఉత్పత్తులకు అంతర్జాతీయ ఖ్యాతి తెస్తా

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతును రారాజు చేస్తా

## రైతుల ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు




**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** రైతు బిడ్డగా రైతాంగం కోసం నిరంతరం శ్రమిస్తున్నానని, రైతును రారాజుగా చేసే సాకారం రానున్న రోజుల్లో సాఫల్యం కానుందని టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు తెలిపారు. చంద్రబాబునాయుడు మూడో రోజు పర్యటనలో భాగంగా రైతులతో శక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రైతులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ గ్రామాన్ని ప్రప ంచానికి అనుసంధానం చేయడం ద్వారా రైతులు పండించే ఉత్పత్తులను ఈ ట్రేడింగ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకోవచ్చని అన్నారు. వ్యవ సాయ రంగంలో సాంకేతికను ఉపయోగించుకుని నాణ్యమైన ఉత్పత్తులను పండించే విధంగా చేస్తానని అన్నారు. భూసార పరీక్షల ద్వారా నేల స్వభావం ఆధారంగా పంటలు సాగు చేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా పంటలను సాగు చేయడం జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. మహారాష్ట్ర నుంచి సుభాష్‌పాలేకర్‌ను పిలిపించి రైతులకు ఉపయో గపడే సలహాలు, సూచనలు ఇప్పించామని అన్నారు. రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాను కాబట్టే నీటి వసతి కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా భావించి నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టామన్నారు. వ్యవ సాయ రంగంలో ఆధునీకరణ కోసం స్ప్రింకర్లు, ట్రాక్టర్లు, ఇతరత్ర యంత్ర పరికరాలు సబ్సిడీపై అందించామని అన్నారు. రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేశామన్నారు. యాప్‌ల సాయంతో ట్యాక్సీలు, బైక్‌లను బుక్ చేసుకుని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరినట్టే రైతులు కూడా వారు పండించే ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడానికి మంచి ధరకు అమ్ముకోవడానికి కొనుగోలు దారులతో నేరుగా కనెక్ట్ కావచ్చన్నారు. విచక్షణ రహితంగా పురుగుమందులను వాడకం వలన రైతులు నష్టపో తున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు. 25ఏళ్లలోనే ప్రపంచంలోనే ఎక్కువ మంది కోటీశ్వరులు ఉండే నగరంగా హైద రబాద్ మారిందంటే టీడీపీ ముందుచూపేనని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఆ నమ్మకాన్ని ఒమ్ము చేశారని అన్నారు. పంటల భీమా సొమ్ముకట్టకుండా కట్టానని అసెంబ్లీలోనే అబద్దాలు చెప్పాడని అన్నారు. మొట్టమొ దటి సారిగా రైతుల కోసం అసెంబ్లీలో పోడియం వద్ద నేలపై కూర్చున్నానని అన్నారు. పంటల భీమా సొమ్ము కట్టని ప్రభుత్వ డొల్లతనాన్ని బయటపెట్టానని అన్నారు. జగన్ నోరు విప్పితే అబ్దదమని, ఎవరైనా ప్రశ్నిస్తే దౌర్జన్యమేనని అన్నారు. రాష్ట్రంపై రూ.10లక్షల కోట్లు అప్పు ఉందని, అది అంతా జగన్‌మోహన్‌రెడ్డో, నేనో తీర్చమని, అదంతా మీపై భారం పడి తీర్చాల్సి ఉంటుందని అన్నారు. సమాజం, రాష్ట్రంశాశ్వితం అనే ఆలోచనలేనివ్యక్తి జగన్ అని అందుకే అన్ని వర్గాల ప్రజలు బాధపడుతున్నా రని అన్నారు. వివిధ రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తొలుత మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుతో ఫొటో దిగే పక్రియ నిర్వహించారు.

**ఐఐటి మద్రాసులో మహారాష్ట్ర విద్యార్థి ఆత్మహత్య** 5లో






రిజిస్ట్రేషన్‌శాఖలో నూతన విధానాల వివరణాత్మక పత్రాన్ని శుక్రవారం ఆవిష్కరిస్తున్న సీఎం జగన్. చిత్రంలో మంత్రులు, అధికారులు తదితరులు

# ఆ 40 కోట్లు..ఎవరికెంత?

>> సమంలో భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు సిబిఐ హైకోర్టు నుంచి అనుమతి పొందడం విదితమే. మూడవ రోజు విచారణ కూడా వై.ఎస్ వివేకా హత్యలో సాక్షాలు, ఆధారాలు ఎందుకు చెరిపేశారు? వివేకా హత్యకు గురైతే గుండపోటుగా ఎందుకు ప్రచారం చేశారు? దీనివల్ల మీకు కలిగిన ప్రయోజనం ఏమిటీ? ఈ కేసులో 40 కోట్ల రూపాయల సుఫారి ఇస్తానన్నది నిజమా కాదా? ఇందులో కొంతమేర నిందితులకు ముట్టిన విషయం అవునా? కాదా? అప్రూవర్‌గా మారిన దస్తగిరి చెబుతున్నదానిపై మీ వివరణ ఏమిటీ? దస్తగిరి చెబుతున్నదంతా అబద్ధమని ఎలా అంటారు? అని సిబిఐ అధికారులు ముగ్గరిని ప్రశ్నించారని సమాచారం. వివేకానంద రెడ్డిని హత్య చేసేందుకు 40 కోట్ల రూపాయల డీల్ కుదిరిందని దస్తగిరి చెబుతున్న దాంట్లో నిజాలు ఎంతవరకు వున్నాయి? ఈ నిధులు ఎవరు సమకూర్చారు ? ఇందులో ఎవరి వాటా ఎంత వరకు వుంది? అనే అంశాలపై సిబిఐ ముగ్గరిని ప్రశ్నిం చిందని తెలిసింది. వివేకా హత్య కేసులో కీలక నిందితుడైన సునీల్ యాదవ్‌కు కోటి రూపాయలు బదిలీ చేసింది ఎవరు? ఈ డబ్బులు అప్పటికప్పుడు ఎవరు సమ కూర్చారు? అని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ప్రశ్నించారని సమాచారం. వివేకా హత్య జరిగిన రోజున భాస్కర్ రెడ్డి రెండు సెల్‌పోన్లు ఎందుకు స్విచాఫ్ చేశారు? దీని వెనుక గల కారణాలు ఏమిటీ? అని సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డితో పాటు ఉదయ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో పాటు వివేకా హత్య జరిగిన ముందు రోజున శివశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలు, సునీల్ యాదవ్‌లు మీ ఇంట్లో ఎందుకు వున్నారు...? అనే విషయాలపై అవినాష్ రెడ్డితో, భాస్కర్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించి నట్లు తెలిసింది. వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డి తో మీకున్న సంబంధాలు ఏమిటీ? ఈ క్రమంలో అవినాష్ రెడ్డిని విచారించిన సమయంలో ఆయన వెల్లడించిన సమాచారం ఆధారంగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కు మార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించారు. సిబిఐ అధికారుల విచారణలో వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా అప్రూ వర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూ లంపైనే అధికారులు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. వివేకా హత్యకు గురికాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఎందుకు అబద్ధం చెప్పాల్సి వచ్చిందని అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు పదే పదే ప్రశ్నించారని తెలిసింది.

కాగా విచారణ తరువాత అవినాష్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటల తరువాత జూబ్లీహిల్స్‌లోని తన ఇంటికి వెళ్లిపోయారు. కాగా అప్పటి వరకు సిబిఐ కస్టడీలో వున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను వైద్య పరీక్షల తరువాత తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా అవినాష్ రెడ్డిని శనివారం నాడు సిబిఐ అధికారులు విచారణ చేస్తారా ? లేదా? అనేది తేలాల్సి వుంది. దీనిపై శుక్రవారం రాత్రి సమాచారం ఇస్తామని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి సమాచారం అందించారు. అయితే చంచల్‌గూడ జైల్లో వున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిల విచారణ మాత్రం యధావిధిగా కొనసాగుతుందని సిబిఐ అధికారులు చెబుతున్నారు.

# ఆదాయ వృద్ధికి మెరుగైన చర్యలు

>> అధికారులను ఆదేశించారు. 2018-19తో పోలిస్తే 2022-23లో 12.61శాతం లిక్కరు వినియోగం తగ్గినట్లు అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. 2018-19లో 384.3 లక్షల కేసుల లిక్కర్‌ను రాష్ట్రంలో వినియోగిస్తే, 2022-23లో 335.9లక్షలు కేసుల లిక్కరు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. 2018-19లో 277.1లక్షల కేసుల బీరును వినియోగిస్తే, 2022-23లో 116.7లక్షల కేసుల బీరు మాత్రమే వినియోగించినట్లు తెలిపారు. 2018-19తో పోలిస్తే 2022-23లో 57.87శాతం తక్కువగా బీరు వినియోగించినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఇది మంచి ఫలితమని సీఎం వ్యాఖ్యానిస్తూ డ్రగ్స్, మత్తు పదార్థాలను నివారించడానికి, వాటి పంపిణీ అడ్డుకోవడానికి అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల దగ్గర కచ్చితంగా టోల్‌ఫ్రీ నెంబరు ఉండేలా హోర్డింగ్‌లు పెట్టాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. డ్రగ్స్ నివారణ కార్యక్రమాలు, టోల్ ఫ్రీనంబర్ పనితీరుపై ప్రతి జిల్లాలో ప్రతి 15 రోజులకు ఒక పర్యాయం మాక్‌డ్రిల్ చేపట్టాలన్నారు. గనులు, ఖనిజాల శాఖలో 2022-23 సంవత్సరంలో రూ.4500కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా రూ.4,756 కోట్లు ఆదాయం లభించినట్లు వివరించారు. గత ఏడాదతో పోలిస్తే 26శాతం వృద్ధి సాధించామన్నారు. ఈ ఏడాది రూ.6వేల కోట్ల మేర ఆదాయ లక్ష్యాన్ని పెట్టుకున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఈ ఏడాది రూ.6వేలకోట్లు మేర ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రవాణాశాఖలో 2018-19లో ఆదాయం రూ. 4294.12కోట్లు ఉందన్నారు. ఈ శాఖలో 95.42 శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. 2018-19లో ఈ ఆదాయం రూ.3224.98కోట్లు ఉందన్నారు. ఇప్పటికి రవాణా శాఖలో అనుహ్యంగా వృద్ధి ఉందన్నారు. తాజా ఆర్థిక సంవత్సరంలో రవాణాశాఖ ఆదాయ లక్ష్యం రూ.6999.42కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. నూరు శాతం లక్ష్యాలను సాధించే దిశలో రవాణాశాఖ పనితీరును మెరుగుపరా ్చలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధరా ్మన ప్రసాదరావు, స్పెషల్ సీఎస్‌లు నీరబ్‌కుమార్, రజత్‌భార్గవ, భూగర్భగనుల శాఖ ముఖ ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది,. ముఖ్యకార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా, రవాణాశాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, పీసీసీఎఫ్ వై.మధుసూదన్‌రెడ్డి, వాణిజ్యపన్నుల శాఖ కార్యదర్శి గుల్జార్, రవాణాశాఖ కమీషనర మనీష్‌కుమార్ సిన్హా, పురపాలకశాఖ కమీషనర్ రామకృష్ణ, సేల్స్ టాక్స్ స్పెషల్ కమిషనర్ అభిషిక్త్ కిశోర్, అడిషనల్ డీజీలు ఎన్.సంజయ్, రవిశంకర్ అయ్యన్నార్, ఏపీ బెవరేజెస్ కార్పోరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, మైన్స్ డైరెక్టర్ విజి వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



బిఎస్ఆర్ సంస్థ పరిసరాల్లో చెలరేగుతున్న మంటలు

# రాజధానిలో భారీ అగ్ని ప్రమాదం

## బూడిదైన రూ.కోట్లు విలువ చేసే నిర్మాణ సంస్థ సామాగ్రి

**తుళ్లూరు, ఏప్రిల్21, ప్రభాతవార్త:** రాజధాని అమరావతి ప్రాంతంలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అనంతవరం రెవెన్యూ పరిధిలో బీఎస్ఆర్ నిర్మాణ సంస్థ రాజధాని 6వ ప్యాకేజీ పనులకు సంబంధించిన సామాగ్రిని నిల్వ చేసారు. 20 ఎకరాల విస్తీర్ణంలో ఆరు ప్యాకేజీల సరుకుకు గత నాలుగు సంవత్సరాలుగా అక్కడే నిల్వ ఉంచారు. తేనె సేకరించేందుకు వచ్చిన వారు నిప్పంటించారని పలువురు చెబుతుంటే.. సంస్థ సెక్యూరిటీ సిబ్బందిలోని ఓ వ్యక్తే రహదారి పక్కన ఉన్న చెత్తాచెదారం పోగు చేసి నిప్పంటిచడం వల్ల చుట్టూ ఎండుగడ్డి ఉండడంతో ఊహించని ప్రమాదం జరిగిందని పలువురు చెబుతున్నారు. అయితే సదరు సంస్థ పరిసరాల్లోకి అనుమతి లేని వ్యక్తులు వెల్లకుండా సెక్యూరిటీ సిబ్బంది కూడా ఉంది. కారణాలేమైనా నిప్పు అంటుకున్న సమయంలో గాలి వేగం, ఎండ అధికంగా ఉండడంతో మంటలు చెలరేగాయి. దీంతో పరిసరాల్లో ఉన్న పైపులు, పవర్ కేబుల్స్, అండర్‌గ్రౌండ్ కేబుల్స్‌కు మంటలు వ్యాపించాయి. ప్రమాదం జరిగిన కొంత సేపు తరువాత ఫైర్ ఇంజన్ వచ్చినప్పటికీ అదుపు చేయలేని పరిస్థితి ఉంది. ఈ ప్రమాదంలో పరిసరాల్లో ఉన్న పైపులు దాదాపుగా అగ్నికి ఆహుతయ్యాయి. వాటి విలువ రూ.కోట్లలో ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. బిఎస్ఆర్ ప్రాజెక్టు డైరక్టర్ నారాయణ మాట్లాడుతూ ప్రమాదం జరిగినట్టు ఉదయం 10.20కి సమాచారం రాగా అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చామని.. మధ్యాహ్నం 12.00 గంటలకు ఫైర్ ఇంజన్ వచ్చిందన్నారు. ఒక్కటే ఫైర్ ఇంజన్ అవడంతో మంటలు అదుపుచేయలేక పోయామన్నారు. 20 ఎకరాల విస్తీర్ణంలో పలు ప్యాకేజీల పనులసామాగ్రి నిల్వ చేసినట్టు తెలిపారు. ప్రమాదానికి కారణాలు..ఎంత మేర నష్టం జరిగిందనేది తెలియాల్సి ఉందని స్పష్టం చేశారు.



తులసి రామచంద్రప్రభుకు బొకే ఇచ్చి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సోము వీర్రాజు

# బిజెపిలో చేరిన తులసి రామచంద్ర ప్రభు

**గుంటూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ పారిశ్రామికవేత్త, తులసి సీడ్స్ అధినేత తులసి రామ చంద్రప్రభు, యువ పారిశ్రామికవేత్త తులసి యోగీష్ చంద్ర భాజపాలో చేరారు. రాజమహేంద్రవరం భాజపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భాజపా అగ్రనేతల సమక్షంలో పార్టీలో చేరారు.. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు సోము వీర్రాజు తులసి రామచంద్ర ప్రభుకు పార్టీ జెండా కప్పి, పులబొకే ఇచ్చి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు, కేంద్ర మంత్రి మురళీధరన్, భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి పురంధేశ్వరి, పార్టీ నాయకులు తోట రామకృష్ణ, బైరిసెట్టి మల్లికార్జునరావు, చందు సాంబశివరావు, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తులసి రామచంద్రప్రభు మాట్లాడుతూ, భాజపా పాలనలో మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిరంగంలో దూసుకుపోతోందని అన్నారు. మోడీ ఆశయాలు, ఆలోచనలా విధానాలు నచ్చి పార్టీలో చేరటమైందన్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన తులసి రామ చంద్రప్రభును పలువురు ఘనంగా కొనియాడుతూ అభినందించారు. తులసి రామచంద్ర ప్రభు పార్టీలో చేరటం శుభపరిణామం అని అన్నారు.

# పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగం నేడే

>>ట్‌డౌన్ తర్వాత శనివారం మధ్యాహ్నం 2.20 గంటలకు ఈ రాకెట్ ప్రయోగం జరగనుంది. సింగపూర్ దేశానికి చెందిన రెండు ఉపగ్రహాలతో పాటు భారత శాస్త్రవేత్తలు అంతరిక్షంలో పరిశోధనలకు అవసరమైన పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్‌ను ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోటలో ఇస్రోఛైర్మన్ ఎస్. సోమనాథ్ ఆధ్వర్యాన రాకెట్ ప్రయోగ తుదిఏర్పాట్లు జరుగుతున్నాయి. సింగపూర్ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు, ఇస్రోశాస్త్రవేత్తలు, న్యూస్పేస్‌ఇండియాలిమిటెడ్ ప్రతినిధులు ఈ ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు.

**28 నిమిషాల వ్యవధిలో:** రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత 28 నిమిషాల 23 సెకన్లకు ఉపగ్రహాలు, పిఓఇఎం ఉపకరణాలను అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యలోకి విడిచిపెట్టాల్సి ఉంది. మొదట 741 కిలోల బరువు ఉన్న సింగపూర్‌కు చెందిన టెలియోస్-2 ఉపగ్రహాన్ని, అనంతరం 16 కిలోల బరువు ఉన్న సింగపూర్ దేశానికే చెందిన లూమినైట్-4 ఉపగ్రహాన్ని అంతరిక్ష కక్ష్యలో జారవిడవవలసి ఉంది. భూమికి 586 కిలోమీటర్ల దూరంలో 20 నిమిషాల 35 సెకన్లకు ఈ రెండు ఉపగ్రహాలు విడిచిపెట్టేలా శాస్త్రవేత్తలు గమ్యాన్ని నిర్దేశించారు. అనంతరం పిఎస్ఎల్‌వి నాల్గవ దశ కొంతమేర ప్రయాణిస్తుంది. ఈ నాలుగో దశలో పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్-2 ఉండి అందులో అమర్చిన ఏడు ఉపకరణాలు ఒక్కోచోట విడిచిపెట్టేలా ఈ ప్రయోగాన్ని నిర్దేశించారు. వీటిని కొన్ని శాస్త్రీయ ప్రయోగాలు చేయడానికి ఉపయోగిస్తారు. ఇస్రో బెల్లాట్రిక్స్ ధ్రువా స్పేస్ మరియు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థలు ఈ ఏడు ఉపకరణాలను రూపొందించాయి. ఇవన్నీ అంతరిక్షంలో చేరేటప్పటికి 1694 సెకన్ల సమయం పడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ప్రయోగ విజయం తర్వాత పిఎస్ఎల్‌వి అనుసంధాన భవనం అందుబాటులోకి వచ్చిన కారణంగా నెలకొక్క పిఎస్ఎల్‌వి రాకెట్ రూపొందించి అనుసంధానం చేసి ప్రయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ప్రకటించారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్ రంజాన్ శుభాకాంక్షలు

**విజయవాడ,ఏప్రిల్21 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన రంజాన్ పండుగ(ఈద్-ఊల్ -ఫితర్) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌ఏపీ అబ్దుల్ నజీర్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో గవర్నర్ అబ్దుల్‌నశీర్ ముస్లిము సోదరులందరి రంజాన్ మంచి శుభాలను కలుగ చేయాలని ఆకాంక్షించారు. రంజాన్ ఒక మహత్తర సందేశాన్ని ప్రజలకు అందిస్తుందన్నారు. ఆ సర్వేశ్వరుని ఆదేశాలకు అనుగుణంగా రంజాన్ మాసంలో కఠోర ఉపావాస దీక్షను సాగించే ముస్లింసోదరులు, బీదసాదల పట్ల చూపించే ఆదరణ మరువలేనిదన్నారు. రంజాన్ క్షమాగుణాన్ని ప్రబోదిస్తోందన్నారు. తద్వారా ప్రతి ముస్లిము దేవుని సన్నిహితమవుతారన్నారు. ఈ సమాసంలో ఉపవాసం. భక్తి, ధానధర్మాలు సీ ్వయ నియంత్రణను గుర్తు చేస్తాయన్నారు. సమస్త జన శ్రేయస్సు ఆశిస్తూ సాగించే పవిత్ర ప్రార్ధనలు అందరికి మంచిని కలిగిస్తాయన్నారు. ఖురాన్ ప్రభోదాలు తరతరాలుగా సమాజాన్ని మంచి మార్గంలోకి నడిపెందుకు మార ్గదర్శనం చేస్తున్నాయన్నారు. ఈ పవిత్ర రంజాన్(ఈద్ ఉల్ ఫితర్) రోజున ప్రతి ఒక్కరి విశ్వాసాలను గౌరవిస్తామని, స్వచ్ఛత సౌభాతృతను కలిగివుంటామని ప్రతిన చేయాలన్నారు., కరోనా నియమావళిని పాటిస్తూ పండుగను జరుపుకోవాలని కోరారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ట్వీటరు వేదికగాను, సీఎంవో కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారాను అల్లాహ్ దీవెనలతో రా ష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలన్నారు. కరోనా మహమ్మారి నుంచి బయటపడి ప్రతి ఒక్కరు ఆయురా రోగ్యాలతో జీవించాలన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతలన కలయికే రంజాన్ మాసం విశిష్టత అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెల రోజుల పాటు కఠోర ఉపవాసదీక్షతో నిష్టగా అల్లాహును ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారన్నారు. సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు.

# రిజిస్ట్రేషన్స్‌శాఖలో పలు సంస్కరణలు: సిఎం జగన్

విజయవాడ, ఏప్రిల్21, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో రిజిస్ట్రేషన్స్ శాఖలో ప్రజలకు పూర్తి స్థాయి పారదర్శక విధానంతో సేవలందించేందుకు సాంకేతికంగా పలు సంస్కరణలను తీసుకుని వస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్స్ శాఖలో ఇ-స్టాంపింగ్ సేవలను క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వెఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించారు. నూతన విధానాల వివరణాత్మక పత్రాన్ని ఆవిష్కరించారు. దీంతో రిజిస్ట్రేషన్స్ సేవలు సులభతరం అయ్యాయి. సీఎస్‌సీ కేంద్రాలు, స్టాంప్ అమ్మకందారులు, స్టాక్ హోల్డింగ్ బ్రాంచ్‌లు కలిపి మొత్తం 1400కు పైగా కేంద్రాల వద్ద సదుపాయం అందుబాటులో ఉంటుంది. మరో 1000కిపైగా కేంద్రాల వద్ద త్వరలో ఈసేవలు అందుబాటులోకి రానున్నట్లు సీఎం జగన్ తెలిపారు. కార్యక్రమానికి డిప్యూటీ సీఎంలు నారాయణస్వామి, కొట్టు సత్యనారాయణ, బూడి ముత్యాలనాయుడు, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, ఐటీ సలహాదారులు శేషిరెడ్డి, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ కమిషనర్, ఐజీ రామకృష్ణ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్స్ డీఐజీ(గుంటూరు) జి.శ్రీనివాసరావు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# సిఫార్సు లేఖలతో ఓ ఎమ్మెల్సీ 'వ్యాపారం'

>> నాలు పొందాడు. ఈయన పేరున ఉన్న సిఫార్సు లేఖను తిరుపతిలో ఉంటున్న పిఎ వేణు, కారుడ్రైవర్ దేగరాజు సమర్పించారు. ఈ లేఖపై మంజూరైన విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్ భక్తుల్లో ముగ్గురు రాలేదు. వారి పేరున ఇతరులను తనవెంట తీసుకెళ్ళాడు. వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లో భక్తుల ఆధార్‌కార్డులు మార్ఫింగ్ చేసి ఈ అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. వెంటనే అక్కడే వున్న విజిలెన్స్ వింగ్ అధికారులు భక్తులను విచారణ చేశారు. విచారణలో 6విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లకు 1.05లక్షలు రూపాయలు వసూలు చేసినట్లు వెల్లడించారు. ఆ మొత్తాన్ని ఎమ్మెల్సీ కారుడ్రైవర్ దేగరాజుఅకౌంట్లో నగదు జమచేసినట్లు ఆధారాలతో తెలిపారు. ఈ సంఘటనతో ఎమ్మెల్సీ దర్శనాల దందా సంచలనంగా మారింది. తిరుమల 2టౌన్ పోలీసులు ఎమ్మెల్సీ షేక్‌షబ్జీని అదుపులోకితీసుకుని విచారణ చేపట్టారు. దర్శనాల దందా వ్యాపారంలో మొదటి నిందితుడిగా ఆయన పిఎ వేణుగోపాల్, రెండవ నిందితుడుగా డ్రైవర్ దేగరాజు, మూడవ నిందితుడుగా ఎమ్మెల్సీ షేక్‌షబ్జీపై 420,468,472 రెడ్‌విత్ 34 సెక్షన్ల క్రింద తదుపరి కేసు నమోదు చేసి వీరందరికీ 41ఎ క్రింద నోటీసులిచ్చి పంపారు. కాగా ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతున్న సిఫార్సు లేఖలు జారీ చేస్తూ వ్యాపారం చేస్తున్న మరో 16మంది వ్యవహారంపై టిటిడి విజిలెన్స్ వింగ్ దృష్టి సారించింది.

**శాసనమండలి సభ్యత్వం రద్దుచేయాలి:** తనకున్న విచక్షణా కోటాను దుర్వినియోగం చేసి, భక్తులకు అధిక ధరలకు వ్యాపారం చేసిన ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ శాసనమండలి సభ్యత్వాన్ని రద్దుచేయాలని టిటిడి బోర్డు మాజీ సభ్యుడు, బిజెపి అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై మండలి ఛైర్మన్ స్పందించి ఆయన సభ్యత్వాన్ని రద్దుచేయాలన్నారు.

## వారం - వర్జ్యం

22-4-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కారి అశ్విని

విదియ ఉ.08-05; కృత్తిక రా.11-48

వర్జ్యం ఉ.11-33 ల 01-10

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**వృషభం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మిథునం:** గృహ సౌఖ్యం. రుణాలు చేయాల్సి వస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** ప్రతికూలతలుంటాయి. వృథా ఖర్చులుంటాయి. శుభ వార్తలు వింటారు.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. వస్త్రాభరణాలు కొనుగోలు.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. అనుకోని ధన యోగం.

**వృశ్చికం:** రుణాలు తీరుస్తారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబ ఖర్చులు అధికం. సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** శారీరక, మానసిక ఒత్తిడికి లోనవుతారు. ఉద్యోగులకు బాగుంటుంది.

**కుంభం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆర్థికాభివృద్ధి సంతృప్తికరం.

**మీనం:** వృత్తి ఉద్యోగాల్లో వ్యతిరేకతలు. మనోధైర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:21/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 846314
2nd Prize Rs.7000/- 70228
3rd Prize Rs.3500/-
24626 36073 37248 40120 46872
48623 58065 68786 74130 91282
4th Prize Rs.200/-
1830 1897 1946 4249 5263 5653 6027
7856 7900 9114
5th Prize Rs.100/-
2079 2110 2175 2772 3828 4627 7200
7275 7556 8995
6th Prize Rs.50/-
0050 1962 2926 4353 5289 7005 8974
0053 2016 2963 4406 5442 7383 9024
0134 2033 2994 4505 5493 7415 9209
0562 2046 3505 4538 5594 7499 9350
0889 2170 3537 4579 5680 7626 9440
0945 2177 3584 4676 5703 7696 9487
0962 2276 3585 4766 5955 7803 9516
1032 2377 3668 4770 6100 7910 9632
1038 2422 3924 4834 6264 8126 9833
1202 2493 3965 4866 6454 8188 9919
1583 2506 3974 4930 6679 8240
1606 2561 4007 4942 6720 8769
1780 2613 4023 4966 6762 8841
1818 2845 4194 5027 6776 8856
1843 2892 4241 5185 6823 8860

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 138259
2nd Prize Rs.7000/- 38121
3rd Prize Rs.3500/-
03377 09571 12448 26453 26876
31778 37051 40285 41750 75186
4th Prize Rs.200/-
0968 1607 1913 2981 4177 4586 5235
5534 6473 7429
5th Prize Rs.100/-
0144 2608 2683 3421 3784 5192 5846
6169 6974 8972
6th Prize Rs.50/-
0016 1856 3116 4908 6520 7948 9214
0023 2057 3150 5170 6673 8016 9280
0100 2100 3253 5196 6824 8253 9419
0194 2129 3297 5463 6873 8288 9510
0202 2199 3378 5482 6897 8293 9521
0251 2366 3510 5654 7088 8373 9698
0335 2417 3823 5726 7110 8394 9800
0425 2583 3881 5744 7211 8481 9806
0497 2797 3987 5911 7225 8603 9834
0518 2866 4047 5952 7293 8771 9932
0622 2879 4346 6034 7396 8857
0891 2900 4536 6161 7445 9010
0896 2958 4573 6248 7470 9013
1342 2978 4668 6300 7551 9084
1376 3048 4863 6371 7796 9209

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:21/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 214936
2nd Prize Rs.7000/- 83437
3rd Prize Rs.3500/-
00010 13492 43187 49503 51631
53497 84412 89807 92257 92834
4th Prize Rs.200/-
2297 2917 3120 3711 4598 5479 5884
7434 8328 9913
5th Prize Rs.100/-
1285 1332 3017 3702 3726 4207 4491
5580 6205 9648
6th Prize Rs.50/-
0335 1622 3049 4765 5890 7323 8910
0590 1641 3090 4773 5914 7612 8958
0656 1765 3118 4977 5932 7655 9090
0954 1887 3533 5032 5988 7700 9441
0956 1951 3936 5049 6183 7721 9495
0990 1966 4019 5057 6250 7850 9546
1113 2075 4061 5085 6580 7851 9607
1160 2111 4091 5137 6662 7949 9718
1170 2677 4137 5151 6701 8176 9844
1207 2709 4139 5210 6870 8247 9873
1283 2720 4250 5240 6956 8373
1316 2744 4339 5379 6991 8528
1452 2790 4454 5516 7072 8712
1474 2903 4483 5826 7094 8722
1499 2923 4588 5838 7194 8829

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 459721
2nd Prize Rs.7000/- 99532
3rd Prize Rs.3500/-
05449 23461 25158 38329 45428
46584 52926 65148 65428 96775
4th Prize Rs.200/-
3095 3247 3695 4607 4903 5863 6149
7431 8335 8382
5th Prize Rs.100/-
2268 4952 5010 5783 5820 5897 6444
7478 8475 9071
6th Prize Rs.50/-
0036 0928 2822 4532 6082 7391 8623
0126 1157 2826 4537 6090 7499 8641
0176 1357 2908 4617 6201 7516 8787
0247 1413 2990 4652 6339 7545 9067
0353 1889 2992 4722 6438 7571 9113
0402 2004 3127 4843 6556 7628 9198
0489 2133 3279 4928 6577 7666 9431
0550 2174 3485 4957 6700 7672 9511
0616 2238 3644 4961 6876 7938 9569
0736 2397 3703 5416 6923 8060 9886
0775 2423 3746 5508 6999 8300
0869 2508 3836 5580 7095 8325
0897 2529 3838 5642 7150 8398
0902 2593 3984 5798 7364 8487
0918 2618 4141 5880 7369 8558

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:21/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 539287
2nd Prize Rs.7000/- 44881
3rd Prize Rs.3500/-
02409 07800 08656 10783 21666
26022 60718 77738 89116 91895
4th Prize Rs.200/-
0897 1049 1095 2182 3037 3072 3393
4639 4692 6971
5th Prize Rs.100/-
0296 2244 4053 4830 5045 7447 8425
9096 9105 9489
6th Prize Rs.50/-
0080 2098 4115 5731 6906 8317 9472
0171 2111 4245 6030 6931 8325 9585
0304 2216 4314 6039 6965 8348 9603
0819 2236 4513 6137 6986 8436 9609
0914 2466 4532 6251 7109 8684 9691
1126 2628 4676 6518 7206 8712 9706
1168 2718 4843 6540 7343 8755 9757
1477 2927 5053 6546 7423 8894 9835
1604 3081 5192 6584 7761 8900 9865
1734 3295 5231 6657 7951 8920 9891
1781 3364 5331 6782 7980 8926
1893 3493 5333 6802 8015 9078
1921 3841 5392 6856 8023 9123
1933 3849 5425 6882 8099 9210
1947 3926 5558 6899 8301 9261

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 358492
2nd Prize Rs.7000/- 02805
3rd Prize Rs.3500/-
05414 19259 28539 28540 28886
40968 54011 54688 82539 89054
4th Prize Rs.200/-
0134 1258 2721 3472 3513 4844 5069
6122 6546 7910
5th Prize Rs.100/-
0445 1262 2480 3194 4308 5421 5435
6467 7091 7537
6th Prize Rs.50/-
0133 1784 3710 4753 6742 8194 9435
0310 1883 3815 5008 6872 8271 9453
0320 1924 3859 5065 6880 8275 9483
0384 1986 3864 5264 6944 8431 9563
0443 2009 4035 5402 7147 8529 9574
0668 2054 4146 5427 7155 8632 9593
0685 2418 4218 5953 7222 8760 9713
0792 2465 4304 6014 7299 8862 9826
0802 2604 4317 6105 7307 9070 9840
0960 2630 4338 6216 7417 9124 9848
1063 2750 4362 6240 7528 9138
1137 3019 4377 6509 7564 9235
1148 3048 4410 6532 7764 9254
1424 3072 4605 6570 7965 9295
1569 3431 4628 6655 8077 9335

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:21/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 637422
2nd Prize Rs.7000/- 90280
3rd Prize Rs.3500/-
09059 12276 25365 33823 51932
72055 73767 80025 83722 94915
4th Prize Rs.200/-
1286 4315 4488 4538 4653 5054 6452
6991 8483 9689
5th Prize Rs.100/-
0568 1179 1220 1467 1637 1742 2818
5632 5945 9166
6th Prize Rs.50/-
0017 1629 2608 4009 5658 7453 8565
0040 1648 2687 4124 5692 7488 8599
0163 1664 2700 4150 5817 7574 8756
0265 1833 2753 4261 5886 7778 8786
0315 1882 2803 4375 5900 7960 9036
0457 1993 2931 4528 5921 7993 9051
0481 2086 3144 4625 6241 7996 9376
0611 2190 3155 4839 6306 8066 9489
0695 2202 3359 5171 6344 8106 9691
0893 2217 3636 5284 6393 8143 9988
1143 2235 3701 5300 6487 8246
1289 2240 3714 5340 6607 8269
1385 2419 3817 5457 6686 8421
1507 2439 3828 5567 7024 8498
1555 2471 3998 5612 7223 8544

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 591863
2nd Prize Rs.7000/- 28288
3rd Prize Rs.3500/-
21465 37096 37214 40275 66992
68369 70353 73365 92521 92539
4th Prize Rs.200/-
0387 1729 2578 3234 3250 5706 5952
7320 9097 9874
5th Prize Rs.100/-
0475 2608 2916 2933 3399 5081 5932
7612 8994 9033
6th Prize Rs.50/-
0013 1569 3388 4635 6567 8130 9228
0052 1707 3483 4680 6722 8148 9242
0270 1708 3521 4748 6947 8176 9255
0365 1905 3590 4773 6998 8226 9384
0404 2011 3908 5292 7117 8341 9562
0573 2052 4003 5403 7158 8354 9573
0609 2065 4059 5410 7189 8443 9665
0661 2450 4069 5473 7255 8532 9691
0687 2583 4179 5713 7274 8578 9732
0689 2646 4286 5763 7353 8629 9997
0749 2935 4311 5786 7379 8773
1047 3023 4363 5787 7400 8938
1431 3193 4459 5997 7690 8943
1516 3212 4508 6477 7848 9004
1565 3378 4594 6527 7913 9109

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:21/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 732500
2nd Prize Rs.7000/- 47247
3rd Prize Rs.3500/-
10681 12717 29940 38499 52146
55076 70943 78251 79803 82625
4th Prize Rs.200/-
0599 0876 1088 4835 4876 5451 5690
5720 9609 9816
5th Prize Rs.100/-
1261 2661 2810 2917 3784 3800 5692
6377 7196 8460
6th Prize Rs.50/-
0073 1681 3211 4621 6374 7968 9006
0248 1687 3225 4649 6660 8158 9129
0472 1724 3360 4859 6712 8170 9399
0712 1800 3372 4884 6849 8256 9482
0745 1801 3401 4951 7128 8260 9490
0923 1999 3548 5128 7157 8382 9497
0991 2250 3591 5182 7291 8485 9633
1089 2283 3604 5540 7376 8507 9787
1100 2314 3662 5642 7427 8516 9806
1157 2385 3732 5795 7469 8593 9860
1266 2414 3879 5965 7643 8690
1321 2585 4268 6035 7836 8703
1366 2883 4291 6051 7847 8786
1440 3049 4362 6140 7885 8802
1499 3190 4472 6288 7910 8876

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 145609
2nd Prize Rs.7000/- 62720
3rd Prize Rs.3500/-
22066 25357 41954 44651 46021
47499 62577 77144 82210 97952
4th Prize Rs.200/-
1908 2955 3716 3831 4575 4591 7313
7448 8859 9656
5th Prize Rs.100/-
0012 0451 1545 5282 5914 6025 6902
7191 7845 9178
6th Prize Rs.50/-
0037 1277 2654 3926 4895 6510 8835
0155 1383 2862 3995 4899 6623 8911
0288 1384 2931 4063 5032 6640 8932
0337 1388 2984 4115 5056 7065 8998
0373 1460 3026 4142 5237 7079 9022
0428 1741 3215 4181 5292 7178 9447
0490 1775 3258 4209 5746 7260 9521
0549 1873 3306 4234 5757 7335 9628
0560 1885 3386 4276 5782 7557 9880
0632 1955 3391 4291 5787 7700 9931
0673 2326 3394 4407 5859 7850
0839 2441 3460 4476 6129 7875
0852 2445 3586 4714 6177 7943
1060 2528 3749 4729 6369 8332
1257 2543 3879 4745 6409 8625

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:21/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 625737
2nd Prize Rs.7000/- 71580
3rd Prize Rs.3500/-
14559 25107 36441 47611 58308
58789 69541 71241 82110 93643
4th Prize Rs.200/-
0168 1960 3096 4435 6002 6500 6678
7261 8650 8800
5th Prize Rs.100/-
1810 2712 4875 5049 5966 6588 6812
6829 8099 8877
6th Prize Rs.50/-
0084 1366 2314 3252 5807 6965 8568
0196 1398 2315 3298 5830 7037 8589
0199 1417 2380 3418 5849 7175 9184
0234 1451 2482 3448 5880 7251 9290
0314 1458 2500 3473 5992 7605 9400
0415 1480 2651 3685 6053 7672 9562
0433 1586 2726 4054 6351 7840 9677
0447 1658 2877 4072 6380 7860 9850
0592 1837 2934 4085 6570 8090 9932
0622 1919 2970 4455 6638 8182 9963
0770 1957 3034 5403 6645 8205
0883 2088 3053 5466 6710 8258
1005 2094 3082 5685 6856 8532
1021 2211 3097 5713 6943 8536
1327 2302 3111 5773 6945 8539

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 768598
2nd Prize Rs.7000/- 35986
3rd Prize Rs.3500/-
13405 24293 35238 46361 57920
68828 79608 81746 92136 92764
4th Prize Rs.200/-
0600 3568 3796 4440 4473 4491 5923
6118 8284 9360
5th Prize Rs.100/-
2633 3016 3397 4309 5171 5320 6031
7055 7699 8593
6th Prize Rs.50/-
0001 1297 2769 4240 6095 7871 8981
0043 1303 2804 4437 6238 7901 9416
0230 1306 2812 4508 6598 7964 9558
0266 1477 2877 4519 6779 8028 9659
0272 1630 2940 4702 6859 8126 9733
0302 2139 2992 5011 6903 8151 9800
0495 2351 3076 5111 6944 8452 9813
0645 2404 3083 5134 7002 8566 9893
0676 2429 3306 5140 7037 8575 9911
0726 2468 3555 5162 7075 8624 9974
0811 2546 3612 5166 7266 8661
0889 2594 3703 5176 7385 8803
1048 2612 3894 5570 7423 8819
1063 2677 3938 5685 7456 8830
1174 2707 4091 6044 7820 8962

# వేసవిరద్దీ నేపథ్యంలో వారాంతంలో బ్రేక్ దర్శనాల రద్దుపై సమాలోచన?

## అన్ని దర్శనాల కోటాకు 'కోత'

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏదాది నుంచి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశ విదేశాల నుంచి అశేషంగా తరలివస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ముందెన్నడూ లేనిరీతిలో వారాంతంలోనేకాక సాధారణరోజుల్లోనూ రోజుకు 80 వేలమంది వరకు భక్తులకు వెంకన్న దర్శనం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో వరుసగా మూడునాలుగు రోజులు సెలవులు వస్తేనే తిరుమలకొండ భక్తజన సంద్రంగా మారిపోతోంది. సాధారణ సర్వదర్శనానికి 40గంటలపైగా సమయం వేచాయున్నస్న రోజులు చూస్తున్నాము. సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులకు ఏకంగా ఆరేడుగంటలపైగానే స్వామి వారి దర్శనానికి నిరీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఉభయ తెలుగురాష్ట్రాల్లో పది,ఇంటర్ విద్యార్థుల పరీక్షలు ముగిశాయి. వేసవిసెలవులు కూడా మొదలుకానున్నాయి. ఇదే సమయంలో తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య కూడా పెరిగింది. ఆన్‌లైన్‌లో రోజువారీగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 30వేలు, మరో 2వేల టిక్కెట్లు వర్చువల్ సేవలు, ఆర్జితసేవలకు సంబంధించి విడుదలవుతున్నాయి, ఆఫ్‌లైన్‌లో రోజుకు 25వేల సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు, మరో 15వేల వరకు కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ టోకెన్లు, వెయ్యి






వరకు శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు ,సిఫార్సులేఖలపై మరో 1,500నుండి 2వేల వరకు టిక్కెట్లు జారీ అవుతున్నాయి.ఇంతమంది భక్తులు కలిసి సరాసరి 80వేల మందికిపైగా ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. గత పదిరోజులుగా తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకున్న భక్తుల సంఖ్యను గమనిస్తే తాజాగా గురువారం సాయంత్రం 7గంటల వరకు 62వేలమంది భక్తులకు మహాలఘులో దర్శనం కల్పించారు. ఏప్రిల్ 19వతేదీ బుధవారం61,050మంది భక్తులు ,18న 67వేల మంది భక్తులు, 17న 68వేలమందిభక్తులకు, 16న 77వేలమంది భక్తులు, 15న 82వేలమంది భక్తులు, 14న 68వేలమంది,13న 67,687మంది భక్తులు గోవిందుని దర్శనం చేసుకున్నారు. 12వతేదీ 64వేల మంది భక్తులు, 11న 66వేలమంది, 10వతేదీ 70వేలమంది వరకు భక్తులకు శ్రీనివాసుడి దర్శన భాగ్యం చేయించారు. ఇలా రోజువారీగా సరాసరి 80వేలమంది వరకు భక్తులు దర్శనం చేసుకోగలుగుతున్నారు. మరో 20వేలమంది వరకు కంపార్టుమెంట్లలో వేచిఉంటున్నారు.

**వేసవిసెలవుల్లో బ్రేక్ దర్శనాలు కోత:** ఏడాదికాలంనుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పటికే సామాన్యభక్తులకు సాఫీగా, సంతృప్తికరంగా స్వామి వారి దర్శనం చేయించడంపై ప్రత్యేక దొరవ చూపుతున్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు కూడా ఇందుకు తగ్గట్లు కసరత్తుచేస్తూ సామాన్య భక్తుల దర్శనాలకు ప్రత్యేకత ఇస్తున్నారు. ఇదే సమయంలో మరో వారంరోజుల్లో దేశవ్యాప్తంగా వేసవిసెలవులు మొదలవుతున్నాయి. కొండకు వచ్చి మొక్కులు తీర్చుకునే భక్తుల సంఖ్య కూడా అనూహ్యంగా రెట్టింపవుతుందని టిటిడి వర్గాలు అంచనావేస్తున్నాయి. అందుకు తగ్గట్లు ఇప్పటికే జారీ అవుతున్న విఐపి బ్రేక్ దర్శనాలు, ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్, ఏపి పర్యాటకశాఖ దర్శనం టిక్కెట్లు కోత విధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ టిక్కెట్ల సంఖ్యను కుదిస్తే సామాన్యభక్తులకు మరింత మందికి దర్శనం చేయించేందుకు ప్లానింగ్ రూపొందించారు. ఇందుకు ఇప్పటికే టిటిడి అధికారులు ప్రజాప్రతినిధులను, వివిఐపిలను కూడా సిఫార్సులేఖలు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. వేసవిసెలవుల్లో విఐపి బ్రేక్ సమయం కూడా కొంత సడలించడంపై కొనసాగించేలా ఆలోచన చేస్తున్నారు. మరో మరోవారం రోజుల్లో జులై 15వరకు తిరుమలలో దర్శనాల టిక్కెట్ల కోతపై,గతంలో అమలుచేసిన విధానంపై పూర్తిస్థాయిలో వివరాలు వెల్లడయ్యే అవకాశం కనిపిస్తోంది.



**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి: మంత్రి వేణుగోపాలకృష్ణ**

**తిరుమల,ఏప్రిల్ 21 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి అన్ని వర్గాల సంతోషంగా గడపాలని ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం వేకువ జామున శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకం సేవలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన మంత్రి అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. తెలుగుప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానన్నారు. తిరుమలనుంచి ఉదయం తిరుగు ప్రయాణమైనమంత్రికి టిటిడి ఓఎస్‌డి రామకృష్ణ, తిరుపతిజిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి బాలకొండయ్య, జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమసాధికార ఇన్‌ఛార్జి అధికారి భాస్కరరెడ్డి వీడ్కోలు పలికారు.



# తిరుమలలో ఈదురుగాలులతో వడగళ్ళ వాన

## ఎండవేడిమి నుంచి భక్తులకు ఉపశమనం

**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిఉష్ణోగ్రతలతో ఏడుకొండలపై తీవ్ర ఇబ్బందులు పడుతున్న వెంకన్న భక్తులకు శుక్రవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడినవడగళ్ళ వానతో ఉపశమనం కలిగించింది. తిరుమలలోనూ 40డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుండటంతో సూర్యుని వేడికి భక్తులు ఉక్కపోత కుగురవుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి వాతావరణంలో మార్పుతో ఆకాశం మేఘావృతమైంది. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఈదురుగాలులతో వడగళ్ళవాన మొదలైంది. దాదాపు పదినిమిషాలుపాటు కురిసిన వర్షంతో తిరుమల తడిసిముద్దయ్యింది. వేసవిలో ఉక్కపోతతో అల్లాడిపోతున్న భక్తులకు,స్థానికులకు వర్షం కొంత వేడినుంచి ఉపశమనం కలిగించింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి భక్తులు ఆనందంతో తడిసిపోయారు. ఆలయం వెలుపల భక్తులు నాదనీరాజనం వేదికపై, వాహనమండపం వద్ద తలదాచుకున్నారు. తిరుమలలో షాపింగ్ కాంప్లెక్స్, సిఆర్ఒ, ఎస్ఎన్‌సి,ఆలయం పరిసరాల్లో వర్షపునీరు ప్రవహించింది.



సమావేశంలో మాట్లాడుతున్న సివిల్ సర్వీసెస్ అధికారులు

# రాష్ట్ర సచివాలయంలో 16వ సివిల్ సర్వీసెస్ దినోత్సవాలు

**సచివాలయం, ఏప్రిల్21, ప్రభాతవార్త:** సమాజంలో పేదరిక నిర్మూలనకు సత్వర నిర్ణయాలు, ఫలితాల సాధన, పౌరులకు సకాలంలో సేవలందించడమే లక్ష్యంగా సివిల్ సర్వెంట్లందరూ పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ సాయిప్రసాద్ అన్నారు. జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలో 16వ సివిల్ సర్వీసెస్ దితోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రసాద్ మాట్లాడుతూ 1947లో అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఆఫీసర్ల ప్రొబేషన్‌లను ఉద్దేశించి భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రసంగించిన రోజు ఏప్రిల్21వ తేదీని జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరక్టర్ జనరల్ అర్పి సిసోడియా మాట్లాడుతూ పౌరులకు సకాలంలో సేవలందించేందుకు మనమందరం పునరంకితం అవ్వాల్సిన ఆవశ్యకత ఇంకా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి, ఐఏఎస్ అధికారులు బాబు, అరుణ్ కుమార్, వీరపాండ్యన్, బసంత్ కుమార్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు.సమావేశంలో పాల్గొన్న వారితో ప్రత్యేక ప్రధానకార్యదర్శి సాయిప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు.



మంత్రి ఉషశ్రీ చరణ్‌కు స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేస్తున్న ఆలయ ఇఒ వేమూరి గోపి, అర్చకులు

## త్రికోటేశ్వరస్వామి సేవలో మంత్రి ఉషశ్రీ చరణ్

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** శిశు సంక్షేమశాఖ మంత్రి కె.వి.ఉషశ్రీచరణ్ శుక్రవారం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండను సందర్శించారు. కొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామిని మంత్రి ఉషశ్రీచరణ్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ వేమూరి గోపి ఆధ్వర్యంలో అర్చకులు మంత్రి ఉషశ్రీచరణ్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ చరిత్రను, స్వామివారి మహిమను అర్చకులు మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ దేశంలోనే కోటప్పకొండ ప్రముఖ శైవక్షేత్రంగా గుర్తింపు పొందిందన్నారు. స్వామి వారి చల్లని దీవెనలతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి ఉషశ్రీ చరణ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# రూ.3కోట్ల జరిమానా చెల్లింపుతో దిగొచ్చిన కేంద్రం

## విదేశీ కరెన్సీ విరాళాల డిపాజిట్‌కు అనుమతి

**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామికి విదేశాల్లోని భక్తులు విరాళాలుగా సమర్పించే విదేశీ కరెన్సీని బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకునే వెసలుబాటు కల్పిస్తూ కేంద్రప్రభుత్వం అనుమతించింది. ఈ వ్యవహారంపై గత కొంతకాలంగా వివాదం కావడం, విదేశీ కరెన్సీ విరాళాలను స్వీకరించేందుకు టిటిడి లైసెన్స్‌ను రెన్యూవల్ చేసు



కోలేకపోవడం వంటి సమస్యలు తలెత్తిన విషయం విదితమే.ఈ జాప్యానికి 3కోట్ల రూపాయలు టిటిడి కేంద్రప్రభుత్వానికి జరిమానా చెల్లించేసింది. దీనిపై భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో ఆ మొత్తాన్ని వెనక్కు ఇవ్వాలని బోర్డు విజ్ఞప్తి చేసింది. ఇదే సమయంలో టిటిడి వద్ద ఉన్న విదేశీ కరెన్సీ విరాళాలను బ్యాంకులో డిపాజిట్ చేసుకునే వెసలుబాటు కల్పించింది. శుక్రవారం టిటిడికి సమాచారం అందింది. విదేశీ కరెన్సీ విరాళాలు సమర్పించిన దాతలు తమ వివరాలు ఇవ్వకున్నా బ్యాంకులో డిపాజిట్ చేసుకునేందుకు కేంద్రప్రభుత్వం టిటిడికి మినహాయింపునిచ్చింది .సెక్షన్ 50 ప్రకారం టిటిడికి మాత్రమే ఇలాంటి మినహాయింపునిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ కార్యదర్శి ముత్తుకుమార్ సమాచారం ఇచ్చారు.

# గోమాతకు సోమనాథుని పూజలు

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** అమ్మను, ఆవును పూజించడం మన భారతీయ సంప్రదాయం. భారత అంతరిక్ష పరిశోధనలో అనేక ప్రయోగాలు, విజయాలు అందుకున్న పరమభక్తుడు ఎస్.సోమనాథ్ ఇస్రో ఛైర్మన్ హోదాలో గోపూజ చేశారు. శుక్రవారం ఉదయం ఆయన సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరి ఆలయాన్ని దర్శించుకున్నారు. ప్రతి రాకెట్ ప్రయోగ సమయానికి ముందు ఆయన ఈ ఆలయంలో అత్యంత శక్తివంతమైన దేవతగా దక్షిణాదిన పూజలందుకుంటున్న చెంగాళమ్మకు మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. అదేవిధంగా శనివారం జరగనున్న పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగ విజయాన్ని కోరుతూ శుక్రవారం ఉదయం చెంగాళమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజల అనంతరం తిరిగి వెళుతూ ఆలయం ముందు ప్రతి శుక్రవారం గోపూజ జరిగే ప్రాంతాన్నిచూశారు. ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణాధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డిలను గోపూజ గురించి అడిగి తెలుసుకొని అక్కడ గోమాతకు ప్రదక్షణలు చేశారు. భక్తితో గోవుకు నమస్కారం చేశారు. అక్కడ ఉన్న వారు అందించగా, అరటిపండ్లు తినిపించారు. శాస్త్రసాంకేతిక రంగాలలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన ఇస్రో ఛైర్మన్ ఆలయం బయట భక్తిశ్రద్ధలతో గోవును పూజించడం అప్పటికే ఆలయానికి చేరిన పలువురు భక్తులు, స్థానికులకు సంతోషం కలిగించింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తాము ప్రయోగించే ప్రతి రాకెట్ విజయవంతంకావాలని దేశప్రజలతో పాటు మీడియా వారు ఆసక్తిని చూపిస్తుంటారని, తాము కూడా షార్ కేంద్రానికి దగ్గరలోని సూళ్లూరుపేట చెంగాళమ్మను దర్శించుకొని ఆమె ఆశీస్సులు తీసుకుంటున్నామని తెలిపారు. శనివారం మధ్యాహ్నం పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఇస్రో ఆధ్వర్యాన ఇప్పటిదాకా జరిగిన అన్ని రాకెట్ ప్రయోగాలలో ఇది పూర్తిగా 5వకమర్షియల్ ప్రయోగమని ఆయన చెప్పారు. మన ఉపగ్రహాలు లేకుండా కేవలం విదేశీ ఉపగ్రహాలను మాత్రమే ఈ రాకెట్ ద్వారా ప్రయోగి స్తున్నామన్నారు. శ్రీహరికోటలో మరికొన్ని సరికొత్త ప్రాజెక్టులు అందు బాటులోకి వచ్చాయని, అందులో భాగంగానే పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి భవనంలో ఈ రాకెట్‌ను త్వరితగతిన అనుసంధానం చేసి ప్రయోగిస్తున్నామన్నారు. ఏడాదికి 12 పిఎస్ఎల్‌వి ప్రయోగాల లక్ష్యమే ఈ భవన నిర్మాణానికి కారణమన్నారు. అవసరమైతే జిఎస్ఎల్‌వి వంటి భారీ రాకెట్లను కూడా ఇటువంటి రెండుచోట్ల అనుసంధానించే భవనాలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గతంలో పిఎస్ఎల్‌వి రాకెట్ అనుసంధానానికి 35 నుంచి 40 రోజుల సమయం పట్టేదని, ప్రస్తుతం 30 రోజుల కన్నా తక్కువగానే సమయం వెచ్చిస్తామన్నారు. షార్ నుంచి త్వరలో జిఎస్ఎల్‌వి రాకెట్ ద్వారా నావిక్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ చెప్పారు. అనంతరం చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1 ప్రయోగాలతో పాటు మరిన్ని రాకెట్లను కూడా ఈ ఏడాది ప్రయోగిస్తున్నామన్నారు. ఇస్రో ఛైర్మన్ వెంట ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.



సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయం వద్ద గోమాతకు అరటిపండ్లు తినిపిస్తున్న సోమనాథ్

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల తాకిడి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది.శుక్రవారం ఆలయంలో మహిళా భక్తుల తాకిడి పెరిగింది.శుక్రవారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకంగా బంగారు చీర అలంకారం చేసారు. ప్రత్యేక పూజలు,అభిషేకాలు జరిగాయి.ఆలయానికి ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు.శుక్రవారం వేకువ జాము నుంచి భక్తుల తాకిడి అధికంగా కనబడింది. ఓ వైపు ఎండ దడపుట్టిస్తున్నా భక్తులు పట్టించుకోలేదు.శివనామస్మరణతో పునీతం అయ్యింది. ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు సూచనలతో సిబ్బంది చక్కటి ఏర్పాట్లు,వచ్చిన భక్తులకు సుదర్శనం ఏర్పాటు చేసారు.

**రాహుకేతుదోష నివారణ పూజలకు స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల్లో అధిక శాతం మంది రాహుకేతుదోష నివారణపూజలకు,అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తున్నారు. శుక్రవారం ఆలయంలో నిర్వహించే రుద్రాభిషేకాల్లో 42 జరగగా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాల్లో 14 జరిగాయి. దాంతో పాల్గొన్న భక్తులు ప్రశాంతంగా అభిషేక సేవల్లో పాల్గొన్నారు.కాగా రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి దేవస్థానం అధికారులు అందించినసమాచారం మేరకురూ.500ల చెల్లించి పూజలు చేయించుకున్న వారు 1175 రూ.750 పూజలు 734లు, రూ.1500ల పూజలు 124,రూ.2500ల పూజలు 92,రూ.5వేల పూజలు 32 జరిగినట్లు వివరించారు. వచ్చిన భక్తులు ప్రశాంతంగా పూజలు జరిపించుకున్నారు.అభిషేకాల్లో పాల్గొన్నారు.



రాహుకేతుదోష నివారణ పూజల్లో భక్తులు

## నాణ్యమైన ఉన్నత విద్య అందించేందుకు కృషి

### ఘనంగా నన్నయ 17వ ఫౌండేషన్ వేడుక

**రాజానగరం, ఏప్రిల్ 21,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలు నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యు కేషన్ ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం ఆదికవి నన్నయ యూని



వర్సిటీ 17వ ఫౌండేషన్ దేనుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి, వీసీ ఆచార్య జీవిఆర్ ప్రసాదరాజు హాజరై నన్నయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీసీ ఆచార్య జీవిఆర్ ప్రసాదరాజు మాట్లాడుతూ ఎంతో నిబద్దతో పనిచేసే ఆచార్య కె.హేమ చంద్రరెడ్డిని రెండవసారి యాప్షి ఛైర్మన్‌గా నియమించారని తెలిపారు. జర్మనీ యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుని ఏపి విద్యార్థులకు మెరుగైన అవకాశాలను కల్పిస్తున్నారని చెప్పారు. మాజీ మంత్రి దివంగతనేత జక్కంపూడి రామ్మోహనరావు, గోదావరి విశ్వవిద్యా లయ సాధన సమితి కృషి ఫలితంగా నన్నయ యూనివర్సిటీ ఏర్పాటు అయ్యిందన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన క్రీడాకారులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్ టేకి, డాక్టర్ పి.విజయనిర్మల, డాక్టర్ పి వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎం కమలకుమారి, ఆచార్య కె.శ్రీరమేష్, డీన్స్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ఆచార్య పి.సురేష్ వర్మ, డాక్టర్ ఎ.మట్టారెడి, ఆచార్య కె. రమణేశ్వరి,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతిలో ఆర్-5జోన్ ఏర్పాటుపై తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో పేదలకు నివేశన స్థలాలు ఇచ్చేందుకు సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసి, ఆర్-5 జోన్ ఏర్పాటు అంశంపై దాఖలైన పిటిషన్లపై విచారణను హైకోర్టు పూర్తి చేసింది. కేసుకు సంబంధించి తీర్పును రిజర్వు చేసింది.రాష్ట్రంలో ఏ ప్రాంతానికి అంటే సీఆర్డీఏ పరిధిలోని పేదలకు ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు రాజధాని పరిధిలో సీఆర్డీఏ నిర్ణయించింది.సీర్డీఏ పరిధిలోని మంగళగిరి మండలం కృష్ణాయపాలెం, నిడమర్రు,కురగల్లు, తుళ్ళూరు మండంలోని మందడం, ఐనవోలు గ్రామాల పరిధిలో దాదాపు 900 ఎకరాలను ఆర్-5 జోన్‌లోకి ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ఆ జోన్‌లో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి చర్యలు చేపట్టింది.దీనిపై ఏపీ హైకోర్టులో రైతులు పిటిషన్లు వేసారు.పిటిషనర్ల తరపున వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.ఆర్-5 జోన్‌లో పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడాన్ని రైతు సంఘాల పేరిట కొందరు రైతులు వ్యతిరేకిస్తున్నారు.జోన్ ఏర్పాటు ఉత్తర్వులపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలంటూ వారు హైకోర్టును చేసిన అభ్యర్దనను న్యాయస్దానం తిరస్కరించింది.అక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే తప్పేమిటని ప్రశ్నించింది.దాంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.దేశ అత్యున్నత న్యాయస్దానం ఈ అంశంలో కీలక వ్యాఖ్యలే చేసింది.పేదలకు ఇళ్ళు ఇవ్వొద్దు అనడాన్ని ప్రశ్నించింది.హైకోర్టులో ఉన్న ఈ అంశంలో స్టే ఇవ్వలేమన్నది దాంతో రైతులు సుప్రీం కోర్టు కేసును ఉపసంహరించుకున్నారు. హైకోర్టు శుక్రవారం కుడా ఈ కేసులో వాదోపవాదాలు విన్నది, తీర్పును రిజర్వు చేసింది.

## నోటీసులపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లాయర్ల వినతి

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయవాదులకు సీఐడీ నోటీసులు ఇవ్వడంపై వారు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రాను శుక్రవారం కలిసి వినతి పత్రాన్ని అందించారు.ఛార్టెర్డ్ అకౌంటెంట్ కె.శ్రావణ్‌కుమార్‌ను అరెస్ట్ చేయడంపై విజయవాడలో ఏపీ ప్రొఫెషనల్ ఫోరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఇటీవల నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడిన న్యాయవాదులకు సీఐడీ160 సీర్పీసీ నోటీసులు జారీ చేసింది. సీఐడీ న్యాయవాదులకు నోటీసులు ఇవ్వడంపై వారు తీవ్రంగా తప్పుబట్టారు. సీఐడీ వ్యవహారసరళిపై రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు వివరించారు.అనంతరం న్యాయవాదుల బృందం మీడియాతో మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులను రక్షిస్తామని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రా హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. పోలీసులు తాము చేసిన తప్పులను సరిదిద్దుకోవాలన్నారు.నోటీసులను ఉపసంహరించకుంటే న్యాయవ్యవస్ద చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. పోలీసుల చర్యను ప్రాథమిక హక్కులకు సంబంధించిన అంశంగా భావిస్తున్నట్లు వారు స్పష్టం చేసారు.వాక్ స్వాతంత్ర హక్కు పరిధిలోనే తాము మాట్లాడుతున్నట్లు తెలిపారు. పోలీసులు నోటీసులు ఉపసంహరించేకోకుంటే న్యాయ వ్యవస్థచూస్తూ ఊరుకోదన్నారు. దీనిపై తమదైన శైలిలో నిరసనలు తెలుపుతున్నామన్నారు.

# టిటిడిలో బదలీలు షురూ!

## మూడేళ్ళ తిష్టవేసిన డిప్యూటేషన్ అధికారులను తాకని టిటిడి

**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత ధార్మికసంస్థ టిటిడిలో, తిరుమల పుణ్యక్షేత్రంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న విజిలెన్స్ అధికారులు, డిప్యూటీ ఇఒల బదిలీలు మొదలయ్యాయి. పాలనపరమైన బదిలీల్లో శుక్రవారం టిటిడిలోని పలువురు డిప్యూటీ ఇఒలను బదిలీ చేస్తూ ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉత్తర్వులిచ్చారు. ప్రస్తుతం తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేస్తున్న ఎం.రమేష్‌బాబును హైదరాబాద్ ఆలయ డిప్యూటీ ఇఒగా బదిలీ చేసింది. ఆలయ డిప్యూటీ ఇఒగా తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో పనిచేస్తున్న ఎం.లోకనాథంను నియమించారు. పద్మావతి అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ ఇన్‌ఛార్జిగా గోవిందరాజులు నియమితులయ్యారు. ఇక విజిలెన్స్ విభాగం ఆలయ ఏవిఎస్ఒగా పనిచేస్తున్న అల్లం సురేంద్రను అలిపిరి ఏవిఎస్ఒగా, ఆలయ ఏవిఎస్ఒగా మనోహర్‌ను నియమించారు. ఇంకా టిటిడిలో విజిలెన్స్ విభాగంలో డిప్యూ టేషన్‌పై వచ్చిన పలువురు అధికారులు మూడేళ్ల పాలన పూర్తయినా బదిలీలు కాకుండా తిష్టవేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మూడేళ్ళు డిప్యూటేషన్ పూర్తయితే వారిని తిరిగి మాతృసంస్థకు బదిలీ చేయాలని గతం లోనే బోర్డు ఆమోదించింది. అయినా టిటిడిలో తిష్టవేసిన అధికారులు ఇక్కడే స్థాన చలనంలో ఉంటుండటం కొసమెరుపు.

# మళ్లీ పేదలను మోసగించే ప్రయత్నంలో విపక్షనేత

## మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు మళ్లీ పేదలను మోసం చేసే కార్యక్రమాన్ని చేపట్టారని ఏపీ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.ఆయన నిన్న చేసుకున్నది 420 బర్త్‌డేఏ అన్నారు.తానే ఇంద్రుడు,చంద్రుడు అని జనాలను నమ్మించేందుకుందుకు విశ్వప్రయత్నం చేస్తున్నాడన్నారు.వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో కారుమూరి నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రజల నుంచి వచ్చిన వ్యక్తికాదన్నారు. ఎన్టీఆర్‌ని వెన్నుపోటు పొడిచి, పార్టీ, బ్యాంకు బ్యాలెన్స్ లాక్కుని అధికారంలోకి వచ్చారన్నారు.గతంలో జాబొస్తే బాబు వస్తుందని ప్రచారం చేసాడన్నారు.బాబు వచ్చాడుగాని ఎవ్వరికి జాబు రాలేదన్నారు, నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇస్తానని మోసం చేసారన్నారు.రైతులకు రుణమాఫీ,మహిళలకు డ్వాక్రా రుణమాఫీ అని చెప్పి మోసం చేసారన్నారు.ఈ మోసం ఏమిటని విలేకరులు అడిడిన సందర్భంలో చంద్రబాబు దురుసుగా ప్రవర్తించిన విధానం గుర్తుపెట్టుకోవాలన్నారు.సీఎం జగన్ పాదయాత్రలో ప్రజలు కష్టాలు చూసారన్నారు.అందుకే చెప్పినవన్ని చేసారని తెలిపారు.డీబీటీ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో డబ్బు పడేలా చేస్తున్నారన్నారు. కరోనా వచ్చినా ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసారన్నారు.



ఇంగ్లీషు మీడియం స్కూల్స్ తెస్తే చంద్రబాబు అడ్డుకున్నారన్నారు.ఇటువంటి నయవంచకుడు మరో కపట నాటకానికి రెడీ అయ్యారనా న్నరు.తల్లికి తల కొరివి కుడా పెట్టని వ్యక్తి చంద్రబాబు అన్నారు. తోడబుట్టిన వాడిని గదిలో బంధించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.చంద్రబాబు సైకో, శాడిస్టు అంటూ ఫైర్ అయ్యారు,చంద్రబాబు అక్రమాలు బయటకు వస్తున్నాయి,త్వరలోనే చంద్రబాబు జైలుకు వెళ్ళటం ఖాయమని జోస్యం చెప్పారు.దేశమంతా రోడ్లు వేసానని, అరటి పండుని కూడా తానే కనిపెట్టానని మాట్లాడుతుంటే, జనం నవ్వు తున్నారని ఏద్దేవా చేసారు. ప్రజలు చంద్రబాబును చీదరించుకుంటున్నారు. మైకు కూడా పట్టుకోలేని స్దితిలో చంద్రబాబు ఉన్నారన్నారు, అటువంటి వ్యక్తిని జనం ఇంటికి పంపించే రోజులు వచ్చాయన్నారు.టీడీపీ, జనసేన కార్యకర్తలకు కూడా మా పాలనలో సంక్షేమం అందిందన్నారు. అందుకే వారు కూడా జగనన్న పాలనే కోరుకుంటున్నారన్నారు.

వార్త


ఏకాంతంలో ప్రతిభ అభివృద్ధి చెందినట్లే, ప్రపంచపు రణగొణ ధ్వనుల మధ్య వ్యక్తిత్వం ఎదుగుతుంది.

–గోథే

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన!


ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపుఆజ్ఞా ఉండదు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతున్నదేమోననిపిస్తున్నది. యజమానులు లేని సమయంలో వారి పిల్లలను తీసుకువెళ్లి వారిని చూపి భిక్షాటన చేస్తున్న సంఘటనలు పలువురిని కలచివేస్తున్నాయి. అసలు సమాజం ఎటువైపు పయనిస్తున్నది. చివరకు ఎటుదారితీస్తున్నది తదితర అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులు కావడంతో వారిసంవత్సరం వయసు ఉన్నబాబును ఇంటివద్ద ఒక పని మనిషికి అప్పగించి కార్యాలయాలకు వెళ్లితే ఆ పనిమనిషి బాబును తీసుకువెళ్లి సికింద్రాబాద్ స్టేషన్ వద్ద రోడ్డుపై పడుకోబెట్టి భిక్షాటన చేసిన సంఘటన చర్చనీయాంశమైంది. ఆ పనిమనిషిని గుర్తించిన ఆ పసికందు తండ్రి స్నేహితుడు ఒకరు ఫోన్ చేయడంతో సంఘటన వెలుగుచూసింది. హైదరాబాద్ నగరంలోనే కాదు తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. భిక్షాటనే వృత్తిగా జీవనం సాగించేవారి సంఖ్య పెరుగుతున్నా చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భిక్షాటనకు మించిన లాభసాటిగా ఉండే వ్యాపారం మరొకటి లేదని చెప్పొచ్చు. అందుకే ఈవృత్తిలోకి దిగేవారు ఎవరైనా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు, వదిలిపెట్టరు. కాకపోతే ప్రారంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, గౌరవం వంటి పదాలకు చోటు ఇవ్వకుండా అవి త్యాగం చేయగలిగితే, పట్టించుకోకపోతే ఇంతకుమించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. ఈ వృత్తిని ఆశ్రయించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. విధివంచనకు గురై అంగవికలురై మరే పనిచేయలేక, పొట్టగడవక, నా అనే వారు లేక భిక్షాటన వైపు మొగ్గుతున్నవారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతో ఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. సాటి మానవులుగా చేతనైనంత సహాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దాన్ని ఆసరాగా చేసుకొని కాళ్లుచేతులు అన్ని సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేయడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేశారు. చిన్నపిల్లలను సైతం ఈ వృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాల వారీగా భిక్షాటన చేసే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రదేశాల్లో తానుతప్ప మరొకరు భిక్షం ఆడుకోరాదని నిషేధం విధిస్తున్నారు. దీంతో భిక్షగాళ్ల మధ్య ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు ఈసంఖ్య పెరిగిపోతున్నది. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ప్రార్థనామందిరాల ప్రాంగణలు, ఒక్క చోట అనేమిటి అడుక్కోవడానికి వీలైన ప్రతిచోటు వీరితో నిండిపోతున్నది. వీరివల్ల చౌరస్తాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహన చోదకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముందు, వెనుక చూడకుండా ఒక్కసారిగా వాహనాలకు అడ్డంపడుతున్నారు. కదులుతున్న వాహనాల్లో చేతులు చాస్తున్నారు. ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. వీరివెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తీవ్ర కరవుతో అన్నానికిదొరక్క అల్లాడుతున్న రాష్ట్రాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకు ఈ ముఠాలు వెళ్లి అక్కడ నుంచి పదేళ్లలోపు పిల్లలను తీసుకువస్తున్నారు. వారి తల్లిదండ్రులకు అంతోఇంతో ముట్టచెప్పి మూడు నెలలు కాంట్రాక్టుగా ఈ వృత్తిలోకి దింపుతున్నారు. ఇలా ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున యాచకులు తెలుగు రాష్ట్రాల్లోకి చేరుకుంటున్నారు. అంతపెద్దఎత్తున ఎందుకు తరలివస్తున్నారంటే ఆ రాష్ట్రాల్లో భిక్షాటనఅంత లాభదాయకంగా లేదని, ముఖ్యంగా ఇక్కడి ప్రజలు ఔదార్యం, దానగుణం ఎన్నదగినవని యాచకులే పోలీసు అధికారులతో ఎన్నోసార్లు చెప్పారు. పైగా పొరుగునున్న మహారాష్ట్ర, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలులో ఉంది. తెలుగు రాష్ట్రాల్లో లేదని కాదు. ఏనాటినుంచో అమలులో ఉన్నట్లు రికార్డులు రాసుకుంటున్నారు. హైదరాబాద్‌ను యాచకరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి. 1970 నుంచే ఆకోణంలోప్రభుత్వం ఆలోచనకు శ్రీకారంచుట్టింది. 1977లో భిక్షాటన నిరోధక చట్టాన్ని రూపొందించారు. (ఏపీయాక్ట్ నెం.12/77) ఆతర్వాత దాన్ని పట్టించుకోకపోవడం, అమలుచేసే విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టలేదు. న్యాయస్థానాలు కూడా ఈవృత్తిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ భిక్షాటనను నియంత్రించే సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వమే గతంలో ఒకసారి బహిరంగంగానే విజ్ఞప్తిచేసింది. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శినేతృత్వంలో రాష్ట్రస్థాయి కమిటీని కూడా ఏర్పాటుచేసి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ చట్టం అమలు తీరును సమీక్షించాలని నిర్ణయించారు. జిల్లాస్థాయిలో కూడా కమిటీని ఏర్పాటు చేశారు. అన్నీ కాగితాలకే పరిమితమైపోయాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టంచేసి అమలు చేసేందుకు శ్రీకారంచుట్టాలి. అలాగే మరోదారిలేక యాచకులు అయినవారి సంక్షేమాన్నికూడా పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రజాస్వామ్యం అంటే చర్చ ద్వారా జరిగే ప్రభుత్వం. ప్రజలు మాట్లాడకుండా నీవు పరిపాలించినప్పుడు అది శక్తివంతమైన ప్రభుత్వం అవుతుంది.



అట్లీ

ఏ పాలనా విధానమైతే ప్రజల నిత్యజీవితంలో అతి తక్కువగా జోక్యం చేసుకుంటుందో అదే ఉత్తమ ప్రభుత్వం.



జెరిమి బెంథామ్

## ప్రజావాక్కు



### ఎవరిని నమ్మాలి?

రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆర్థిక పరిస్థితి భేషుగ్గా ఉందని, తలసరి ఆదాయం పెరిగిందని, పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయని ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ వేదికల మీద నుంచి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. మరో వైపురాష్ట్రప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఖజానాలో నిధులు లేవని చేతులెత్తేశారు. జగనన్నే మా భవిష్యత్తు అంటూ ఇంటింటికి స్టిక్కర్లు అంటిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు బటన్ నొక్కి రోజులు గడుస్తున్నా ఖాతాలోడబ్బులు పడలేదని లబ్ధిదారులు లబోదిబోమంటూప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మాకే జీతాలు, బకాయిలు రాలేదంటూ ఉద్యోగులు ముక్తసరి సమాధానాలతోసరిపెడుతున్నారు. ఇకప్రజలుఎవరిని నమ్మాలి?

–కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వైద్యసదుపాయాలు కల్పించాలి

తెలంగాణరాష్ట్రంలో బాసర, యాదగిరిగుట్ట, ధర్మపురి, వేములవాడ, కాళేశ్వరం, ఆలంపురం భద్రాచలం, బీచ్‌పల్లి కొండగట్టు, మద్దిమడుగు, ఉమామహేశ్వరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. అందువలన భక్తులకు జబ్బు చేస్తే ఇబ్బందులు రాకుండా పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలి. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ఈ విషయాన్ని గమనించి తెలంగాణ పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలి.

–సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### పరిశోధనకు విద్యార్థులు దూరం

ఉన్నతవిద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ–పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారత స్థాయిలో ఉన్నత విద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తుంది. పిహెచ్‌డి చేసిన వారికి సరైన ఉద్యోగ అవకాశాలు లేనందువల్ల ఈ కోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ కోర్సు పూర్తి చేసిన వారు నిరాశలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పలు విశ్వవిద్యాలయాల్లో సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. ఒకప్పుడు పిహెచ్‌డి సాధించడంగొప్ప గౌరవంగా భావించేవారు. ఇప్పుడు గౌరవంతోపాటు ఉపాధి కూడా ముఖ్యమైన భావనలో యువత ఉండటం వల్ల పరిశోధన చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం లేదు.

–సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### టెండర్లు వేయడం అవసరమా?

రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు పలుపనులు, సేవల కోసం పదేపదే టెండర్లువేస్తున్నా గుత్తేదార్లు ముందుకు రావడం లేదు! గతప్రభుత్వంలో ఇలాంటి దుస్థితి చూడలేదు. మరోవైపు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని గుత్తేదార్లు కోర్టులకు పోవడం, ఆందోళనకు దిగడం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యకార్యదర్శి చావుకబురు చల్లగా చెప్పినట్లు రాష్ట్ర ఖజానా నిండుకుందని చెప్పారు. ఇక ప్రభుత్వం టెండర్లు వేయడం, ఎవరూ ముందుకు రాలేదని పత్రికల్లో వార్తలు రావడం ప్రభుత్వానికే తలవంపులు. టెండర్ల ప్రక్రియను ఆర్థిక పరిస్థితి మెరుగుపడేవరకు నిలిపివేయడం ఉత్తమం.

–గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జడలు విప్పుతున్న కరోనా

జాగ్రత్తలకు తిలోదకాలిచ్చి విచ్చలవిడిగా తిరుగుతున్న ప్రజలు మూల్యం చెల్లించుకోక తప్పదు. దేశంలో జనాభాతో పాటు కరోనా కూడా పోటీగా పెరగడం గమనించదగిన విషయం. దేశంలో కొత్త కేసులు పదివేలు దాటిందనే కేంద్ర ఆరోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. అధికారంకొరకు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకొంటున్నారు. ఇంకా ప్రజా సంక్షేమం ఎక్కడా? కరోనా వ్యాపించకుండా బూస్టర్ డోస్లు వేసుకున్నా జాగ్రత్త సూచనలు పాటించకుండా ఉంటే మరోసారి లాక్‌డౌన్ తప్పదు. తస్మాత్ జాగ్రత్త.

–జి.కృష్ణా, ముస్తాబాద్, కృష్ణాజిల్లా

### వృద్ధులకు ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మన దేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులుచేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా చీత్కారాలకు గురవడం బాధాకరం. ఇక గ్రామీణ వృద్ధుల జీవితాలు గాలిలో దీపం చందాన తయారయ్యాయి. వృద్ధులకునిత్యావసరాలుతీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే, ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి. వృద్ధాశ్రమాలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలి. వారికి సరైన సౌకర్యాలు కల్పించాలి.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు!

పరీక్షల నిర్వహణలో కీలకపాత్ర వహిస్తున్న అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. ఒక్కనిమిషం ఆలస్యమైతే పరీక్షలకు అనుమతించని లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న పాలకులు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటూ అక్రమాలకు, నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులను తొలగించడమేకాదు, క్రిమినల్ కేసులు పెట్టిప్రాసిక్యూట్ చేయాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే ఈ అక్రమాలు, అవకతవకలు నిరంతరంగా, నిరాటంకంగా జరిగిపోతూనే ఉంటాయి. ఇళ్లు, ఒళ్లు మరిచి రాత్రింబవళ్లు కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలు అంధకారం

దామెర్ల సాయిబాబ

అయ్యవారు ఏంచేస్తున్నారంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నారన్నట్టుగా ఉంది ఇంటర్మీడియేట్ బోర్డు వ్యవహారం. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన విషయాలపై నిర్ణయాలు తీసుకోవడంలోనూ, పరీక్షల నిర్వహణలోనూ చివరకు ప్రశ్నపత్రాలు రూపొందించడంలోనూ ఇంటర్‌బోర్డు చేస్తున్న విన్యాసాలు అన్నీఇన్నీకావు. గుర్తింపులేని కాలేజీలు నడుస్తున్నా, మరి కొన్ని నిబంధనలు పాటించకపోయినా, ఇంకొన్ని ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకోలేని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రశ్నలు రూపొందించడంలో పొరపాట్లు జరగడం, ఆతర్వాత వాటికి మార్కులు కలుపుతామని చెప్పడం ఆనవాయితీగా మారిపోయింది. చివరకు కీలకమైన ఎంసెట్ పరీక్షాపత్రాల్లో కూడా పొరపాట్లు జరుగుతున్నాయంటే ఏమనుకోవాలి? ఎవరిని నిందించాలి? మరొకపక్క మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో పాలకులు అంతగా సఫలీకృతులు కాలేపోతున్నారు. ఇదేదో తెలుగు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు వచ్చిన తర్వాత జరుగుతుందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో ఆరంభమై రానురాను పెరిగిపోతున్నది. లక్షలాది రూపాయలు ప్రభుత్వరంగంలో విద్యాబోధనకు వెచ్చిస్తూనే ఉన్నారు. అందుకు తగిన ఫలితాలు అందడం లేదు. పరీక్షావిధానంలో ఎన్ని మార్పులు, చేర్పులు చేశారో చెప్పలేం. ఒకసారి తప్పు జవాబుకు మైనస్ మార్కులంటారు. మరొకసారి మైనస్ మార్కుల విధానాన్ని తీసివేశామంటారు. ఇక అన్నింటికంటే అస్తవ్యస్తమైన ఈ పరిస్థితుల్లో వెయిటేజి మార్కులు వద్దు అని ఎందరో విద్యారంగ నిపుణులే ఎన్ని విధాలుగా చెప్పినా పట్టించుకోని పెద్దలు వెయిటేజి విధానాన్ని అమలుకు శ్రీకారం చుట్టారు. మళ్లీ ఇప్పుడు తాజాగా విద్యాసంవత్సరం పూర్తి అయిన తరువాత ఆకస్మికంగా వెయిటేజి విధానాన్ని శాశ్వతంగా ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారిచేశారు. ప్రభుత్వరంగంలో విద్యాప్రమాణాలు పడిపోతున్నాయనే ప్రచారంతో ప్రైవేట్‌రంగం పుంజుకుంటున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఏం జరుగుతున్నది? పాఠాలు ఎలా చెప్తున్నారు? ఎన్ని పోస్టులు ఎంతకాలం ఖాళీగా ఉన్నాయి? అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం ఏమిటనేది అంచనా వేసి అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షణ యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. ప్రధానంగా ఇంటర్మీడియేట్ విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. పాఠశాల విద్యకు, ఉన్నత విద్యకు ఇంటర్ విద్య ఒక వారధిలా పనిచేస్తుంది. ఈస్థాయిలోనే ఇంటర్ విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటారు. ఈ విధానంలో ఎన్ని మార్పులు చేశారో, మరెన్నిసార్లు సవరణలు చేశారో చెప్పలేం. ఇప్పుడు తాజాగా ఎంసెట్ మార్కులకు ఇరవైఐదు శాతం ఇంటర్ మార్కులు వెయిటేజిని కలిపే విధానాన్ని రద్దు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఎంసెట్ మార్కులకు డెబ్బైఐదు శాతం వెయిటేజి ఇంటర్‌లోనే భాషేతర సబ్జెక్టుకు అంటే ఆరువందల మార్కులకు ఇరవైఐదు శాతం వెయిటేజి ఇచ్చి ర్యాంకు కేటాయించేవారు. ఇక ఈసారి నుంచి ఇంటర్ మార్కులతో సంబంధం లేకుండానే ఎంసెట్ స్కోరును మాత్రమే పరిగణనలోకి తీసుకునే విధంగా జీవో జారీచేశారు. కరోనా కారణంగా గత మూడు సంవత్సరాలుగా ఇంటర్ వెయిటేజిని తొలగించారు. అయితే ఇప్పుడు దాన్ని శాశ్వతంగా రద్దుచేస్తూ గతంలోని జీవోను సవరిస్తూ తాజాగా విద్యాశాఖ కార్యదర్శి జీవో నెం.18ని జారీచేశారు. వాస్తవంగా ఎంసెట్‌కు ఇంటర్‌మార్కులను వేయిటేజి కింద కలిపే విధానం పట్ల అప్పట్లోనే తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అయినా 2008లో మొదటిసారిగా ఇంటర్మీడియేట్ మార్కులను వేయిటేజిగా కలిపారు. అప్పటి నుంచి ఇంటర్మీడియేట్ పరీక్షలకు గతంలో లేని ప్రాధాన్యత సంతరించుకున్నది. ప్రైవేట్ కాలేజీల ప్రాబల్యం పెరిగిపోయింది. ఎంసెట్‌లో కేవలం ఒకటి, రెండు మార్కుల తేడాతో వందల ర్యాంకులతో వెనుకబడిపోయి మెడిసిన్, పేరు మోసిన కాలేజీల్లో ఇంజినీరింగ్ చదివే అవకాశం కోల్పోయిన విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఎంసెట్ అనేది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే అత్యంత కీలకమైంది. దీనితో ఇంటర్

## ఒక్క మాట

మార్కుల వేయిటేజి కలిపే విషయంలో ఆనాడే కుప్పలుతెప్పలుగా అభ్యంతరాలు వచ్చాయి. అసలు ఎంసెట్ పరీక్షలనే తీసివేయాలనే వాదన కూడా బయలుదేరింది. అంతకు ముందు లాగానే కేవలం ఇంటర్మీడియేట్ మార్కుల ఆధారంగా ప్రొఫెషనల్ కోర్సులో అడ్మిషన్ ఇవ్వాలని మరికొందరు డిమాండ్ చేశారు. అయితే ఈ వేయిటేజి ఇవ్వడం వల్ల అరకొర వసతులతో బోధనా సిబ్బంది కొరతతో ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో చదువుతున్న విద్యార్థులు నష్టపోతారని ఆనాడు ఎందరో నిపుణులు ఎన్ని రకాలుగా చెప్పినా పట్టించుకోలేదు. అనేక తర్జనభర్జనల అనంతరం ఈ విషయంలో అభిప్రాయసేకరణ కోసం ప్రొఫెసర్ దయారత్నం ఆధ్వర్యంలో ఒక కమిటీని అప్పటి పాలకులు నియమించారు. ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ముఖ్యమైన కేంద్రాల్లో సమావేశాలు పెట్టి అభిప్రాయాలు సేకరించింది. ఎక్కువ మంది ఎంసెట్ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. అసలు గతంలో జరుగుతున్నది పరిశీలిస్తే ప్రొఫెషనల్ కోర్సుల్లోకి ప్రవేశం ఇంటర్మీడియేట్ లేదా ఆనాడు ఉన్న పీయూసీ లేక మల్టీపర్పస్ పాఠశాలలో పన్నెండోతరగతి పాస్‌అయిన విద్యార్థులకు వారి మార్కులను బట్టి నేరుగా సీట్లు కేటాయించేవారు. కానీ రాను రాను ఆ పరీక్షల నిర్వహణ కష్టంగా మారడం, కాపీయింగ్‌ను నిరోధించలేకపోవడంతో ఆనాడు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ పరీక్షలకు అప్పటికే రెండువేలకు పైగా కేంద్రాలుండగా ఎంసెట్ కేవలం మూడువందల కేంద్రాలకు కుదించారు. అందువల్ల పర్యవేక్షణ పకడ్బందీగా ఉంది. అవకతవకలకు అవకాశం లేకుండా ఉంటుందని భావించారు. కొన్ని ప్రైవేట్ యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి రాజకీయ జోక్యంతో వేయిటేజి విధానాన్ని అమలులోకి తీసుకువచ్చారనే ఆరోపణలను కొట్టివేయలేం. ఎంసెట్ పరీక్షల్లో కూడా ఇప్పటివరకు ఒక్కసారి కూడా తప్పులు లేకుండా పరీక్షాపత్రాలను రూపొందించలేకపోయారంటే నిర్వాహకుల సామర్థ్యం అర్థం చేసుకోవచ్చు. ఇక లీక్‌ల గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదేమో. ఒక యేడాది అయితే పేపర్లకు పేపర్లే అమ్ముకున్నారు. మరొకసారి పేపర్లు రూపొందించిన ఆ ప్రొఫెసరే అమ్ముకొని పట్టుబడ్డాడు. మొన్న 2016లో తెలంగాణలో మెడికల్ విద్యకు జరిగిన పరీక్షల్లో ప్రశ్నపత్రాలు సంపాదించి ర్యాంకులు సాధించిన కొందరు ప్రబుద్ధులు బయటపడ్డారు. ప్రభుత్వం సిఐడి దర్యాప్తునకు ఆదేశించింది. పోలీసులు ఆగమేఘాల మీద రంగంలోకి దిగి లీకులకు మూలకారకుడైన వ్యక్తిని అరెస్టు చేశారు. ఇంటర్మీడియేట్ పరీక్షాపత్రాలు లీక్ అయిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఆ కేసులన్నీ ఏమయ్యాయో, ఎవరి మీద చర్యలు తీసుకున్నారో ఇప్పటికీ తెలియదు. ఇక ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తూనే ఉన్నాయి. ప్రాక్టికల్స్ పరీక్షల్లో కొన్ని ప్రైవేట్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు వస్తున్న మార్కులను పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఇంటర్మీడియేట్ స్థాయిలో నిర్ణయాలపై కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు ఎంత బలంగా ప్రభావం చూపుతున్నాయో జరిగిన, జరుగుతున్న సంఘటనలు పరిశీలిస్తే అర్థమవుతుంది. గుర్తింపులేని ఇంటర్మీడియేట్ కాలేజీలు యేళ్లతరబడి కొనసాగుతున్నాయంటే అర్థం చేసుకోవచ్చు. వీటన్నింటికి ప్రభుత్వపరంగా బాధ్యులైన అధికారులపై చట్టపరంగా పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడం వల్లనే పరిస్థితి అంతకంతకు దిగజారుతున్నది. గతంలో ఒకసారి ఇంటర్మీడియేట్ పరీక్షాపత్రాలకు సంబంధించి అప్పటి విద్యాశాఖమంత్రి ముద్దు కృష్ణమనాయుడు రాజీనామా చేయగా, పదోతరగతి ప్రశ్నపత్రాలకు సంబంధించి రామచంద్రరావును మంత్రి పదవి నుంచి తప్పించారు. కానీ ఈ పరీక్షల నిర్వహణలో కీలకపాత్ర వహిస్తున్న అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. ఒక్కనిమిషం ఆలస్యమైతే పరీక్షలకు అనుమతించని లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న పాలకులు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటూ అక్రమాలకు, నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులను తొలగించడమేకాదు, క్రిమినల్ కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే ఈ అక్రమాలు, అవకతవకలు నిరంతరంగా, నిరాటంకంగా జరిగిపోతూనే ఉంటాయి. ఇళ్లు, ఒళ్లు మరిచి రాత్రింబవళ్లు కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలు అంధకారం అవుతాయి. ●

# పది పరీక్షలు నేర్పుతున్న పాఠాలు!

తండ ప్రభాకర్‌గౌడ్

పది పరీక్షల పేపర్లు లీకేజీనా, మాల్ ప్రాక్టీసా అన్న మీమాంస ప్రక్కకు పెడితే సాధారణంగా జరగాల్సిన బోర్డు పరీక్షలు ఎందుకింత గందరగోళానికి దారితీసాయి? ఇన్విజిలేటర్ల సస్పెన్షన్ నుండి ప్రతిపక్ష నాయకుల అరెస్టు వరకు పరిస్థితులు దారితీయడానికి కారణమెవరు? చూచిరాత పోటీల్లా మారిన టెన్త్ ఎగ్జామ్స్ అవసరమా? ఎస్ఎస్‌సి పరీక్షలు రద్దు చేయాలా? ఇలా అనేక ప్రశ్నలు నేడు చర్చకువస్తున్నాయి. నిజానికి పది పరీక్షలు గత కొన్ని సంవత్సరాలుగా ప్రహసనంగా మారాయి. అవాంఛనీయ ఉత్తీర్ణత శాతాన్ని నిజమైన ప్రగతిగా భావిస్తున్నారు. ఇంటర్ విద్యావ్యాపారాన్ని చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో అధికారులు నూరుశాతం ఫలితాలు సాధించాలని టీచర్లను ఆదేశాలు ఇస్తున్నారు. ఎవరికి వారు మా జిల్లా ఫలితాల్లో తొలిస్థానాల్లో నిలవాలని చూస్తున్నారే కానీ పరీక్షల నిర్వహణలో ప్రమాణాల జోలికి వెళ్లడం లేదు. పేరుకు సీసీ కెమెరాలు పెట్టినా అవి కేవలం సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ రూపంలో మాత్రమే ఉంటాయి. విద్యార్థుల రూమ్‌లో జరిగే చూచిరాతను నిరోధించే మార్గాలు అన్వేషించడం లేదు. కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా అన్ని రూమ్‌లలో కెమెరాలు పెడితే గతంలో తల్లిదండ్రులే వద్దనిఆందోళనలు చేశారు. దాంతో ప్రభుత్వం అవి కూడా తీసేసింది. పది పరీక్షలు జరుగుతున్న తీరు పాఠశాల విద్యపట్ల గత కొంతకాలంగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దమని చెప్పవచ్చు. ప్రధానంగా విద్యాపర్యవేక్షణ, తనిఖీ రాష్ట్రంలో పడకేసింది. ఒక జిల్లాలో విద్యాపర్యవేక్షణకు ఆయువుపట్టయిన జిల్లా విద్యాశాఖాధికారి పోస్టులు సంవత్సరాలుగా ఇంఛార్జీలతో నెట్టుకొస్తున్నారు. ఐదు నుండి ఆరు మండలాలకు ఒక మండల విద్యాశాఖాధికారిగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులను ఇంఛార్జిలుగా నియమించారు. దీనివల్ల హైస్కూల్‌లో పర్యవేక్షణ లేక విద్యాప్రమాణాలు పడిపోతున్నాయి. సీనియర్ టీచర్ హెచ్ఎమ్ బాధ్యతలు, కాంప్లెక్స్ పరిధిలో 20కి పైగా స్కూళ్లపర్యవేక్షణ చూసేసరికి అతని సబ్జెక్టు వెనుకబడిపోవడం జరుగుతోంది. అనేక హైస్కూళ్లలో సబ్జెక్టుటీచర్లు లేక ప్రాథమికపాఠశాలల్లో చెప్పే టీచర్లను సర్దుబాటుచేశారు. వీరికి విషయ నైపుణ్యం తక్కువ కావడం వల్ల ఫలితాలపై ప్రభావం పడుతోంది. 2006–07 సక్సెస్ ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాక ఐదు వరకు తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థిని ఆరులోకిఆంగ్ల మాధ్యమంలో ప్రవేశం కల్పించారు. దీనివల్ల ప్రతి తరగతిలో 50 నుండి 60 శాతం విద్యార్థులు కనీసం పాఠ్యపుస్తకం చదవలేని స్థితిలోఉంటున్నారు. ఇక వీరికిఅందులోని విషయజ్ఞానం అర్థమై సొంతమాటల్లో ఇంగ్లీషులో రాయాలంటే రాయలేకపోతున్నారు. వీరి బాధను ఎవరు అర్థంచేసుకోవడంలేదు. వీరు భవిష్యత్తులో పోటీలోనిలిచే అవకాశాలు తక్కువ. అక్కడికక్కడ కొడిగట్టిన దీపంలా మిగిలిన తెలుగుమీడియం విద్యార్థుల న్యూనతాభావానికిలోనై చదువు వెళ్లదీస్తున్నారు. మన ఊరు, మనబడి కింద అభివృద్ధి ప్రారంభించినా జరగాల్సిన నష్టంజరిగిపోయింది. ప్రభుత్వం రేషనలైజేషన్‌తో మార్పులకు శ్రీకారం చుట్టాలి. జిల్లా పరిషత్ గురుకుల పాఠశాలలుగా ప్రస్తుత హైస్కూళ్లను మార్చువేయాలి. ప్రతిమండలానికి రెండునుండి మూడు జెడ్‌పి హైస్కూళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్‌చేయాలి. పాఠశాల విద్యలో కెజి నుండి పిజివరకు ఇంచార్జీ అధికారులు అనేవ్యవస్థను తక్షణమే రద్దుచేయాలి. హైస్కూల్ హెచ్ఎం, ఎమ్ఇఒ పోస్టులను భర్తీచేయాలి. అడ్మిషన్లు, టిసిలు, పరీక్షలు తరగతి గదిబోధన పర్యవేక్షణకు మెరుగైన విధానాలుప్రవేశపెట్టాలి. 1 నుండి 10తరగతుల వరకు అన్నిపరీక్షలు సీసీకెమెరాల పర్యవేక్షణలోనే జరిగేలా చేయాలి. ●

# ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించలేరా?



డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాసవర్మ

ఎన్నో తరాలుగా ప్రకాశం జిల్లా ప్రాంత ప్రజల్ని ఫ్లోరోసిస్ వ్యాధి పట్టి పీడిస్తోంది. తాగునీటిలో మితిమీరిన ఫ్లోరైడ్ చేరి ఆ నీటిని తాగిన ప్రకాశం జిల్లా వాసులు ముఖ్యంగా పశ్చిమ ప్రకాశం ప్రజలు దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. యాభై యేళ్లు కూడా నిండకుండానే కాళ్లూచేతులు పనిచేయక సత్తువ లోపించి ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల్లోని ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. భూమిలోని నీళ్లల్లో ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉండటం వల్ల అవసరమైన దానికన్నా ఎక్కువ మోతాదులో ఫ్లోరైడ్ నీరు తాగిన వారి శరీరంలో చేరుతూ ఉంటుంది. తాగేనీటిలో ఫ్లోరైడ్ శాతం 1.5 పిపిఎం మించితే ప్రమాదకరమని భారతీయ ప్రమాణాల సంస్థ పేర్కొంటోంది. అయితే ప్రకాశంజిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఇది 1.5 పిపిఎం నుంచి 14 పిపిఎం వరకు ఉంది. ప్రకాశం జిల్లాలోని కొండపి, కనిగిరి, మార్కాపురం, సంతనూతలపాడు తదితర నియోజకవర్గాల్లోని చాలా ప్రాంతాల్లో ఫ్లోరైడ్ బాధిత ప్రజల పరిస్థితి దారుణం. ఈ నేపథ్యంలో 1995లో అప్పటి ముఖ్యమంత్రి విజయ భాస్కరరెడ్డి హయాంలో ప్రకాశం జిల్లా ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు నీరందించేందుకు వెలిగొండ ప్రాజెక్టు రిపోర్టును తయారు చేశారు. ఈ ప్రాజెక్టు రిపోర్టు ప్రకారం కృష్ణానదిపై ఉన్న శ్రీశైలం రిజర్వాయరు నుండి 10.7 టిఎంసిల నీటిని మూడువేల క్యూసెక్కుల డిశ్చార్జ్ సామర్థ్యంతో ఏడు మీటర్ల వ్యాసం గల సొరంగం ద్వారాను అక్కడ నుండి కాలువ ద్వారా సుంకేశుల, గొట్టిపడియ, కాకర్ల వద్ద ఆనకట్టల నిర్మాణం ద్వారా ఏర్పడే నల్లమల జలాశయానికి తీసుకువెళ్లడానికి ప్రతిపాదించారు. ఆ తర్వాత ఎన్టీఆర్ అధికారంలోకి రాగా ఆయననుండి అధికారం చేజిక్కించుకున్న చంద్రబాబు ఈ మొదటి దశ నిర్మాణానికి 1996 మార్చి 5న శంకుస్థాపన చేశారు. కానీ అప్పటి నుంచి 2004 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయే వరకు కనీసం ప్రాజెక్టు పనులు కూడా మొదలుపెట్టకుండా కేవలం చంద్రబాబు శంకుస్థాపనకే పరిమితమయ్యారు. అయితే 2004లో అధికారంలోకి వచ్చిన డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా రెండు దశలతో కూడిన వెలిగొండ ప్రాజెక్టును చేపట్టేందుకు నిర్ణయించారు. దీని ప్రకారంపైన చెప్పిన మొదటి దశతోపాటు రెండో దశలో 8,582 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యంతో 9.2 మీటర్ల వ్యాసంతో మరోసొరంగం నిర్మించడానికి ఈ జంట సొరంగాల ద్వారా మొత్తం 43.5 టిఎంసిల కృష్ణానది నీటిని కొల్లం వాగు సమీపంలో శ్రీశైలం రిజర్వాయరు నుండి సొరంగాల ద్వారా నల్లమల జలాశయంలోనికి అక్కడి నుండి తీగలేరు, గొట్టిపడియ, తూర్పుమెయిన్ కెనాల్స్ ద్వారా ప్రకాశంజిల్లా పశ్చిమ ప్రాంతంతో పాటునెల్లూరు, కడపజిల్లాలకు తరలించడానికి నిర్ణయించి వెలిగొండ ప్రాజెక్టుకు 2004 అక్టోబరు 27న డా.వై.ఎస్ రాజశేఖర్



రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు ప్రాంతాల్లో 4,472 లక్షల ఎకరాలకు సాగునీరందించడంతోపాటు 14,800 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలతోపాటు మొత్తం 15.25లక్షల మందికి తాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న వెలిగొండ ప్రాజెక్టు సాంకేతికంగా అత్యంత సంక్లిష్టమైనది. ఈ ప్రాజెక్టులో ఏడుమీటర్ల వ్యాసం గల సొరంగం పొడవు 18.798 కిలోమీటర్లు కాగా 9.2 మీటర్ల వ్యాసం గల సొరంగం పొడవు 18.787 కిలోమీటర్లు. ఈ రెండు సొరంగాలు కూడా నల్లమల కొండల లోపలనుండి సాగి నల్లమల సాగర్ రిజర్వాయరుకు నీటిని చేరుస్తాయి. ఈ టన్నెల్‌పైన ఉన్న వెలుగొండల్లోనే రాజీవ్‌గాంధీ వన్యప్రాణి అభయారణ్యం ఉంది. కాలువలు సొరంగాల ద్వారా తవ్వటం వల్ల ఈ అభయారణ్యానికి ఎటువంటి ఇబ్బంది లేకపోయినా ఈనిర్మాణ క్రమంలో వెలుగొండల్లో పర్యావరణానికి ఎటువంటి ముప్పులేకుండా ప్రాజెక్టును నిర్మించవలసి ఉంది. ఇన్ని జాగ్రత్తల మధ్య ఎట్టకేలకుప్రాజెక్టు పనులను వైఎస్సార్ ప్రభుత్వం 2005 అక్టోబర్‌లో ప్రారంభించింది. అయితే ఈ సొరంగాలు తవ్వేక్రమంలో మట్టి, సుద్దరాయితోపాటు అత్యంత గట్టిదనంతో కూడిన రాయి ఉండటం వల్ల సొరంగ మార్గ నిర్మాణంలో అనేక సాంకేతిక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. అయినా సరే డా.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం మరింత పట్టుదలతో పనులను ముందుకు తీసుకెళ్లింది. టన్నెల్ తవ్వడానికి జర్మనీ నుండి అత్యంత ఆధునిక టెక్నాలజీతో కూడిన టన్నెల్ బోరింగ్ మెషిన్ (టి.బి.ఎమ్)ను రప్పించి ఒకటవ టన్నెల్ పనులను 2008లో మొదలుపెట్టారు. ఆ తర్వాత అమెరికా నుండి మరో టి.బి.ఎమ్‌ను రప్పించి 2009లో రెండవ టన్నెల్ తవ్వకం మొదలుపెట్టారు. అయితే తరువాత వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు నిర్మాణాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశాయి. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యే నాటికే ఏడు మీ.వ్యాసం గల సొరంగం 11,568 కిలోమీటర్లమేర 9.2మీ.వ్యాసం గల సొరంగం 8,767 కిలోమీటర్ల పూర్తయిపోయింది. ఆయన హయాంలోని ఐదేళ్లకాలంలో కేవలం టన్నెల్–1లో 4.33 కిలోమీటర్లు, టన్నెల్–2లో 2.35 కిలోమీటర్లు మాత్రమే తవ్వగలిగారు. చంద్రబాబు హయంలో వెలిగొండ ప్రాజెక్టుపై నిరంతరం సమీక్షలు చేయడం తప్ప ప్రాజెక్టులో పనుల్లో మాత్రం ఏమాత్రం పురోగతి సాధించలేకపోయారు. 2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు వెలుగొండను 2016 కల్లా పూర్తి చేస్తామని చెప్పారు. మళ్లీ 2017 డిసెంబర్ కల్లా తొలిదశ ద్వారా నీరందిస్తామన్న చంద్రబాబు చెప్పినట్టు చేయలేకపోగా 2019లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందే ప్రాజెక్టు ద్వారా నీళ్లందిస్తామని మళ్లీ చెప్పుకున్నారు. కానీ ఇలా చంద్రబాబు తన ఐదేళ్లపదవీ కాలమంతా ప్రజల్ని మభ్యపెట్టి కాలం వెళ్లబుచ్చటం తప్ప అయిన హయాంలో ప్రాజెక్టుపనులు ముందుకు సాగలేదు. వై.ఎస్.జగన్ ప్రభుత్వం వచ్చిన వెంటనే టన్నెల్స్ మిగిలిన పనులకు రివర్స్ టెండరింగ్ ద్వారా బిడ్‌లను ఖరారుచేసి రూ.62 కోట్లను ఆదా చేయగలిగింది. టన్నెల్–1లో మిగిలిన 2.90 కి.మీ తవ్వి మొదటి టన్నెల్ పనులు రికార్డు సమయంలో పూర్తి చేయగలిగారు. ఇక 9.2మీ. వ్యాసంగల రెండో టన్నెల్‌లో5.92 కి.మీ పూర్తి చేశారు. ఇక మిగిలిన 1.75 కి.మీ సొరంగాన్ని, ఇతర పనులను ఈ యేడాది అక్టోబర్ చివరి కల్లా పూర్తిచేసి మొదటి టన్నెల్ ద్వారా 3వేల క్యూసెక్కుల నీరు, రెండోటన్నెల్ ద్వారా 8,582 క్యూసెక్కులనీటిని విడుదలచేసే లక్ష్యంతో వెలిగొండ ప్రాజెక్టు పనులు చేస్తున్నారు. ప్రాజెక్టుప్రారంభానికి ఎటువంటి ఇబ్బందిరాకుండా ఉండేందుకు రూ.1365 కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిమిత్తం జగన్ ప్రభుత్వం గత యేడాది నిధులను ఖర్చు చేసింది. ●

# బ్రిటన్ ఉప ప్రధాని డొమినిక్ రాబ్ రాజీనామా

**లండన్, ఏప్రిల్ 21:** బ్రిటన్ ఉప ప్రధాని, న్యాయశాఖ మంత్రి డొమినిక్ రాబ్ తన పదవికి రాజీనామా చేశారు. తన మంత్రిత్వ శాఖలోని సిబ్బంది పట్ల బెదిరింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు పూర్తయింది. తాజాగా ఈ నివేదికను ప్రధాని రిషి సునాక్‌కు దర్యాప్తు అధికారి సమర్పించిన కొన్ని గంటల్లోనే ఆయన తన పదవకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని రిషి సునాక్‌కు రాసిన రాజీనామా లేఖను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. దర్యాప్తులో ఏం తేలినా సరే, తన మాటకు కట్టుబడి ఉండడమే ముఖ్యమంని భావిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రవర్తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ఇలా కీలక పదవులకు రాజీనామా చేసిన వ్యక్తుల్లో డొమినిక్ రాబ్ మూడో వ్యక్తి కావడం విశేషం. రాబ్‌తో కలిసి పనిచేసే సివిల్ సర్వెంట్స్ నుంచి ఆయన ప్రవర్తన పట్ల ఆరోపణలు వచ్చినట్లు అక్కడి మీడియా వెల్లడించింది. దీనిపై ప్రధాని రిషి సునాక్, సీనియర్ న్యాయవాది ఆడమ్ టోలీతో దర్యాప్తునకు ఆదేశించారు. మంత్రిపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేయాలని సూచించారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు పూర్తిచేసిన టోలీ, గురువరం ఉదయమే సునాక్‌కు నివేదిక పంపించినట్లు ప్రధాని అధికార ప్రతినిధి నిర్ధారించారు. మరోవైపు ఇదే అంశంపై మాట్లాడిన సునాక్, రాబ్‌పై తనకు పూర్తి విశ్వాసం ఉందని, దర్యాప్తు నివేదికలోని అంశాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే ఆ నివేదికను ఎప్పుడు బహిర్గతం చేస్తారనే అంశాన్ని మాత్రం ఆయన వెల్లడించేందుకు నిరాకరించారు. రాబ్‌పై వచ్చిన ఆరోపణలు ఈ నివేదికలో నిజమని రుజువైతే, ఆయనపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రధానికి లేఖ రాయడం విశేషం.





# గోద్రారైలు దహనం కేసులో 8 మందికి బెయిల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** గుజరాత్‌లో 2002నాటి గోద్రా రైలు దహనం కేసులో 8మంది దోషులకు సుప్రీంకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 17 యేళ్లకుపైగా జైలు జీవితం గడిపారన్న కారణంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వారికి బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం ఈ 8మంది యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు. నేరంలో కీలక పాత్ర దృష్ట్యా మరో నలుగురి బెయిల్ పిటిషన్‌ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఆ నలుగురికి ట్రయల్ కోర్టు తొలుత మరణశిక్ష విధించగా..గుజరాత్ హైకోర్టు శిక్షను తగ్గించి యావజ్జీవ శిక్షగా మార్చింది. 2002 ఫిబ్రవరి 27న గుజరాత్‌లోని గోద్రా రైల్వేస్టేషన్‌లో ఓ రైలుకు నిప్పంటించిన ఘటనలో దాదాపు 58మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో అధికభాగం అయోధ్యలోని రామాలయ నిర్మాణం కోసం ఆనాడు జరిగిన ఉద్యమంలో పాల్గొన్న కరసేవకులన్నది గమనార్హం. ఈ ఘటన అనంతరం గుజరాత్‌లో పెద్ద ఎత్తున మతకలహాలు జరిగాయి. ఆ అల్లర్లలో దాదాపు 2000మంది చనిపోయారు. ఆ సమయంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని మోడీ ఉన్నారన్నది గమనార్హం. గోద్రా రైలు దహనం కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు 2011లో 11మందికి మరణశిక్ష, మరో 20మందికి జీవిత ఖైదు విధించింది. ట్రయల్ కోర్టు తీర్పును గుజరాత్ హైకోర్టు సమర్థించింది. అయితే, 11మంది మరణశిక్షను యావజ్జీవ శిక్షగా మార్చింది. హైకోర్టు తీర్పును దోషులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.

2018 నుంచి ఈ కేసు విచారణ పెండింగ్ పడుతూ వచ్చింది. దోషులు తీవ్రమైన నేరాలకు పాల్పడినందున బెయిల్ ఇవ్వొద్దని గుజరాత్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. అయితే, పిటిషన్‌దారులు ఇప్పటికే 17 యేళ్ల జైలుశిక్ష అనుభవించారని, వారి తరఫు న్యాయవాదులు వాదించారు. దాంతో, సుప్రీంకోర్టు వారికి బెయిల్ మంజూరు చేసింది.



# జాతి నిర్మాణంలో ఐఎఎస్‌ల పాత్ర కీలకం

## ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచదేశాల్లో నంబర్‌వన్‌గా భారత్‌నిలిచిందని ప్రధానమంత్ర ఇనరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లలో మరిన్ని భారీ లక్ష్యాలే సాధించేందుకు మరింత వడివడిగా అడుగులు వేయాల్సి న సమయం వచ్చిందని ప్రధానమంత్రి చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ ఏడాది సివిల్ సర్వీస్‌డే ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న నరేంద్రమోడీ మాట్లాడుతూ జాతినిర్మాణంలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల పాత్ర ఎంతో ఉన్నతమైనదని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో వీరిదే కీలకపాత్ర అని పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో మనం అగ్రస్థానంలో ఉన్నామని, దేశ గ్రామీణ ఆర్థికవ్యవస్థ పుంజుకుంటోందని వ్యాఖ్యానించారు. ఈరోజు తాను భారత్‌లోని ప్రతి పౌరసేవా అధికారికి ఒక్కటే చెప్పదలుచుకున్నానని, మీరు ఎంతో అదృష్ట వంతులని ఈ కాలంలో దేశానికి సేవచేసే అవకాశం మీకు లభించిందన్నారు. మనకు ఎంతో తక్కువ సమయం ఉందని కానీ ఎక్కువ సామర్థ్యం ఉందని మన లక్ష్యాలు ఎంతో కష్టమైనవని కానీ మన ధైర్యం ఎవరికి తీసిపోనిదని అన్నారు. మన ప్రణాళికలు ఎంత గొప్పగా ఉన్నా అవి కాగితంపై ఎంతో బాగుంటున్నా క్షేత్రస్థాయికి చేరుకోవడమే కీలకమని సివిల్‌సర్వీస్ అధికారులు జాతినిర్మాణానికి ఎంతో కృషిచేస్తున్నారని, గడచిన తొమ్మిదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధిచెందిందని, దానివెనుక వారి కృషి ఉందని, తొమ్మిదేళ్లలో దేశంలోని నిరుపేదలు సుపరిపాలనపై నమ్మకం పెంచుకున్నారన్నారు. కొవిడ్ సంక్షోభం ఉన్నప్పటికీ నేడు భారత దేశం ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అని మోడీ వివరించారు.

# కెనడా ఎయిర్‌పోర్ట్‌లో భారీ చోరీ

## బంగారంతో నిండిన కంటైనర్ మాయం

**అట్టావా, ఏప్రిల్ 21:** కెనడాలోని టొరొంటో అంతర్జాతీయ విమానా శ్రయంలో భారీ చోరీ జరిగింది. రూ.కోట్ల విలువైన బంగారం, ఇతర వస్తువులతో నిండిన కార్గో కంటైనర్‌ను దుండగులు అపహరించారు. ఏప్రిల్ 17న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. టొరంటో ఎయిర్‌పోర్టులో ఓ విమానం నుంచి దాదాపు ఆరు చదరపు అడుగులున్న ఓ కంటైనర్‌ను సోమవారం కిందకు దించారు. దానిలో సుమారు 20 మిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన బంగారం, ఇతర వస్తువులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ కంటైనర్‌ను



సురక్షిత ప్రాంతానికి తరలించే క్రమలో అదృశ్యం కావడం విశేషం. ఈ చోరీ వివరాలను పోలీసులు వెల్లడించారు. అయితే ఈ కంటైనర్ ఎక్కడ నుంచి వచ్చిందో, ఎవరు రవాణా చేశారో వంటి వివరాలేవీ వెల్లడించలేదు. ఘటన జరిగి మూడు రోజులు గడచినా ఇప్పటి వరకు అనుమానితులను పేర్కొనలేదు. కెనడా ఎయిర్‌పోర్టులో ఇంత భారీ చోరీ జరగడం ఇదే తొలిసారి కాదు. 1952లో టొరంటో ఎయిర్‌పోర్టులో అప్పట్లోనే 2.15 లక్షల డాలర్లు విలువైన బంగారం అపహరణకు గురైంది. ఇప్పుడు దాని విలువ 23 లక్షల డాలర్లకు సమానం. ఈ కేసు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. అలాగే 1974లో అట్టావా విమానాశ్రయంలో సురక్షిత ప్రదేశంలో ఉంచిన బంగారాన్ని ఒక గార్డు తుపాకీతో బెదిరించ దొంగిలించాడు. దాని విలువ నేడు 4.6 మిలియన్ కెనడియన్ డాలర్లకు సమానం.

# కలరవపెడుతున్న కరోనా ఉప వేరియంట్లు

## ప్రపంచ దేశాల్లో 68.62 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.58 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 21:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా ఉప వేరియంట్లు ఉధృతి ఎక్కువగా ఉండటంతో ఆందోళన మరింతపెరిగింది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.62కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.58 లక్షలమందిచనిపోయారు. మరో 39,535 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ప్రతి పదిలక్షలజనాభాలో 88,038 మందికి వైరస్‌సోకి వారిలో 880 మంది చనిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. రికవరీలు 65.87 కోట్లకుపైగా నమోదుకాగామరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.85 కోట్లమందికికరోనాసోకి 20.48 లక్షలమందిచనిపోయారు. మరో 6415 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.68 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6683 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.61 కోట్లకుపైగా కరోనా బాధితులు నమోదుకాగా వారిలో 15.43 లక్షలమందిచనిపోయారు.మరో 15,637 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 20.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమందివరకూ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,163 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.15 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,705 మంది చనిపోయారు.

# గుజరాత్ బిజెపి రాజకీయాల్లోకి మాయా కొడ్నాని

## నరోడాగామ్ కేసు నుంచి ఉపశమనంతో ఆమె మళ్లీ ఎంట్రీ

**అహ్మదాబాద్, ఏప్రిల్ 21:** గుజరాత్ నరోడాగామ్ నరమేధం కేసునుంచి విముక్తిపొందడంతో గుజరాత్ మాజీ మంత్రి మాయా కొడ్నాని రాజకీయ జీవితం పునఃప్రారంభానికి కసరత్తులు చేస్తున్నారు. బిజెపి మంత్రి మాయా కొడ్నాని ఇపుడు గుజరాత్ క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలని యోచిస్తున్నారు. దశాబ్దం తర్వాత క్షీణించిన ఆమె రాజకీయ గ్రాఫ్‌ను పునరుద్ధరించుకునేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. వైద్యవృత్తిలో ఫిజిషియన్‌గా కొనసాగుతూ రాజకీయాల్లోకి వచ్చిన మాయా కొడ్నాని నరేంద్ర మోడీ మంత్రివర్గంలో మంత్రిగాపనిచేసారు. అంతే కాకుండా రాజకీయాల్లో రైజింగ్‌స్టార్‌గా నిలిచారు. 68 ఏళ్ల కొడ్నానిపై నమోదయిన నరోడాగామ్ నరమేధం కేసులో అభియోగాలను గుజరాత్‌కోర్టు కొట్టివేసింది. అంతకుముందు నరోడా పాటియా కేసులో కూడా ఈ బిజెపి మంత్రిపేరు నమోదు చేసినా తర్వాత ఆమెపేరును కొట్టివేసారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే కొడ్నాని బిజెపిలో క్రియాశీలకంగాపనిచేస్తుంటారు. ఆమెక్రియాశీలకంగా కొనసాగాలనుకుంటే పార్టీ అమెకు ఖచ్చితంగా ముఖ్యబాధ్యతలే అప్పగిస్తుందని బిజెపినేతలు చెపుతున్నారు. నరోడాగామ్, నరోడా పాటియా రెండు ప్రాంతాలు కూడా ఆమెప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గపరిధిలోనే ఉన్నాయి. 2022 డిసెంబరు అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కొన్ని బిజెపి కార్యక్రమాల్లోకనిపించారు. టాప్ నాయకులతో కలిసి వేదికపై కూడా కనిపించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేస్తూనే ఆమెపై ఈ రెండుకేసులతో మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత గుజరాత్ హైకోర్టు ఆమెకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను కూడా తిరస్కరించింది. దీనితో ఆమె సుప్రీంకోర్టు నియమించిన సిట్



టీమ్ ముందు లొంగిపోయారు. నరోడా పాటియా నరమేధం కేసులో 2012లో ఆమెకు యావజ్జీవఖైదు విధిస్తూప్రత్యేక కోర్టు తరీర్పుచెప్పింది. అహ్మదాబాద్ బిజెపి మహిళా మోర్చానుంచి ఆమె కెరీర్‌ప్రారంభించి మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ఎన్నికయి ఆ తర్వాత మున్సిపల్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గాకూడా పనిచేసారు. వృత్తిపరంగా గైనకాలజిస్టు అయిన కొడ్నాని అహ్మదాబాద్‌లోని నరోడా నియోజకవర్గం నుంచి ఆమె 1998లో మొదటిసారి ఎన్నికయ్యారు. 74,500 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు. 2002 దాడుల కేసు తర్వాత ఆమె లక్ష ఓట్లకుపైగా మెజార్టీతో గెలిచారు. పార్టీ అహ్మదాబాద్‌యూనిట్ అధ్యక్షురాలిగా ఆమె 2003లో నియమితులయ్యారు. మూడోసారి నరోడానుంచి 2007లో పోటీచేసారు. ఆ ఎన్నికల్లో ఆమె 1.80 లక్షల ఓట్లతో గెలిచారు. మూడోసారి ఎన్నికయైన తర్వాతనే ఆమె మోడీ ప్రభుత్వంలో మంత్రిగా నియమితులయ్యారు. మహిళా శిశుసంక్షేమశాఖ, ఉన్నత విద్యాశాఖల మంత్రిగా పనిచేసారు. నరోడాగామ్, నరోడా పాటియా అల్లర్లకేసుల్లో ఆమె నిందితురాలిగా నమోదు కావడంతో సుప్రీం నియమించిన సిట్‌ముందు ఆమె లొంగిపోయారు. తర్వాత 2009లో ఆమె మంత్రిపదవికి రాజీనామాచేసారు. ఇపుడు ఆమెపై నమోదయిన కేసు కొట్టివేయడంతో ఆమె మళ్లీక్రియాశీల రాజకీయాల్లో ముమ్మరంగా పాల్గొనేందుకు కసరత్తులు చేస్తున్నారు.

# ఐఐటి మద్రాస్‌లో మహారాష్ట్ర విద్యార్థి ఆత్మహత్య

## యేడాదిలో నాలుగో ఆత్మహత్యకేసుగా నమోదు

**చెన్నై, ఏప్రిల్ 21:** మద్రాసు నగరంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రకు చెందిన విద్యార్థి కెమికల్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. పోలీసులు తొలుత ఈ విద్యార్థి మృతిని ఆత్మహత్యగా నమోదుచేసి తర్వాత సమగ్ర దర్యాప్తునిర్వహిస్తామని వెల్లడించారు. ఐఐటి మద్రాసులో ఈఏడాది వరుసగా నాలుగో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు అధికారులు చెపుతున్నారు. అంతకుముందు ఇదేనెలలో 32 ఏళ్ల పిహెచ్‌డి విద్యార్థి కూడా ఒకరు తన గదిలోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఆ విద్యార్థి పశ్చిమబెంగాల్‌కు చెందినవాడుగా నిర్ధారించారు. అంతకుముందు ఇంజనీరింగ్ మూడోసంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యచేసుకున్నాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 20 ఏళ్ల యువకుడని వర్సిటీ అధికారులు తెలిపారు. అలాగే ఈ ఏడాది ఫిబ్రవరిలోకూడా మహారాష్ట్రకు చెందిన ఒక రీసెర్చి స్కాలర్ ఐఐటి మద్రాసు క్యాంపస్‌లోనే చదువుతూ ఆత్మహత్యచేసుకున్నాడు.



# పెన్షన్ కోసం వృద్ధురాలి అవస్థ

## స్పందించిన కేంద్ర మంత్రి సీతారామన్

**భువనేశ్వర్, ఏప్రిల్ 21:** ఒడిశాలో 70యేళ్ల వృద్ధురాలు సూర్య హరిజన్ పింఛన్ కోసం స్టిక్ చైర్‌ను ఆధారంగా చేసుకుని మైళ్ల కొద్దీ నడిచి వచ్చిన ఘటన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కదిలించింది. దీనిపై ఆమె బ్యాంకు అధికారుల వివరణ కోరారు. మానవతా కోణంలో స్పందించాలని ఆదేశించారు. జారిగోన్‌లోని ఎస్‌బిఐ శాఖ నుంచి పింఛన్ తెచ్చుకునేందుకు ఆమె ఇంత కష్ట పడాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లోకి చేరడంతో అది వైరల్‌గా మారింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విడియోని చూసి ట్విట్టర్‌లో స్పందించారు. దీన్ని చూసి మానవీయంగా స్పందించాలని ఆమె ఎస్‌బిఐ అధికారులను కోరారు. ఆమె నివసించే ప్రాంతంలో బ్యాంకు మిత్ర లేరా? అని ప్రశ్నించారు. మంత్రి ఆదేశాలతో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు ఆగమేఘాల మీద స్పందించారు. ీ ఏమేడమ్ మేము కూడా ఈ విడియోని చూసి అంతే బాధపడ్డాం. ఈ విడియోలోని శ్రీమతి సూర్య హరిజన్ ప్రతి నెల తన గ్రామంలోని సిఎస్‌పి పాయింట్ వద్ద వృద్ధాప్య పింఛన్ తీసుకునే వారు. వయసు పెద్దది కావడంతో ఆమె వేలిముద్రలు సిఎస్‌పి పాయింట్ డేటాతో సరిపోలడం లేదు. దీంతో ఆమె తన బంధువును వెంటబెట్టుకుని జారిగోన్‌లోని బ్రాంచ్ ను సంప్రదించారు. బ్రాంచ్ మేనేజర్ వెంటనే ఆమె ఖాతా నుంచి డెబిట్ చేసి ఆమెకు చెల్లింపులు చేశారు. ఇకనుంచి ఇంటివద్దేపింఛన్ ఇస్తామన్నారు.

# పొరపాటున సొంత నగరంపైనే భారీ బాంబును జారవిడిచిన రష్యా సైన్యం

**మాస్కో, ఏప్రిల్ 21:** ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా..తాజాగా సొంత నగరంపైనే ఓ శక్తివంతమైన బాంబును పొరపాటున జారవిడిచింది. 4 లక్షల జనాభా ఉన్న బెల్గొరాడ్ అనే నగరంపై ఈ బాంబు జారి పడింది. సుఖోయ్ యుద్ధ విమానం నుంచి జారిపడిన బాంబు పేలడంతో..ఆ నగరంలోని ఓ కూడలి వద్ద దాదాపు 40 మీటర్ల వ్యాసంతో పెద్ద గొయ్యి పడింది. పేలుడు ధాటికి పలు భవనాలు దెబ్బతిన్నాయి. పలు వాహనాలు ఎగిరిపడ్డాయి. ఓ కారు ఎగిరి సమీపంలోని ఓ ఇంటి పైకప్పు మీద పడినట్లు



రష్యా వార్తా సంస్థ ఆర్‌ఐఎ వెల్లడించింది. గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు స్థానికులకు గాయాలైనట్లు ఆ నగర మేయర్ వాలెంటిన్ దెమిదోవ్ వెల్లడించారు. ఘటన జరిగిన నగరం ఉక్రెయిన్ సరిహద్దుకు 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి తాజాగా రష్యా సైన్యానికి సుఖోయ్ 34 రకం యుద్ధ విమానాలను అందించారు. విభిన్న ఆయుధాలను మోసుకువెళ్లగల సామర్థ్యం ఈ విమానాలకు ఉంది. తాజా ఘటనలో ఏ రకమైన బాంబు జారి పడిందన్నది రష్యా రక్షణశాఖ వెల్లడించలేదు. ప్రమాదం జరిగిన బెల్గొరాడ్ నగరంలోనే రష్యా ఆయుధ కేంద్రం కూడా ఉంది.

# ప్రముఖులకు షాకిచ్చిన ట్విట్టర్ - బ్లూ టిక్ తొలగింపు

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** ట్విట్టర్ పలువురు ప్రముఖులకు షాకిచ్చింది. కొందరి రాజకీయ ప్రముఖుల ఖాతాల ట్విట్టర్ బ్లూ టిక్ తొలగించింది. బ్లూ టిక్ కోల్పోయిన వారిలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీతో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. ట్విట్టర్ బ్లూ టిక్ సబ్‌స్క్రిప్షన్ చేసుకోవాలంటే, వెబ్‌లో అయితే నెలకు రూ.650, మొబైల్ యాప్‌లో అయితే రూ.900 చెల్లించాలి. భారతీయ జనతా పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీల అధికారిక ట్విట్టర్ హ్యాండిల్స్ కూడా వారి ధృవీకరణ బ్యాడ్జ్‌లను కోల్పోయాయి. ట్విట్టర్‌ను ఎలాన్ మస్క్ స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి చాలా మార్పులు తీసుకొచ్చాడు. ఇంతకుముందు బ్లూ టిక్‌లు ఉన్నతస్థాయి వ్యక్తులు, పాత్రికేయులు, కార్యనిర్వాహకులు, రాజకీయ నాయకులు, సంస్థలకు వారి గుర్తింపులను ధృవీకరించిన తర్వాత ఇచ్చేవారు. ఇప్పుడు డబ్బులు పే చేస్తే బ్లూ టిక్ ఇచ్చేస్తున్నారు. బ్లూ టిక్ కోల్పోయిన వారిలో పోప్ ఫ్రాన్సిస్, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మైక్రోసాఫ్ట్ కార్ప్ కోఫౌండర్ బిల్ గేట్స్ ఉన్నారు. ట్విట్టర్ బ్లూ టిక్‌లను కోల్పోయిన వారిలో బాలీవుడ్ తారలు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, దీపికా పదుకొనే, అమితాబ్ బచ్చన్, అలియా భట్ కూడా ఉన్నారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ట్విట్టర్ ఖాతా ధృవీకరించింది. పేటిఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ, ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ సబ్‌స్క్రిప్షన్ కోసం




డబ్బు చెల్లించారు. దీంతో వారి బ్లూ టిక్ కొనసాగుతోంది. సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, కంపెనీలు, బ్రాండ్‌లు, వార్తా సంస్థలు మరియు ఇతర ప్రజా ప్రయోజనాల ఖాతాలు నిజమైనవని గుర్తించడానికి కంపెనీ 2009లో బ్లూ టిక్ మార్క్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ధృవీకరణ కోసం కంపెనీ ఇంతకుముందు ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదు. ఎలాన్ మస్క్ ట్విట్టర్ సొంతం చేసుకున్న తర్వాత బ్లూ టిక్, గోల్డ్ టిక్, గ్రే టిక్ తీసుకొన్నారు. ప్రభుత్వ సంబంధిత ఖాతాల కోసం గ్రే టిక్ వెరిఫికేషన్ కేటాయిస్తున్నారు. కంపెనీలకు గోల్డెన్ టిక్ మార్క్‌ను ఇస్తున్నారు. మొదటగా టిక్ మార్కులను యుఎస్, కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యుకెలలో సబ్‌స్క్రిప్షన్ అందుబాటులోకి తీసుకొచ్చారు. తాజాగా అంతట ప్రవేశపెట్టారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 11,683, మృతులు 19

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,69,684

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్21**: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 11,683కేసులు నమోదయ్యాయి. మృతి 19 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,69,684కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,72,256మంది కోలుకోగా 66,170మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,258కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,59,506కి చేరగా,80,04,835మంది వరకు కోలుకున్నారు.1,48,492మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,78,140కి చేరింది.అందులో 67,87,656మంది కోలుకున్నారు.

# కర్ణాటక మాజీ డిప్యూటి సిఎంకు ప్రధాని మోడీ ఫోన్



**బెంగళూరు, ఏప్రిల్ 21:** కర్ణాటక ఎన్నికల రాజకీయాలనుంచి నిష్క్రమించిన బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ ఉపముఖ్యమంత్రి కెఇ ఈశ్వరప్పతో ప్రధానిమోడీ ఫోన్‌లో మాట్లాడారు. పార్టీనిర్ణయానికి బద్దుడనయి ఉంటానని అందువల్లనే తాను క్రియాశీల రాజకీయాలనుంచి నిష్క్రమిస్తానని, పార్టీపరంగాపనిచేస్తానని ఈశ్వరప్ప వెల్లడించారు. ఐదుసార్లు శివమొగ్గనియోజకవర్గంనుంచి పోటీచేసి భారీ మెజార్టీతో గెలిచిన ఈశ్వరప్పకు టికెట్ కేటాయించకపోవడంపై ఆయన తీవ్ర నిరాశకు గురయి రాజీనామాచేసారు. దీనితో ఆయన స్థానంలో పార్టీకి చెన్నబసప్పకు టికెట్‌కేటాయించింది. ప్రధానిమోడీ ఫోన్‌లో ఈశ్వరప్ప ఆరోగ్యంపై వాకబుచేస్తూ మీరు తీసుకున్న నిర్ణయం భావితరానికి స్ఫూర్తినిస్తుందనిపార్టీ నిర్ణయాన్ని గౌరవించిన గొప్పనేతగా నిలిచారన్నారు. కర్ణాటక తన తదుపరి పర్యటనలో తప్పకుండా మిమ్మల్ని కలుసుకుంటానని మోడీ చెప్పారు. మీనిర్ణయం నన్ను ప్రభావితుడిని చేసిందని అందువల్లనే నేను మీకు ఫోన్‌చేసానని చెప్పడంతో ఈశ్వరప్ప చలించిపోయారు. తప్పకుండా పార్టీ విజయానికి పనిచేస్తానని, శివమొగ్గలో పార్టీ అభ్యర్థి విజయానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానంటూ ప్రధాని మోడీకి వివరించారు. పార్టీ ఏబాధ్యతలను అప్పగించినా శిరసు వంచి పనిచేస్తానని ప్రధానిమోడీకి శివమొగ్గ మాజీ ఎమ్మెల్యే మాజీ డిప్యూటిసిఎం స్పష్టంచేసారు. కర్ణాటకలో వచ్చేనెల పదవ తేదీ జరిగే అసెంబ్లీఎన్నికలకు సంబంధించి పలువురు ముఖ్య నేతలకు టికెట్లు నిరాకరించడంతో వారంతా తిరుగుబాటుకు దిగిన సంగతి తెలిసిందే.

# సోనియా బంధువు ఆస్తులు కూడా లాగేసుకున్న అతిక్ అహ్మద్



**లక్నో, ఏప్రిల్ 21:** గ్యాంగ్‌స్టర్, రాజకీయ నేతగా ఎదిగిన అతిక్ అహ్మద్ పేరుమోసిన వ్యక్తుల ఆస్తులపై కన్నేస్తే చాలు ఆక్రమించుకున్నట్లు విచారణలో తేలింది.కండబలం అధికార ఒఉపయోగించుకని అక్రమంగా భూములు లాగేసుకున్నట్లు అధికారులు చెపుతున్నారు. యుపిఎ అధికారంలో ఉన్న కాలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ బంధువు ఆస్తులు కూడా ఆతిక్ లాగేసుకున్నాడు. సోనియా మామ ఫిరోజ్‌గాంధీ బంధువులు ప్రయాగరాజ్‌లో ఎక్కువ మంది ఉన్నారు. వీరాగాంధీ అనే మహిళ కూడా ఫిరోజ్‌ఖాన్ బంధువే. ఆమెకు ప్రయాగరాజ్‌లోని సివిల్‌లైన్స్‌ప్రాంతంలో ఒక ఇల్లు ఉంది. 2007లో ఆతిక్ ఆక్రమించాడు. సమాజ్‌వాది యుపిలో అధికారంలో ఉండగా ఆతిక్ పార్టీ తరపున ఫుల్‌పుర్‌నుంచి ఎంపిగా ఉన్నాడు. అధికారం కండబలంతో వీరాగాంధీ ఆస్తిని ఆక్రమించి ఇంటికి తాళం వేసాడు. వీరాగాంధీ ఎవరిని కలిసినా ఫలితం లేకపోయింది. దీనితో ఆమె సోనియా సాయంకోరారు. దీనితో ఆతిక్ వెనక్కి తగ్గాడు. వీరాగాంధీకి ఆ ఇంటి తాళం చెవి తిరిగి ఇచ్చాడు. ఆస్తానాకుటుంబనుంచి కొంతభూమిని ఆతిక్ కొనుగోలుచేసాడు. ఆసమయంలోనే వీరాగాంధీ ఆస్తులగురించి తెలిసిందే. బలప్రయోగంతో ఇంటిని సొంతంచేసుకునితాళం వేసాడు. పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకపోవడంతో చివరి వంతుగా సోనియాను ఆశ్రయించారు. అప్పటియుపి అధ్యక్షురాలు రీటా బహుగణకు ఫోన్‌చేయడంతో ఆమె వెంటనే జిల్లాయంత్రాంగాన్ని సంప్రదించి చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. దీనితో ఆమె సమస్య పరిష్కారం అయింది. వీరాగాంధీకూడా కేసునమోదుచేయలేదు.



# స్పేస్‌ఎక్స్ స్టార్‌షిప్ ప్రయోగం విఫలం

## ఈ ప్రయోగం నుంచి పాఠాలు నేర్చుకున్నామన్న ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్ ఎక్స్ సంస్థ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద రాకెట్ స్టార్‌షిప్ ప్రయోగం విఫలమైంది. గురువారం అమెరికా దక్షిణ టెక్సాస్‌లోని బోకాచికా తీరం నుంచి నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన ఈ భారీ రాకెట్..కొద్ది సేపటికే పేలిపోయింది. కేవలం 4 నిమిషాలలోనే గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో కూలిపోయింది. 120 మీటర్ల పొడవున్న ఈ స్టార్‌షిప్‌లో 33 ఇంజిన్లు ఉంటాయి. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద రాకెట్‌గా ఇది పేరుగాంచింది. గురువారం ఈ రాకెట్‌ను భూ ఉపరితలం నుంచి ప్రయోగించారు.

# సూడాన్‌లో భారత పౌరుల భద్రతపై - ప్రధాని ఉన్నతస్థాయి సమీక్ష

## తరలింపునకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** సూడాన్‌లో సైన్యానికీ..పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్(ఆర్‌ఎస్‌ఎఫ్)కు మధ్య జరుగుతున్న సాయుధ పోరులో ఇప్పటికే దాదాపు 300మంది చనిపోయారు. మృతుల్లో ఓ భారతీయుడు కూడా ఉన్నారు. ఇరు పక్షాల మధ్య రాజీకి ప్రయత్నాలు జరుగుతున్నా ఓ కొలిక్కి రాలేదు. దాంతో, అక్కడున్న భారతీయుల భద్రతపై ప్రధాని మోడీ ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు. వర్చువల్‌గా జరిగిన ఈ సమావేశంలో విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్, ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతోపాటు రక్షణశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సూడాన్‌లో మొత్తం 4వేలమంది భారతీయులుండగా..వారిలో 1500మంది అక్కడే స్థిరపడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను యుద్ధ ప్రాతిపదికన తరలించే ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు ప్రధాని ప్రతిపాదించారు. అక్కడి పరిస్థితులను ఎప్పటికపుడు గమనించాలని ప్రధాని సూచించారు. ీ సూడాన్‌లో పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయి. భారతీయుల రక్షణ, వారి భద్రతపై దృష్టి సారించాం. అక్కడి నుంచి వారిని తరలించే సాధ్యాసాధ్యాలపై ఆలోచిస్తున్నాం అని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు ఇదే అంశంపై న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్‌తోనూ జైశంకర్ భేటీ అయ్యారు.కాల్పుల విరమణకు దౌత్యాన్ని కొనసాగించాలన్నారు.

# మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి

## -ఏలూరులో దిశా పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఐజి అశోక్, ఎస్పీ ప్రశాంతి

ప్రభాతవార్త–ఏలూరు : మహిళలు రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి దిశా చట్టంపై అవగాహన కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏలూరు రేంజ్ డీఐజీ జివిజి.అశోక్ కుమార్ దిశా పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏలూరులోని జిల్లా దిశ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ మేరీ ప్రశాంతి తో కలిసి అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళ సంరక్షణ కార్యదర్శులుతో డిఐజి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్షేత్రస్థాయిలో మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాల నివారణ కోసం వార్డు, గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారని, ఆయా సచివాలయాల పరిధిలో మహిళల పట్ల జరుగుతున్న నేరాల నివారణ కోసం ముందస్తు సమాచారాన్ని పోలీస్ శాఖకు తెలియజేయడానికి మహిళా సంరక్షణ కార్యదర్శి వ్యవస్థను నెలకొల్పినట్లు వివరించారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు పోలీస్ శాఖకు ఎంతో ముఖ్యమైన ఉద్యోగులని, సచివాలయాల పరిధిలో ముందస్తు సమాచారాన్ని సేకరించి సంబంధిత అధికారులకు తెలియజేయడం వల్ల శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సంక్షేమానికి దోహదం చేసిన వారవుతారని సూచించారు. ఈ సందర్భంగా దిశ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను పరిశీలన చేసి రిసెప్షన్ సెంటర్లో విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులు ఉద్యోగ నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. దిశ పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల ఫిర్యాదులను రిసెప్షన్ సెంటర్ రికార్డులో నమోదు చేయడంతో పాటు అధికారులకు తెలియజేసి సత్వరమే న్యాయం అందేలాగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అంతేకాకుండా రిసెప్షన్ సెంటర్ లో లేదా పోలీస్ స్టేషన్కు వచ్చే బాధిత ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకంగా సిబ్బంది నడుచుకోవాలన్నారు. మహిళలకు ఎంతో ఇబ్బందికరమైనటువంటి పరిస్థితులు ఉంటే తప్ప పోలీస్ స్టేషన్కు రారని అటువంటి మహిళలకు మేమున్నాము అనే భరోసా దిశ పోలీస్ స్టేషన్ లో ఉద్యోగ నిర్వహణ చేస్తున్న అధికారులు, సిబ్బంది కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ లో నమోదు చేసిన, దర్యాప్తులో ఉన్న కేసులు వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని ఆయా కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని డిఐజి ఆదేశించారు. తనిఖీల్లో ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ తో పాటు ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పీ కె వి సత్యనారాయణ, ఏలూరు ఇన్చార్జి డిఎస్పీ జివియస్.పైడేశ్వరరావు, దిశా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.ఇంద్ర






శ్రీనివాసరావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టరు ప్రశాంతి

భీమవరం టౌన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త : ముస్లిం లు రంజాన్ పండుగ పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యం, సోదర భావం చాటి చెప్పే పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో జరుపుకోవాలన్నారు. అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆకాక్షించారు.

## అమెరికాలో దుండగుల కాల్పుల్లో ఏలూరు వాసి మృతి

### - శోక సంద్రంలో కుటుంబ సభ్యులు

ప్రభాతవార్త–ఏలూరు :అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. దుండగుల కాల్పుల్లో తెలుగు యువకుడి దుర్మరణం చెందాడు. ఒహాయోలో గురువారం అర్ధరాత్రి 12.50 లకు జరిగిన ఈ ఘటనలో ఏలూరు వాసి వీర సాయిష్ ప్రాణాలు కోల్పోయాడు. ఫ్రాంక్లింటన్,1000 వెస్ట్బ్రాడ్ స్ట్రీట్లోని షెల్ గ్యాస్ స్టేషన్ లో వీర పనిచేస్తున్న సమయంలో అర్ధరాత్రి దోపిడీకి ప్రయత్నించిన దొంగను అడ్డుకున్నాడు. దాంతో రెచ్చిపోయిన దుండగులు సాయిష్ పై కాల్పులు జరిపారు. ఆ



8వ పేజీలో

# ముసునూరులో కరోనా కలకలం

## ఐదు మందికి పాజిటివ్



ముసునూరు ఏప్రిల్ 21 ప్రభాతవార్త: యావత్ ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ మరల విజృంభిస్తుంది. శుక్రవారం మండల కేంద్రమైన ముసునూరు పి హెచ్ సి లో అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా బాధపడుతున్న కొంతమందికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఐదు మందికి కరోనా పాజిటివ్ ఉన్నట్లు వైద్యాధికారి డా.కిరణ్ కుమార్ గుర్తించారు. మండల పరిధిలోని చింతలవల్లి, చింతలవల్లి ముసునూరు పరిసర గ్రామాలకు చెందిన వారిగా గుర్తించి పూర్తిగా కోలుకునే వరకు ఇంటి వద్దనే ఐసోలేషన్లో ఉండాలని వైద్యులు వారికి సూచించారు. ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఇది ప్రాణాంతకం కాదని వివరించారు. ప్రజలు కూడా వివిధ వృత్తులలో ఇతర ప్రాంతాలకు, పట్టణాలకు వెళ్లి రావాల్సి ఉందని, ప్రతి ఒక్కరూ మాస్కులు, శానిటైజేషన్, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్య జాగ్రత్తలు వహించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉంటూ వారు వినియోగించే మందులు సమయానికి తీసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా ఈ సమాచారం తెలుసుకున్న చాలామంది భయ, భ్రాంతులకు గురవుతున్నారు. నిత్యం ఉపాధి నిమిత్తం, ఇతర అవసరాలకు వేరు వేరు ప్రాంతాలలో సంచరించక తప్పదని లేకపోతే జీవన విధానం దెబ్బతింటుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వైద్యులు అంత ప్రమాదకరం కాదని వైరస్ నిరోధక జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని చెప్తున్నారు.

## రెడ్ క్రాస్ కి రూ.4.15 లక్షలు విరాళం అందించిన పంచాయతి ఉద్యోగులు



ప్రభాతవార్త–ఏలూరు : జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు రెడ్ క్రాస్ సభ్యత్వాల రుసుము కింద జిల్లా పంచాయతీరాజ్ శాఖకు చెందిన 629 మంది ఉద్యోగస్తుల నుంచి సేకరించిన 4 లక్షల 15,000 వేల రూపాయల నగదును స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వె.ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి బి.బెన్నీకి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ డిపిఓ మల్లికార్జునరావును, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ టి.అన్నామని, ద్వారకాతిరుమల ఎంపీడీవో సుబ్బరాయన్, పంచాయతీ కార్యదర్శులు అసోసియేషన్ అధ్యక్షులు వి కృష్ణారావు, ప్రెసిడెంట్ పగడం నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ కె.తనూజ, సూర్యనారాయణ శ్రీనివాస, శ్రీనివాస్ చౌదరి, నాగరాజు, డిపిఓ సిబ్బంది కిషోర్, సునీత పాల్గొన్నారు.

## వేసవిల మండిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలు

### మధ్యతరగతి కుటుంబాల ఆవేదన!



పెనుగొండ ఏప్రిల్ 21 ప్రభాతవార్త: మధ్యతరగతి కుటుంబాల ఇంటి బడ్జెట్ తలకిం దులైంది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే నిత్యావసరాల కోసం నెలవారీ బడ్జెట్ రూ.15వేల నుంచి రూ.18వేలకు చేరింది గతేడాదితో పోలిస్తేతే ధరలు పెరగటమే తాజా పరిస్థితికి కారణం. అయితే ఆ స్థాయిలో ఆదాయాలు లేకపోవడంతో ప్రతి ఒక్కరిలోనూ ఆందోళన నెలకొంది. ప్రస్తుతం మార్కెట్లలో పెరుగుతున్న నిత్యావసర సరుకులు, పెట్రో, గ్యాస్ ధరలు సామాన్యుల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు నెలల కాలంలో పలు నిత్యావసర వస్తువుల ధరలతో పాటు పెట్రోలు, డీజిల్, గ్యాస్, వంట నూనెలు, విద్యుత్ ఛార్జీలు సామాన్యులపై దండెత్తుతున్నాయి. పెరుగుతున్న ధరల దాడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా నూనెల ధరలు ఆకాశనంటుతున్నాయి. కిలో సన్ఫ్లవర్ నూనె రూ.145 నుంచి రూ. 150 ఉన్న ధర ప్రస్తుతం రూ. 195 నుంచి రూ. 200 వరకు చేరింది. పామాయిల్ ధర రూ. 120 ఉండగా ప్రస్తుతం రూ.160 వరకు పలుకుతోంది. వేరుశనగ నూనె ధర రూ.180 నుంచి రూ. 230 వరకు చేరింది. ఇలా పలు నూనెల ధరలు పెరుగుతున్నాయి. ఇదే అదనుగా భావించిన పలువురు వ్యాపారులు నో స్టాక్ పేరిట అధిక ధరలకు విక్రయిస్తున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. లీటరు పెట్రోలు రూ.115.30 పైసలుండగా, డీజిల్ రూ.101 కి చేరింది. కేంద్ర, రాష్ట్ర పన్నుల మోతతో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇంధనం ధరల పెంపు అన్ని రంగాలపై పడుతోంది. రవాణా ఛార్జీలు పెరగడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలపై భారాలు తప్పడం లేదు. అదేబాటలో నిత్యావసరాలు కూరగాయలు, నిత్యావసర ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. గత నెలలో పచ్చిమిర్చి కిలో రూ.30 ఉండగా, ప్రస్తుతం రూ.45కు చేరింది. కిలో కంది పప్పు రూ.110 నుంచి రూ.130 వరకు, మినుములు రూ.100 నుంచి రూ.140, పెసరపప్పు రూ.100 నుంచి రూ.120, చక్కెర రూ.35 నుంచి రూ.45 వరకు, గోదుమలు రూ. 50 నుంచి రూ. 65 వరకు పెరిగాయి. మరో వైపు గ్యాస్ ధరలు నెలవారీగా పెంచుతుండడంతో రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలకు మళ్లీ కట్టెల పొయ్యే దిక్కయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతేడాది 14 కిలోల సిలిండర్ ధర రూ.930 నుంచి దశల వారీగా పెరుగుతూ తాజాగా రూ.1210కి చేరింది. గ్యాస్ ధర పెంపుతో నెలకు జిల్లా ప్రజలపై రూ.అరకోటి మేరకు అదనపు భారం పడుతోంది. తాజాగా విద్యుత్ ఛార్జీలు సైతం సర్ఛార్జీల పేరుతో మోత మోగుతున్నాయి. యూనిట్ ధర పెరగడంతో ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి విద్యుత్ బిల్లులు భారం అదనంగా మారింది. గృహావసరాల విద్యుత్ ఛార్జీ రూ.0.40 పైసలు నుంచి రూ. 0.50 పైసల వరకు పెరిగింది.

**పెరిగిన ఇంటి బడ్జెట్**

**బి.బాలాజీ (తాపీ మేస్త్రి) పెనుగొండ**

మా ఇంట్లో నలుగురు కుటుంబ సభ్యులు ఉంటున్నాం. పెరిగిన ధరలతో నిత్యావసర సరుకుల కొనుగోలుకు కనీసంగా రూ.8వేలు వెచ్చించక తప్పడం లేదు. టూ వీలర్, పెట్రోల్ బిల్లు నెలకు రూ.3వేల చేరింది. విద్యుత్, పాల బిల్లు కలిపి మరో రూ.3వేలు అవుతోంది. ఇంటి పన్నులు పెరగటంతో ఇంటి అద్దె పెంచేశారు. గతంలో రూ.2.500ఇప్పుడు రూ.3000వేలు చెలించాల్సి వస్తుంది. తీసుకునే వేతనం చాలక అప్పులు చేయాల్సిన పరిస్థితి. ఆరోగ్య అవసరాలకు చేతిలో చిల్లిగవ్వ ఉండట్లేదు. ధరలను నియంత్రించాలి.

**దుర్గ, గృహిణి ఇందిరా కాలనీ ( బీడు) పెనుగొండ**

పాలక ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామనే ప్రచారం విస్తతంగా చేస్తున్నాయి. మరో వైపు పన్నులు రూపంలో వసూలు చేస్తున్నాయి. ప్రతి కుటుంబంలో భార్యభర్తలు ఇద్దరూ కష్టపడినా కుటుంబ ఖర్చుల కోసం ఇబ్బందులు తప్పటం లేదు. పాలక ప్రభుత్వాలు చొరవ చూపాలి. మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని ధరణి నియంత్రణ పై దృష్టి పెట్టాలి.

## గన్ని బాగ్ ల సమస్యలేకుండా ఏర్పాట్లు చేయిస్తా : మంత్రి కారుమూరి తనయుడు

అత్తిలి – ప్రభాత వార్త :ధాన్యం కొనుగోలు విషయంలో గన్నీబ్యాగ్ ల సమస్యలేకుండా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చర్యలు తీసుకుంటారని మంత్రి తనయుడు సునీల్ కుమార్ అన్నారు .అత్తిలి మండలం పాలూరు సహకార సంఘ భవనం లోని రైతుభరోసా కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన ప్రారంభించారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశ.లో మాట్లాడుతూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరపాలనే ధ్యేయంతో ముందస్తుగా తగిన ఏర్పాట్లు మంత్రి చేసినట్లు చెప్పారు .ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో 60 వేల టన్నులు ధాన్యం కొనుగోలు చేయాలనే లక్ష్యం తో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు .మండలంలో గన్నీబ్యాగ్ల సమస్య ఉందని తెలిపారు . సంచుల సమస్యపై మంత్రి దృష్టిపెట్టాలని కోరారు .గత ఖరీఫ్ సీజన్లో 21 రోజులకే చెల్లింపులు చేసారని మంత్రిని అభినందించారు .మండలంలో



3 రైనుమిల్లులే ఉండటంవల్ల అదనపు సంచులు ఇతరప్రాంతాలనుండి తెప్పించాలని తాసిల్దార్ ఏ .వి .రామాంజనేయులు అన్నారు .రెండు మిల్లుల వారు లక్షా 30 వేలు సంచులు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు .అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు , మిల్లర్ కూనపరెడ్డి జయరాజు , వ్యవసాయాధికారి రాజేష్ తదితరులు మాట్లాడారు .సొసైటీ అధ్యక్షుడు కూనదరాజు శ్రీ హరి రాజు , సర్పంచ్ తానుకొండ దయా మణి , మద్దాల శ్రీనివాస్ , కంకటాల సతీష్ , ఆకుల చినబాబు , పండుస్వామి , రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

## కాలువ పనులను వేగవంతం చేయాలి

### రాష్ట్రప్రభుత్వ చీఫ్విప్ ముదునూరి

నరసాపురం – ప్రభాతవార్త : వేసవిలో పంటకాలువలు మురుగుకాలువ పనులు వేగవంతం చేయాలని ఇందుకు టెండర్ ప్రక్రియ త్వరత్వరగా పూర్తిచేయాలని ఆమోదం పొందిన పనులను కాలువలు కట్టిన వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదేశించారు. ఓ & ఎం గ్రాంట్లో పూర్తయిన టెండర్ పనులకు సంబందించి అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. నరసాపురం సెక్షన్లో రూ.2 కోట్లు ఖాళీపట్నం సెక్షన్లో రూ.34 లక్షలు డ్రయినేజి సెక్షన్లో రూ.116 లక్షల పనులు ఆమోదం పొందినందున వాటిని టెండర్ ప్రక్రియకు తేవాలన్నారు. వియ్యర్ ఛానల్ పనులకు రూ.24 కోట్లు శేషావతారం ఛానల్కు రూ.8 కోట్లు



మంజూరైనందున టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. నీటి పారుదల డ్రయినేజి సెక్షన్ అధికారులతో ఆయన చర్చించారు.

## మద్దతు ధరకు ధాన్యం కొనుగోలులో రైతుల సంతృప్తి ప్రధానం : జెసి లావణ్య

ప్రభాతవార్త–ఏలూరు : రబీ సీజన్ కు సంబంధించి రైతులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్య సేకరణ అమలు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గౌతమి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ సమావేశం జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ అధ్యక్షులు వెజ్జు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జెసి లావణ్య మాట్లాడుతూ రబీ సీజనకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలాగా జిల్లాలోని 136 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం రబీ సీజనకు 3.29 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం ఉత్పత్తి జరగవచ్చని తెలిపారు. ధాన్యం కొనుగోలు సేకరణకు సంబంధించి జిల్లాలో 72 ఏజెన్సీలను గుర్తించామని చెప్పారు. ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ




ధాన్యం కొనుగోలు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా నిర్దేశించిన ధాన్య సేకరణను కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలి కోరారు. ఖరీఫ్ సీజన్ కంటే రబీలో ఉత్పత్తి ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరాల మేరకు గన్ని బ్యాగ్స్ ను సిద్ధం చేయాలని తెలిపారు. దెందులూరు, ఉంగుటూరులో ధాన్యం సేకరణ జరుగుతునందున రవాణా సమస్య ఏర్పడిందని, దీనిని అధిగమించడానికి లారీలతో

8వ పేజీలో

# ప్రజలకు సేవకులం మర్చిపోవద్దు

భీమవరం, ఏప్రిల్ 21. ప్రభాతవార్త : ప్రజలకు సేవకులం అనే భావన ప్రభుత్వ సర్వీస్ లో ఉన్న ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి అన్నారు శుక్రవారం కలెక్టరేట్ లో 16 వ జాతీయ పౌర సేవలు దినోత్సవానికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల సమిష్టి కృషి చెయ్యడం ద్వారా ఓత్తిడిని అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గుర్తింపు కోసం పని చేయకూడదని, మంచి పని చేస్తే గుర్తింపు దానంతటదే వస్తుందని అయన అన్నారు. ప్రజలకు సేవలు అందించగలం అనే నమ్మకాన్ని సాకారం చెయ్యడం కోసం ఓత్తిడిని అధిగమించి ప్రజలకు పౌర సేవలు అందించడం లో సమన్వయం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. మనందరం సమిష్టిగా పనితీరు చూపడం ద్వారా జిల్లా కు మంచిపేరు వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ పౌర సేవల దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి తెలియచేశారు. నరసాపురం సబ్ కలెక్టరు ఎం. సూర్యతేజ మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వ



ఉద్యోగుల పనితీరు ప్రధాన కారణం అన్నారు. మారుతున్న , సమకాలిక పరిస్థితులు అనుగుణంగా భాద్యతలు చేపట్టాలని సబ్ కలెక్టరు కోరారు. డి.ఆర్ ఓ శ్రీమతి కె. కృష్ణవేణి మాట్లాడుతూ మన స్వాతంత్ర్య భారత దేశాన్ని పాలించుకునే హక్కు సాధించడం కోసం ఎన్నో త్యాగాలను చెయ్యడం ద్వారా, పోరాటాలు చేయడం ద్వారా మాత్రమే సాధ్యం అయిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ కృష్ణవేణి, భీమవరం ఆర్ డి ఓ దాసిరాజులు జాయింట్ కలెక్టర్ ఎస్ . రామ్ సుందర్ రెడ్డి ని, నరసాపురం సబ్ కలెక్టర్ ఎం. సూర్యతేజ లను పుష్ప గుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు, కలెక్టరేటు ఏ ఓ వై. దుర్గా కిషోర్,తాసిల్దార్ లు , కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మే 13న జాతీయ లోక్ అదాలత్



నరసాపురం ప్రభాత వార్త : మే 13న నరసాపురం కోర్టు ప్రాంగణంలో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎక్కువ కేసుల రాజీకి ప్రయత్నం చేయవలసినదిగా నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి వై. శ్రీనివాసరావు మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి. గౌరీ శంకరరావు అన్నారు. మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం న్యాయమూర్తులు జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ కేసుల పరిష్కారం నిమిత్తం సమావేశం నిర్వహించారు. సమావేశంలో న్యాయవాదులు పోలీసులు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న అంబేద్కర్ గురుకులాల విద్యాలయ ప్రవేశ పరీక్ష

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలో ప్రవేశానికి ఈ నెల 23న ప్రవేశ పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బెజవాడ రాణి ఒక ప్రకటన ద్వారా విడుదల చేశారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశానికి 23వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే ఇంటర్ ప్రవేశానికి గాను మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4:30 గంటలకు వరకు పరీక్ష జరుగుతుందన్నారు. అలాగే పరీక్షకు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆమె తెలియజేశారు. పరీక్ష కేంద్రానికి వచ్చే పిల్లలు ముందుగానే హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని రావాలని ఆమె సూచించారు, అలాగే విద్యార్థులకు ఓ ఎం ర్ షీట్లో బ్లాక్ లేదా బ్లూ పెన్ను మాత్రమే ఉపయోగించాలని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ కోవిడ్ నిబంధనలు పాటించవలనని మాస్కు ధరించవలెనని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ తప్పనిసరిగా ఆధార్ కార్డును తీసుకురావాలని తెలియజేశారు.

## ప్రతి కుటుంబానికి పథకాలు అందేలా చేయడమే జగనన్న లక్ష్యం



లింగపాలెం ప్రభాతవార్త ఏప్రిల్ 21 : జగనన్న మెగా పీపుల్ సర్వే ప్రతి కుటుంబానికి మరెన్నో పథకాలు అందేలా చెయ్యడమే మన జగనన్న లక్ష్యం గోకవరం గ్రామంలో తూర్పు ఎస్సీ కాలనీలో కన్వీనర్లు మందడపు నరసింహారావు, కన్నాటి పద్మ అలాగే గృహ సారథులు, వాలంటీర్స్ వైయస్సార్సీపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుమన జగనన్న మెగా పీపుల్ సర్వేను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో పాల్గొనేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. జగనన్న సూచించిన లక్ష్యాన్ని

## వైసిపి, టిడిపి ఉన్నంతకాలం రాష్ట్రం బాగుపడదు....

ఉండి. ఏప్రిల్21. ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసిపి, టిడిపి, ఉన్నంతకాలం ఆంధ్రప్రదేశ్ బాగుపడదని యండగండి వినియోగదారుల సంఘం కార్యదర్శి పి.వీ.ఎస్. గోపాలకృష్ణరాజు విమర్శించారు . ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు .జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రోడ్లు, ఇరిగేషన్ ,పంచాయతీరాజ్ వ్యవస్థ ,మున్సిపాలిటీ, కార్పొరేషన్ వ్యవస్థ,పాలనా వ్యవస్థ ,అన్ని రంగాల వ్యవస్థలను సర్వ నాశనం చేసిన వ్యక్తి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు ..రాష్ట్రాన్ని ,రాష్ట్ర ప్రజలను ,నాశనం చేయడమే కాకుండా రూ పది లక్షల కోట్లు అప్పులు చేసి దేశంలోనే రాష్ట్రాన్ని అధోగత పాలు చేశాడని విమర్శించారు .అప్పుల పాలైన రాష్ట్రంలో ప్రజలకు, విద్యార్థులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక విలవిల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .టిడిపి దోచుకోవడం దాచుకోవడం తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని అందుకే ప్రజలు టిడిపికి తగిన గుణపాఠం చెప్పారని ఎద్దేవ చేశారు .రాష్ట్రంలో టిడిపి వైసిపి ఉన్నంతకాలం రాష్ట్రం బాగుపడదని అనటంలో ఎటువంటి అతిశక్తి లేదని తెలిపారు

## వేలపాల లేని విద్యుత్ కోతలు

ఉండి. ఏప్రిల్21. ప్రభాతవార్త : వేలాపాల లేని విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎప్పుడు కరెంటు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి మండలంలో నెలకొంది .తరచూ విద్యుత్ కోతలు కారణంగా ఒకపక్క చిల్లర వర్తకులు ,మరోపక్క ప్రజలు కుటీర పరిశ్రమల వారు తీవ్ర నష్టాలను చవి చూస్తున్నారు. రోజులో నాలుగైదు సార్లు విద్యుత్ కోతలు కారణంగా ఆయా వర్గాల ప్రజలు దిక్కుతో చనిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు .మరోపక్క ఉక్క పోత ,వడగల్పులకు ప్రజలు ఇళ్లల్లో ఉండలేక చెరువుగట్టులను, కాలువ గట్లను చల్లటి గాలి కోసం ఆశ్రయిస్తున్నారు. విద్యుత్ కోతల కారణంగా చంటి పిల్లలు, బాలింతలు ,రాత్రివేళ ఫ్యాన్లు తిరగక నాన్నఅవస్థలు పడుతున్నారు .బాలింతలు చంటి పిల్లలకు విసనకర్రలతోగాలి విసర లేక కుటుంబ సభ్యులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు .కరెంటు ఎప్పుడు వస్తుందో బాబు అంటూ వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు .గోరుచుట్టుపై రోకలి పోటుగా రాత్రి వేళల్లో దోమలు విపరీతంగా కుట్టడంతో తెల్లారేసరికి నీరసంతో బలహీన పడిపోతున్నారు .విద్యుత్ శాఖ అధికారులు వేలాపాలలేని విద్యుత్ కోతలను నిరోధించి,ప్రజలు వినియోగదారులు ,చిన్న పరిశ్రమలు, పాన్ షాప్లు ,చిల్లర వర్తకులను దృష్టిలో పెట్టుకుని నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, అభ్యుదయవాదులు, ప్రజలు ,చిల్లర వర్తకులు,పాన్ షాప్ యజమానులు, చిన్న పరిశ్రమల యజమానులు,కోరుకుంటున్నారు .

## మే 14 న ఎన్టీఆర్ శతజయంతోత్సవ జిల్లా మహాసభ

భీమవరం ఏప్రిల్ 21 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ నర్సాపురం పార్లమెంట్ సమన్వయ కమిటీ సమావేశం భీమవరంలోని టిడిపి జిల్లా కార్యాలయం నందు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు రాష్ట్ర కమిటీ నాయకులు జిల్లా అనుబంధ సంస్థల అధ్యక్షులతో పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశం అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. ముందుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళ్ళం పాదయాత్ర దిగ్విజయంగా 1000 కిలో మీటర్లు పూర్తిచేసి ముందుకు వెళుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి జిల్లా మహాసభ నిర్వహణ గురించి టిడిపి అధినేత చంద్రబాబు జిల్లా పర్యటన గురించి ఇతర ముఖ్యాంశాలపై ఈరోజు జరిగిన సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రివర్యులు అచంట నియోజకవర్గ ఇన్చార్జి పీతాని సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి ముగింపు ఉత్సవాల్లో భాగంగా మే 14వ తేదీన ఉండి నియోజకవర్గంలో సుమారు10వేల మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో జిల్లా మినీ మహానాడు తరహాలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ మహాసభను నిర్వహించనున్నామని తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి పాలకొల్లు శాసనసభ్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ జగన్ తన సొంత బాబాయి వివేకహత్య కేసును నీరుగారిస్తున్నారని హత్య గావించిన తన వారిని కాపాడుకోవడంకోసం అధికార దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ శతజయంతి ముగింపు ఉత్సవాల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో 100 శత జయంతి ఉత్సవ మహాసభలు నిర్వహించనున్నామని అందులో



భాగంగా ఉండి నియోజకవర్గంలో జిల్లా శతజయంతి ఉత్సవమహాసభను మే 14న నిర్వహించనున్నామని తెలిపారు. మాజీ మంత్రివర్యులు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పీతల సుజాత మాట్లాడుతూ నారా లోకేష్ 1000 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేసినందున ఆనందాన్ని వ్యక్తం చేస్తూ లోకేష్ పాదయాత్రకు వస్తున్న విశేష ప్రజాస్పందనకు వైసిపిలో గుబులు పుట్టిందని దళితులపట్ల లోకేష్ అనని మాటలను వక్రీకరించి దళిత వర్గాలను దూరం చేయాలనుకోవడం అవివేకమన్నారు. తణుకు మాజీ శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు కౌలు రైతులకు ధాన్యం ధరలు చెల్లించలేని జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్రావు తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వలవల మల్లికార్జునరావు (బాబ్జి) రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ రాష్ట్ర కార్యదర్శిలు పిచ్చేటి బాబు కోళ్ల నాగేశ్వరరావు వెంద్రా శ్రీనివాస్ పొత్తూరి వెంకటేశ్వరరాజు పోతుల అన్నవరం జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు మద్దిపాటి ధర్మేంద్ర జిల్లా రైతు అధ్యక్షుడు పాతూరి రామప్రసాదచౌదరి జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు డాక్టర్ సిరినీడి రాజ్యలక్ష్మి టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమాని హేమంత్ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు కర్నేన గౌరునాయుడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్క సాయిబాబు ఎస్.టి సెల్ జిల్లా అధ్యక్షుడు శాల మల్లేశ్వరరావు జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు తేతలి సాయి జిల్లా టీచర్స్ అధ్యక్షుడు పాల నాగవరప్రసాదరావు జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉప్పులూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారం



కామవరపుకోట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: కామవరపుకోట పంచాయతీ పరిధిలో గల కొత్తూరు గంగానమ్మ గుడి వద్ద ప్రజలు ఎంతోకాలంగా మంచినీటి సమస్య పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతూ వుండేవారు. స్థానిక సమస్యను పంచాయతీ సర్పంచ్ కర్రిపోతు అనూష భాగ్యరాజ్ దృష్టికి శుక్రవారం తీసుకు వెళ్ళగా సర్పంచ్ అనూష అప్పటికప్పుడు కొత్త పైపులైను నిర్మాణం చేపట్టి మంచినీటి సమస్యను పరిష్కరించారు. ఎంతో కాలంగా ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ అనూష భాగ్యరాజ్ కు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనూష మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకుని మేజర్ పంచాయతీ అయిన కామవరపుకోటలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెంబర్ ప్రశాంతి, భోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపేది తెలుగుదేశం పార్టీయే



గోపాలపురం ఏప్రిల్ 21, (ప్రభాతవార్త) : పేదప్రజల కోసమే తెలుగుదేశం పార్టీ పుట్టిందని పేదలెవ్వరు కూడా ఆకలిగా ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే గోపాలపురంలో నిరంతరాయంగా అన్న కాంటీన్ నడుపుతున్నామని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు అలపాటి దుర్గాభవాని కుమార్తె యువ క్రికెటర్ కృష్ణస్పందన పుట్టినరోజు సందర్భంగా దుర్గాభవాని ఈ వారం అన్నా కాంటీనులో పేదలకు భోజనాలు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన పేదలకు వెంకటరాజు పాల్గొని పేదలందరికీ వడ్డన చేశారు. వెంకట్రాజు మాట్లాడుతూ.. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రతిచోట అన్న కాంటీనులు విస్తృతపరచి పేదల కడుపు నింపుతామని హామీ ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఈ అన్న కాంటీన్ను నడపటం ఎంతో అభినందనీయమని వెంకట్రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జ్యేష్ఠ శ్రీధర్, వడ్లమూడి రమేష్, కాకర్ల రామతులసి, అలపాటి దుర్గాభవని, జ్యేష్ఠ శ్రీనివాసరావు, మద్దిపాటి రమేష్, జ్యేష్ఠ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దొండపూడి, హుకుంపేట, చిట్యాల గ్రామాలలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లను వెంకట్రాజు అందజేశారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



గోపాలపురం ఏప్రిల్ 21, (ప్రభాతవార్త) : రైతులు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు త్వరితగతిన మొక్కజోన్న, వరి వంటి ధాన్యాలను కొనుగోలు చెయ్యాలని పీసీసీ కార్యదర్శి జ్యేష్ఠ సతీష్ బాబు డిమాండ్ చేసారు. ఈ మేరకు పార్టీ మండలాధ్యక్షులు మట్టపర్తి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో అగ్రికల్చర్ ఆఫీస్ నందు ఏవో బి.రాజారావుకు వినతిపత్రం అందజేశారు. గత వరిసాగులో వరికి రూ.15 వందల ధర ఇచ్చిన ప్రభుత్వం చివరకు రూ.11 వందలు తగ్గించినప్పటికీ పూర్తి స్థాయిలో రైతుల వద్ద నుంచి దాన్యం కొనుగోలు చెయ్యలేకపోయారన్నారు. ఇక మీదట అటువంటి పొరపాట్లు జరగకుండా రైతులకు న్యాయం చెయ్యాలని కోరారు. మొక్కజోన్నకు కూడా తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ కనీసం గిట్టుబాటు ధర లేకుండ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, రైతులను విస్మరిస్తున్న ప్రభుత్వాలకు మనుగడ ఉండదని సతీష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గన్నిన రామారాయుడు, పిట్టా రామారావు, కౌలూరి రత్నరాజు, సుంకర సత్యనారాయణ, బాబాజీరావు తదితరలు పాల్గొన్నారు.


## ఫిషరీస్ లోను ఆగిపోయింది - దయుంచి ఇప్పించండి



కొయ్యలగూడెం, ఏప్రిల్-21, ప్రభాతవార్త: ఫిషరీస్ శాఖ ద్వారా తమకు మంజూరైన లోను ఆగిపోయిందని అంటున్నారని, దయచేసి ఆలోను తిరిగి ఇప్పించి తమకు, ప్రజలకు మేలు కలిగేలా చర్యలు చేపట్టాలని మండల కేంద్రం కొయ్యలగూడెంకు చెందిన చేపల వ్యాపారస్తులు స్థానిక సర్పంచ్ కు శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చేపల వ్యాపారస్తులు మాట్లాడుతూ ఫిషరీస్ సంస్థ ద్వారా తమకు బ్యాంకు లోను మంజూరు అయ్యిందని తెలిపారు. మరల ఆ లోన్ ఆగిపోయిందని అంటున్నారని, ఈ లోను తమకు వచ్చేలా కృషిచేసి పంచాయతీ స్థలంలో మూడు షాపులు నిర్మించి తమకు ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా కృషి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో పాండ్రింకి పార్వతి, జానా సీతమ్మ, పాంటరింగి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.


## రానున్న ఎన్నికల్లో జగన్ కు 17 సీట్లు వస్తే గొప్పే!

### సామాజిక వేత్త తామాడ



పెనుమంట్ర, ఏప్రిల్-21, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిపై అందరూ మోహము మొత్తిందని సామాజికవేత్త తామడ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తామాడ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని ఉద్దేశించి మాట్లాడుతూ స్వయంకృతాపరాధమును మించిన అపరాధము మరొకటి ఉండదని అన్నారు. రానున్న ఎన్నికల్లో 175 దు కాదు కదా 17 సీట్లు గెలిస్తే గొప్ప మాటే అని ఎద్దేవ చేశారు. నువ్వే మానమ్మకము అని గోడలకు స్టికర్స్ పెట్టేస్తే అందరూ నమ్మేస్తారా? మనసులో నుంచి ఏదైనా రావాలి అని అన్నారు. ప్రజావేదిక కూల గొట్టడముతోనే పతనము ఆరంభమయ్యిందని అన్నారు. ఏముఖ్యమంత్రి పరిపాలనా విషయములలో ఇంత లోతు గా జోక్యము చేసికోలేదని అన్నారు. అసలు వారి దృష్టికే పాలనా విషయములు వెళ్లేవి కాదని అధికారులే చూసేవారని అప్పటి ముఖ్యమంత్రులు చట్టము తన పని తాను చేసికొంటుందని అనవసర జోక్యము చేసికొనే వారే కాదని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతీ విషయములోను ముఖ్యమంత్రి ప్రత్యక్ష జోక్యమే. ముఖ్యమంత్రి చెబితేనే రాష్ట్ర యంత్రాంగము పనిజేస్తోందని అన్నారు. లేకపోతే యంత్రాంగం పనిచెయ్యదని అన్నారు.

## పద్మావతి వెంకటేశ్వరుని సన్నిధిలో చినబాబు



భీమవరం ఏప్రిల్ 21 ప్రభాతవార్త : స్థానిక హౌసింగ్ బోర్డులో ఉన్నటువంటి శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి వారి 12వ వార్షికోత్సవాల సందర్భంగా జనసేన నాయకులతో జనసేన జిల్లా అధ్యక్షులు, నియోజవర్గ ఇంఛార్జి గోవిందరావుహౌసింగ్ఆ బోర్డులోని శ్రీ పద్మావతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు చినబాబును సత్కరించింది స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ సుంకర రవి, మాజీ కౌన్సిలర్ మాగపు ప్రసాద్, పంతం ప్రసాద్, రామాయణం శ్రీనివాస్, తిరుమల కృష్ణ,రామ్ ప్రసాద్, అప్పారావు ,ఆకుల శ్రీను, ఉండవల్లి శ్రీనివాస్, పాలకోడేటి కార్తిక్ కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు గారు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్...



భీమవరం ఏప్రిల్ 21 ప్రభాతవార్త : బుధవారం మార్కెట్లో శ్రీ అన్నపూర్ణమ్మ అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ చలివేంద్ర కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం భగవత్ సేవతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శరత్, చలపాక కృష్ణ భవాని, స్వాతి, ఏఎం సి చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, ఎంఇ త్రినాధరావు , రాష్ట్రగౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, రామాయణం సత్యనారాయణ, మల్లుల శ్రీనివాసరావు, మానే కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెంలో అభివృద్ధి కరువైంది - చిర్రి బాలరాజు



కొయ్యలగూడెం ఏప్రిల్ -21 ప్రభాతవార్త: ఏజెన్సీకి ముఖద్వారమైన కొయ్యలగూడెంలో అభివృద్ధి కరువైందని జనసేన పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బాలరాజు విమర్శించారు. శుక్రవారం ఆయన కొయ్యలగూడెం పట్టణం లో 71 వ రోజు మండల అధ్యక్షులు తోట రవి ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలరాజు ప్రతి ఇంటికి ప్రతి షాప్ కి వెళ్లి అందర్నీ పలకరించుకుంటూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ కొయ్యలగూడెం పట్టణం ఏజెన్సీ కి ముఖాద్వారం లాంటిది. అలాంటి పట్టణం లో నేడు అభివృద్ధి అనేదే కరువైయ్యింది, కనీసం డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గలేదు, ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం బాలరాజు 20 సంవత్సరాలు ఈ పదవి లో ఉన్నారు, కానీ ఎప్పటినుంచో అడుగుతున్నా డిగ్రీ కళాశాల మన అందరికి చిరకాలస్వప్నం గా మిగిలిపోయిందని అన్నారు. అగ్నిమాపక కేంద్రం కూడా అందని ద్రాక్షలా మారిపోయిందని విమర్శించారు. పోలీస్ స్టేషన్ వద్ద కాంప్లెక్స్ కట్టి ఇస్తామని ఎలక్షన్స్ సమయం లో చెప్పి ఇప్పటి వరకు వాటి ప్రస్తావన తీసుకురాలేదని అన్నారు. సుమారు 30 పడకల ఆసుపత్రిని నేడు16 పడకల ఆసుపత్రి మార్చడం ఎంతవరకు న్యాయం అని చిర్రి బాలరాజు ప్రశ్నించారు. ఇదేనా అభివృద్ధి అంటే? ఇదా పాలన అంటే? ఏం చేసారని మా నమ్మకం నువ్వే జగన్ అని అనుకోవాలి? ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు పాదం కృష్ణ, పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీను,ఉపాధ్యక్షులు మధు, కన్నయ్య, రామకృష్ణ, వీరయ్య, బొలిశెట్టి శ్రీనివాస్, బొలిశెట్టి సూరిబాబు, జగ్గా రాజు, అప్పలరాజు, నక్క రాము, జనసైనికులు పాల్గొన్నారు.

## ముస్లీంలకు వికాస్ విద్యాసంస్థల ఇఫ్తారు విందు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఇస్లాంలోని మహ్మద్ ప్రవక్త బోధించిన క్రమశిక్షణ సేవా, దాతృత్వం వంటి విషయాలు నేటికీ అందరికీ ఆచరణీయమని వికాస్ విద్యాసంస్థల అధినేత వి.జగన్ అన్నారు. జంగారెడ్డిగూడెం వికాస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు శుక్రవారం పెద్ద ఎత్తున ఇఫ్తారు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిలాల్ మసీదు వద్ద జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి జగన్ ప్రసంగించారు. పట్టణంలో ఏ మంచి కార్యక్రమానికి అయినా రాబోయే కాలంలో వికాస్ విద్యాసంస్థలు ముందు ఉంటాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం సోదరులకు ఇఫ్తారు విందు ఇవ్వడం సంతోషదాయకంగా ఉందన్నారు. ముందుగా ముస్లీం సోదరులకు ఈద్ ముబారక్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థలు కరస్పాండెంట్ సౌజన్యలక్ష్మి, కె.సత్యం, నేలటూరి మోహన్, ప్రిన్సిపల్ కిషోర్, ఏజీఎం కె.సురేష్ ధనరాజు, చిట్టిబాబు, బిలాల్ మసీదు కమిటి ప్రెసిడెంట్ షేక్ జిలానీ, ఎస్కె.రబ్బానీ, మదాని, ఉమర్ ఆలీ, ఖాదర్ తదితర ముస్లీం పెద్దలు, విద్యావికాస్ సిబ్బంది పాల్గొన్నారు. ఇఫ్తారు విందులో 300 మందికి పైగా ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు హెల్మెట్లు ధరించాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఏలూరు ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి, జంగారెడ్డిగూడెం ఇన్ఛార్జ్ డీఎస్పీ కేవీ.సత్యనారాయణ ఆదేశాల మేరకు శుక్రవారం జంగారెడ్డిగూడెం సీఐ బాలసురేష్బాబు, ట్రాఫిక్ ఎస్సై పి.రామకృష్ణ వారి సిబ్బందితో కలిసి రహదారి ప్రమాదాల నివారణకు ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ధారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బాలసురేష్బాబు మాట్లాడుతూ రహదారి ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ఎక్కువ ప్రాణనష్టం, శారీరకంగా నష్టాలు జరుగుతున్నాయన్నారు. జంగారెడ్డిగూడెం రహదారులపై రహదారి ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ను గుర్తించడం జరిగిందన్నారు. హైవేల నుంచి క్రాస్ రోడ్డు వరకు ప్రజల అవగాహన కోసం రబ్బర్ పెయింటింగ్లను వేయించామని, నిత్యం హైవేలపై వాహనదారులకు ఫేస్ వాష్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనివల్ల రహదారి ప్రమాదాలను తగ్గించగలుగుతున్నామన్నారు. ద్విచక్రవాహనదారులు ప్రతీ ఒక్కరూ హెల్మెట్లు ధరించాలన్నారు. అనంతరం పలువురు ద్విచక్రవాహనదారులతో హెల్మెట్లు కొనుగోలు చేయించి జరిమానాలు విధించకుండా చర్యలు చేపట్టామని సీఐ బాలసురేష్ బాబు తెలిపారు.

## అగ్నిప్రమాద బాధితురాలికి ఆర్థిక సాయం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో నారా లోకేష్ సేవా సమితి నిర్వాహకులు ఆకుమర్తి రామారావు శుక్రవారం చింతలపూడి మండలం ప్రగడవరానికి చెందిన తమ్మిశెట్టి సరోజినికి సేవా సమితి తరుపన రూ.10వేలు నగదు, 25 కిలోల బియ్యం, దుస్తులు అందజేశారు. తమ్మిశెట్టి సరోజిని ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. మాజీ ఎం.పీ మాగంటి బాబు దుస్తులు, వంట సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూటి చంద్రశేఖర్రెడ్డి, కనమతరెడ్డి రాజారెడ్డి, కొనకళ్ళ రాజు, కొప్పిదల నాగరాజు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## టెక్కినవారిగూడెంలో ఇళ్ళస్థలాలు పంపిణీ



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : గత ప్రభుత్వాల్లో టెక్కినవారిగూడెంలోని పేదలకు ఇళ్ళస్థలాలు ఇవ్వలేదని, జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 61మందికి ఇళ్ళస్థల పట్టాలు అందజేస్తున్నామని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా తెలిపారు. మండలంలోని టెక్కినవారిగూడెంలో శుక్రవారం 61మంది మహిళలకు లాటరీ పద్దతిలో ఒక్కొక్కరికీ సెంటున్నర చొప్పున ఇళ్ళస్థలాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గురజాల ధర్మావతి, తహసీల్దార్ స్లీవ జోజి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, ఎమ్పీటీసీ తానిగడప నిర్మలకుమారి, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారధి, వైసీపీ నాయకులు వందనపు వెంకటేశ్వరరావు, మల్నీడి బాబి, ఉప సర్పంచ్ గాది రామాంజనేయులు, వార్డు మెంబర్లు దాకారపు పండు, ముమ్మడి దుర్గారావు, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మున్సిపల్ వర్కర్స్ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఏఐటీయుసీ, సీఐటీయు సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్కు వినతి పత్రం అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి రమణరాజు, సీపీఎం పట్టణ కన్వీనర్ పి.సూర్యారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ల నాయకులు కొత్తూరి నాగేశ్వరరావు, విఘ్నేష్, బాలరాజు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## కోమర్రులో ఉచిత కంటి వైద్య శిబిరం



అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్నిగ్రామ సర్పంచ్ కేసవరపు శైలజ ప్రారంభించారు. కంప్యూటర్ పరీక్షలను ఎంపిటిసి వడ్డీ సీతామహాలక్ష్మీ ప్రారంభించారు .శిబిరంలో 126 మందిని పరీక్షించారు .40 మందికి కళ్ళ జోళ్ళు 27 మందికి ఐ ఓ ఎల్ ఆపరేషన్స్ అవసరమని పాలకొల్లు ఆర్ ఆర్ లయన్స్ కంటి ఆసుపత్రి వారు గుర్తించినట్లు క్లబ్ అధ్యక్షుడు పట్నాల బాబు తెలిపారు .వైస్ గవర్నర్ కాకరాల వేణుబాబు ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన శిబిరంలో వర్ధినీడి వెంకట శివ , ఉలుసు భాస్కరరావు , వేమన సోమేశ్వరరావు , యాతం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## వేల్పూరు లో రంజాన్ కానుకలు పంపిణి



.తణుకు – ప్రభాత వార్త :రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తనయులు కారుమూరి సునీల్ కుమార్ చేతుల మీదుగా పవిత్ర రంజాన్ పర్వదినం రంజాన్ తోఫాను తణుకు మండలం వేల్పూరు గ్రామంలో మసీదు వద్ద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తణుకు మండలం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట ప్రసాద్, గ్రామ సొసైటీ అధ్యక్షులు పెనుమర్తి వెంకట్రామన్న గ్రామ యం పి టి సి లు, పంచాయతీ సభ్యులు, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.


## రేలంగిలో రంజాన్ కానుకలు పంపిణి

.ఇరగవరం – ప్రభాత వార్త :రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సొంత నిధులతో సమకూర్చిన రంజాన్ కానుకలను మంత్రి తనయుడు సునీల్ కుమార్ రేలంగి గ్రామం లో ముస్లిం సోదరులకు అందచేశారు .గ్రామ సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం , ఎంపిటిసి మెట్ల కిరణ్మయి , వైసీపీ నాయకులు మెట్ల డాడీ పులుపు సునీల్ కుమార్ , యర్రంశెట్టి త్రిమూర్తులు , వడ్డి మార్కండేయులు పెద్దిరాజు తాతపూడి బోసు తదితరులు పాల్గొన్నారు .

## తణుకు లో చలివేంద్రాలు ప్రారంభం

.తణుకు – ప్రభాత వార్త :తణుకు పట్టణంలో గల మున్సిపల్ ఆఫీసు వద్ద, కోర్టు ప్రాంగణంలో చలివేంద్రాలను రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాలు శాఖలి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుతనయులు కారుమూరి సునీల్ కుమార్ ప్రారంభించారు. పట్టణ వైసీపీ అధ్యక్షుడు మంగెన సూర్య చిట్టూరి సుబ్బారావు , మెహర్ అన్సారీ , పోట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు .

## ఈ నెల 23న అంబేద్కర్ గురుకులాల విద్యాలయ ప్రవేశ పరీక్ష



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలో ప్రవేశానికి ఈ నెల 23న ప్రవేశ పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బెజవాడ రాణి ఒక ప్రకటన ద్వారా విడుదల చేశారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశానికి 23వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే ఇంటర్ ప్రవేశానికి గాను మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4:30 గంటలకు వరకు పరీక్ష జరుగుతుందన్నారు. అలాగే పరీక్షకు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆమె తెలియజేశారు. పరీక్ష కేంద్రానికి వచ్చే పిల్లలు ముందుగానే హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని రావాలని ఆమె సూచించారు, అలాగే విద్యార్థులకు ఓ ఎం ర్ షీట్లో బ్లాక్ లేదా బ్లూ పెన్ను మాత్రమే ఉపయోగించాలని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ కోవిడ్ నిబంధనలు పాటించవలనని మాస్కు ధరించవలెనని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ తప్పనిసరిగా ఆధార్ కార్డును తీసుకురావాలని తెలియజేశారు.

## తణుకు లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

తణుకు – ప్రభాత వార్త :తణుకు 17 ,18, 19వ వార్డులలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం. తెలుగుదేశం పార్టీ తణుకు న మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు పట్టణం 17, 18,19వ వార్డులలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నరసాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ మాట్లాడుతూ తణుకు మున్సిపాలిటీకి సంబంధించి పారిశుద్ధం అనేది లేదని అన్నారు. మహిళలు చెత్తకు పన్ను వేస్తున్నారు కానీ ఎక్కడా చెత్తను శుభ్రం చేయట్లేదని అన్నారు. వార్డులో డ్రైనేజీలు కూడా క్లీనింగ్ చేయలేనటువంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షులు చిట్టూరి సత్యనారాయణ, 17వ వార్డు కార్యదర్శి ఆకుల వెంకటేష్, 18వ వార్డు మాజీ కౌన్సిలర్ సప్పా వీర రాఘవులు, 18వ వార్డు షేక్ సుర సాహెబ్, టౌన్ మహిళా సెక్రటరీ కొండెంపూడి అనిత, 19వ వార్డు ఇంచార్జ్ దులం విక్రమ్, జిల్లా మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి దులం చిట్టిపాప, తణుకు పట్టణ కార్యదర్శి ఒమ్మి రాంబాబు, రాష్ట్ర మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాకిలేటి సత్యవాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు కుపల్ల ఇందిరాదేవి , జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి తణుకు రేవతి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాతపూడి మారుతి రావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాసు, రైతు సంఘం అధ్యక్షులు నల్ల భాస్కరరావు, ఎక్స్ కౌన్సిలర్ గుమ్మల్ల హనుమంతు , గంటి రామకృష్ణ, నక్క ఈశ్వరప్రసాద్ హొపాల్గొన్నారు.

## ఎర్ర కాలువ జలాశయం నుంచి మట్టి తరలింపు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం కొంగువారిగూడెం శ్రీకరాటం కృష్ణమూర్తి ఎర్ర కాలువ జలాశయం నుంచి రాత్రింబవళ్ళు యథేచ్ఛగా మట్టి తోలకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మట్టి మాఫియా రెచ్చిపోతుందని, పర్మిషన్లు ఉన్నాయని టిప్పర్లతో తోలకాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉంది. ఇక్కడ ఆర్డీవో, తహసీల్దార్, డీఎస్పీ, సీఐ, ఎస్సై, ట్రాఫిక్ ఎస్సైలతో పాటు ఇరిగేషన్ అధికారులు ఉన్నా ఈ అక్రమ తోలకాలను నిరోధించలేకపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వేగవరం, తాడువాయి, చక్రదేవరపల్లి



గ్రామాల పరిధి నుంచి నిత్యం వందలాది ట్రక్కులతో మట్టి అక్రమంగా తవ్వేస్తున్నారని అధికారులకు చెప్పినా ప్రయోజనం కలగడం లేదని, దీనిపై జిల్లా కలెక్టర్, ఎస్పీ తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జంగారెడ్డిగూడెంకు టౌన్ పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంకు టౌన్ పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనితకు వైసీపీ నాయకుడు బుద్దాల సత్యనారాయణ, భల్లే అప్పారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కొవ్వూరు క్యాంపు కార్యాలయంలో మంత్రి వనితను కలిసి వినతి పత్రం అందజేశారు. లేదంటే ప్రస్తుతం ఉన్న జంగారెడ్డిగూడెం స్టేషన్‌ను టౌన్ స్టేషన్‌గా కొనసాగించాలని, గ్రామీణ ప్రాంతానికి కొత్త స్టేషన్ మంజూరు చేయాలన్నారు. అలా కాని పక్షంలో ప్రస్తుతం ఉన్న లక్కవరం పోలీస్ స్టేషన్‌ను జంగారెడ్డిగూడెం రూరల్ స్టేషన్‌గా కొనసాగించాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని సత్యనారాయణ, అప్పారావు తెలిపారు.

## కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సాత్వికకు సాయం

నరసాపురం – ప్రభాతవార్త : కొవ్వలి ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్‌రావు నాయుడు అనారోగ్యంతో బాధపడుతున్న మొగల్తూరుకు చెందిన తివారి సాత్వికశ్రీకి రూ.50 వేలు ఆర్థిక సహకారం అందించారు. ప్రతి ఒక్కరు సేవాభావం కలిగివుండాలని అప్పుడే తోటివారిని ఆదుకోగలగుతామన్నారు. తన ఆర్జనలో కొంతమందిని సాయం పేరుతో ఆదుకోవడం తనకెంతో సంతృప్తినిస్తోందని సాత్వికశ్రీకి కంటి శస్త్ర చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఎల్.వి. ఆసుపత్రిలో మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం తనవంతుగా సాయం చేయడం జరుగుతోందన్నారు. ఫౌండేషన్ ద్వారా రామ్మోహన్ ఇటీవల



అనేక సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చారు.

## గీత దాటిన భవనాలకు - ఆక్యుఫెన్సి సర్టిఫికెట్ ఇవ్వలేం

తణుకు – ప్రభాతవార్త : ఆక్యుఫెన్సి సర్టిఫికెట్ లేకుండా బహుళ అంతస్థుల భవనాలు నిబంధనలు పాటించకుండా నిర్మిస్తే వాటికి తగిన జరిమానా చెల్లింక తప్పదని అలాంటివాటికి ఆక్యుఫెన్సి సర్టిఫికెట్ మంజూరుకాదని మున్సిపల్ కమీషన్ కె.టి. సుధాకర్ తెలిపారు. వేల్పూరు రోడ్డు, సొసైటీ రోడ్డు, సజ్జాపురం తదితర ప్రాంతాల్లో భవనాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనలకు అనుగుణంగా భవనాలు నిర్మించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ ప్రణాళికాధికారులు ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ ఎలైన్‌మెంట్ కాని భవనాలకు ఆక్యుఫెన్సి అనుమతులు రావన్నారు. వై. హేమలత తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధరకు ధాన్యం కొనుగోలులో రైతుల సంతృప్తి ప్రధానం : జెసి లావణ్య

పాటు టాక్టర్లకు అనుమతివ్వాలని కోరారు. కైకలూరుకు చెందిన రెండు మండలాల్లో ఖరీఫ్ కు సంబంధించి కుప్పల మీద ఉన్న ధాన్యం కొనుగోలు చేపట్టాలని కమిటిసభ్యులు కోరడం జరిగింది. వ్యవసాయ శాఖ సలహా మండలి అధ్యక్షులు వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులకు కనీసం మద్దతు ధర అందించుతోపాటు మధ్యవర్తులు దళారులు ప్రమేయం లేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి, సరఫరాల సంస్థ, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, లీగల్ మెట్రాలజీ, రవాణా, తదితర శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమావేశంలో చర్చించారు. గన్ని బ్యాగులు అవసరాల మేరకు ఏర్పాటు చేస్తామని, కైకలూరుకు సంబంధించిన ఖరీఫ్ పంట ధాన్యం కొనుగోలు కు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా జవాబుదారితనంతో ఆన్లైన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు జేసీ తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కే.మంజు భార్గవి, జిల్లా వ్యవసాయ శాఖ జెడి రామకృష్ణ, ఎస్సీ ఇరిగేషన్ కే శ్రీనివాసరావు, మార్కెటింగ్ డిఎం ప్రసాద్ గుప్తా, ఏలూరు ఆర్డీవో పెంచల కిషోర్, ఏపిఎంపిపి డి.రవి కుమార్, సేరి కల్చర్ డిడి డి.వాణి, సలహా మండల సభ్యులు నూజివీడు రవీంద్ర రెడ్డి, కైకలూరు కోటేశ్వరరావు మిల్లర్స్ అసోసియేషన్ ఏ.సతీష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో దుండగుల కాల్పుల్లో ఏలూరు వాసి మృతి

కాల్పుల్లో సాయిష్ అక్కడికక్కడే కుప్ప కూలిపోయి ప్రాణాలు కోల్పోయాడు. కాగా అనుమానితుడి ఫోటోలను కొలంబస్ పోలీసులు విడుదల చేయగా ఈ ఏడాది కొలంబస్‌లో ఇది 50వ హత్య గా పేర్కొన్నారు.

**-శోక సంద్రంలో సాయి కుటుంబ సభ్యులు :-**

ఏలూరు నగరంలోని అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన వీర సాయిష్ కుటుంబ సభ్యుల కోరిక మేరకు అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్ళాడు అదే సమయంలో పార్ట్ టైం ఉద్యోగం కింద గ్యాస్ కంపెనీలో పనిచేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుని తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయాడని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. 24 ఏళ్ళ సాయిష్ మరో రెండు వారాల్లో ఉద్యోగం మానేయాలనుకున్నాడు. కానీ, ఇంతలోనే ఈ అనుకోని ఘటన జరగడం అతని కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది. మధ్యతరగతి కుటుంబానికి చెందిన సాయిష్ కొలంబస్‌లో మాస్టర్స్ చేస్తున్నాడు. 2021 నవంబరులో ఎమ్మెస్ చేసేందుకు సాయేశ్ అమెరికాకు వెళ్లాడు. అప్పటి నుంచి క్లీవ్లాండ్ యూనివర్సిటీలో చదువుకుంటూ అక్కడే ఉంటున్నాడు. సాయేశ్ మృతిపై అతడి కుటుంబ సభ్యులకు అధికారులు సమాచారం అందించారు. ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్ గా పని చేస్తూ రెండేళ్ల క్రితం సాయేశ్ తండ్రి మృతి చెందారు. తండ్రి కోరిక మేరకు బ్యాంకు లోన్ తీసుకుని ఎమ్మెస్ కోసం సాయేశ్ అమెరికా వెళ్లారు. రెండు నెలల్లో చదువు పూర్తి కానుండటంతో ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. ప్రస్తుతం పార్ట్ టైం ఉద్యోగిగా గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్లో పనిచేస్తున్నాడు. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్న కొడుకు మృతి చెందడంతో తల్లి జయశ్రీ జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రభుత్వం సహకరించి సాయేశ్ మృతదేహాన్ని త్వరితగతిన తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అమెరికాలో దుండగుల కాల్పుల్లో సాయేష్ మృతి చెందడం బాధాకరం : బడేటి పరామర్శ

ప్రభాతవార్త-ఏలూరు : అమెరికాలోని ఒహయోలో దుండగులు జరిపిన కాల్పుల్లో ఏలూరు నగరంలోని అశోక్ నగర్ కు చెందిన వీరా సాయేశ్ మృతి చెందడం బాధాకరమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బడేటి చంటి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వీరా సాయేశ్ మృతి చెందిన సంఘటన వివరాలు తెలుసుకున్న వెంటనే బడేటి చంటి అశోక్ నగర్ లోని అతడి ఇంటికి వెళ్లి వీరా సాయేశ్ మాతృమూర్తి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుమారుని మృతితో తీవ్ర మనస్థాపానికి గురై కన్నీరు మున్నీరు అవుతున్న వీరా సాయేశ్ మాతృమూర్తిని ఓదార్చారు. ఉన్నత చదువులు కోసం అమెరికా వెళ్లిన వీరా సాయేశ్ గ్యాస్ స్టేషన్లో పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్నాడని, అన్యం పుణ్యం తెలియని అతనిపై



దుండగులు కాల్పులు జరిపి హత్య చేయడం దారుణమని బడేటి చంటి ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు ఈతకోట శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు ఇస్తారు విందు ఏర్పాటుచేసిన మండల బీసీ సెల్ నాయకులు

ద్వారక తిరుమల ప్రభాతవార్త : గ్రామంలోని ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా మండల బీసీ సెల్ అధ్యక్షులు రేవూరి వెంకటేశ్వరరావు,టిడిపి నాయకులు మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి) ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం విస్తార విందు ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షను ఎంతో పవిత్రతతో చేస్తారని తెలుగుదేశం పార్టీ మైనార్టీలకు ఎంతో మేలు చేసిందని రంజాన్ మాసంలో రంజాన్



తోఫాను కూడా ఇచ్చేవారని వారు తెలిపారు.

## షేక్ స్పియర్ రచనలు చారిత్రాత్మకం

నరసాపురం – ప్రభాతవార్త : ప్రముఖ నాటక రచయిత విలియం షేక్ స్పియర్ వ్రాసిన నాటకాలు చారిత్రాత్మకంగా నిలిచాయని ఆంగ్ల భాషను సాహిత్య పఠిమను అజరరామరం చేసాయని డాక్టర్ పి. భవాని అన్నారు. ఆయన నాటకాల్లో రచనల్లో స్త్రీ పాత్రకు చక్కని ఔన్నత్యాన్నిచ్చేవారన్నారు. ఈ సందర్భంగా ఆమె షేక్ స్పియర్ రచనల్లో స్త్రీ పాత్ర ఔన్నత్యం అనే అంశంపై మాట్లాడారు. ఒన్‌డే వర్క్‌షాపులో మర్చంట్ ఆఫ్ వెన్నిస్ అనే నాటకాన్ని ప్రదర్శించారు. వైఎన్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పిజి విభాగంతో పాటు ఇంగ్లీషు భాషా విభాగం వారు ఇంగ్లీష్ క్లబ్ వారు సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ ఆనాటి షేక్ స్పియర్ నాటకం ఆయన రచనలు నేటికీ ఎంతో



మార్గదర్శకంగావున్నాయని అంతటి గొప్ప రచనలు ఆయనందించారని అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పి.వి. అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీరామారావు, అకడమిక్ అండ్ రీసర్చ్ అడ్వైంజర్ ఆర్.వి. సుబ్బారావు, డీన్ డాక్టర్ గంధం రామకృష్ణ, పిజి శాఖాధిపతి డాక్టర్ కె. సుశీల్‌పాల్, యుజి శాఖాధిపతి సిహెచ్ సోమేశ్వరి, సారంగపాణి తదితరులు మాట్లాడారు.

## స్వర్ణాంధ్రలో కలరింగ్ పోటీలు

నరసాపురం – ప్రభాతవార్త : స్థానిక స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల టెక్నాలజీలో విద్యార్థులకు కలరింగ్ పోటీలు నిర్వహించారు. పలు ప్రైవేటు స్కూలు బాలబాలికలు ఇందులో పాల్గొన్నారు. పవర్ & ఎనర్జీ సొసైటీడే సందర్భంగా ఈ పోటీలను నిర్వహించారు. భావితరాలకు ఎనర్జీ యొక్క ఆవశ్యకతను వివరించడానికి ఈ పోటీలు మంచి వేదికని స్టూడెంట్ వాలంటీర్లు తెలిపారు. స్కెట్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎనర్జీ సాంప్రదాయకం మరియు అసాంప్రదాయకం అనే రెండు రకాలుగా తయారౌతుందన్నారు. బొగ్గు డీజిల్ న్యూక్లియర్ వంటి సాంప్రదాయ ఇంధనాలను ఉపయోగించి ఎలక్ట్రికల్ ఎనర్జీని తయారుచేస్తారన్నారు. సూర్యరశ్మి వాయుశక్తి వంటి సహజవనర్లును ఉపయోగించి ఎలక్ట్రికల్ ఎనర్జీని తయారుచేయవచ్చునన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వినియోగం పెరుగుతుందన్నందున విద్యుత్‌ను పొదుపుగా వాడాలని కోరారు. బాలబాలికలు పవర్ & ఎనర్జీ తయారిపై అవగాహన కలిగివుండాలన్నారు. ఇందుకు వారికి అర్ధమయ్యే రీతిలో ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతికతను పంచుకోవాలన్నారు. కలరింగ్ పోటీల్లో విద్యార్థులకు బహుమతులిచ్చారు. కళాశాల చైర్మన్ కొండవీటి సత్యనారాయణ,




కోశాధికారి కొండవీటి వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి మంచి ప్రోత్సాహాన్నిచ్చారని వలవల మధు అన్నారు. జెబీర విద్యాసంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. తోట హేమలత, కె. రాజరాజేశ్వరి, అధికారి వాసవి, గంధం జానకి, ఆచంట బృమనిక, దేవరపు విహారిక తదితరులు మాట్లాడారు.

## వరిపంట కోత ప్రయోగం



అత్తిలి – ప్రభాతవార్త : అత్తిలి మండలం వరిగేడు శివారు యర్రవానిగుంట గ్రామంలో వరిపంట కోత ప్రయోగాన్ని ప్రకృతి వ్యవసాయ అధికారి జెడ్.సి. రత్నాజి, ఎం.టి. మధుసూదనరావు, రామకృష్ణ, గూడూరి రాంబాబు వ్యవసాయ క్షేత్రంలో జరిపారు.

పురుగు మందులను ఎరువులను ఉపయోగిండం వల్ల వ్యత్యాసాన్ని గమనించారు. తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం ద్వారా ఎక్కువ దిగుబడి వచ్చినట్లు గుర్తించారు. రైతు గంటా రామకృష్ణ మాట్లాడుతూ రైతు ఈ విధానాన్ని చేపట్టడం ఎంతైనా మంచిదని వివరించారు. పచ్చిరొట్ట పెంచుకునేందుకు నవధాన్యాలు వేయాలన్నారు. దీనివల్ల భూసారం పెరుగుతుందన్నారు.



## ధాన్యం కొనుగోలు సమర్ధవంతంగా పూర్తిచేయాలి



భీమవరం: ఏప్రిల్ 21 ప్రభాతవార్త :రబీ ధాన్యం కొనుగోళ్లను అధికారులు సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో వివిధ రెవెన్యూ అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేనివిధంగా పంట కోతలు పూర్తయిన వెంటనే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి, నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ, భీమవరం ఆర్డీవో దాసిరాజు, సివిల్ సప్లైస్ డి.ఎం టి.శివరామ ప్రసాద్, డీఎస్ఓ ఏన్.సరోజ, జిల్లా అగ్రికల్చర్ అధికారి జడ్.వెంకటేశ్వరరావు, జిల్లా కోపరేటివ్ అధికారి రవికుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దుర్గేష్, జిల్లా సర్వే అధికారి జాషువా, వివిధ మండలాల తాసిల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి మూల్యాంకన కేంద్రాల్లో సౌకర్యాలు పెంచాలి




నూజివీడు ఏప్రిల్ 21 ప్రభాతవార్త: పదో తరగతి మూల్యాంకన కేంద్రాల్లో ఉపాధ్యాయులకు సౌకర్యాలు మెరుగుపరచాలని నవ్యాంధ్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు డొక్కు శ్రీనివాసరావు అన్నారు. వీలైనంతవరకు మూల్యాంకన కేంద్రాలను ఎండ తీవ్రత తక్కువగా, చల్లదనం ఉండే కేంద్రాలకు మార్చాలి. నూరు శాతం ఫిట్నెస్ లేని ఉపాధ్యాయులను విధుల నుంచి రిలీవ్ చేయాలని ప్రభుత్వ పరీక్షలు విభాగం డైరెక్టర్ కు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఈ రెండు రోజుల్లో ఇద్దరు ఉపాధ్యాయులు మరణించడం చాలా బాధాకరమని ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించే విధంగా మూల్యంకన గడువును పెంచాలని సౌకర్యాలను కూడా పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ఇబ్బంది లేకుండా పూర్తి సౌకర్యాలను ఏర్పాటు చేసి మూల్యంకణాన్ని సజావుగా జరిగేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షలు విభాగం డైరెక్టర్ డి దేవానంద రెడ్డి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డొక్కు శ్రీనివాసరావు ,కేసాని ప్రభాకర రావు లు విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లోనే మూల్యాంకనాన్ని పూర్తి చేయాలని గడువును తొలగించి కొన్ని రోజులు పొడిగించాల్సిన అవసరం ఉందని ఎవరైతే వయసు రీత్యా మూల్యాంకనానికి రాలేము అని కోరతారో వారిని రిలీవ్ చేయాలని, మూల్యాంకన కేంద్రానికి 30 కిలోమీటర్లు కంటే ఎక్కువ దూరంగా వస్తున్న ఉపాధ్యాయులను కూడా వీలైనంత మేరకు విదుల నుండి రిలీవ్ చేయాలని మూల్యంకన కేంద్రాల్లో ఉష్ణోగ్రత 35 డిగ్రీల కంటే ఎక్కువ కాకుండా అదనపు సౌకర్యాలను కల్పించాలన్నరు.

## పారిజాతగిరి ధర్మకర్తల మండలికి నోటిఫికేషన్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిందని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖ (కాకినాడ) కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ నెల 20 నుంచి 20 రోజుల లోపు ధర్మకర్తల మండలిలో సభ్యులు కాగోరు వారు దరఖాస్తులు అందించాలన్నారు. ధర్మకర్తల మండలిలో మొత్తం 10 మంది సభ్యులు ఉంటారని, వీరిలో ఒకరు దేవాయ అర్చకులు ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఉంటారన్నారు. మిగిలిన తొమ్మిది మందిలో సగం మంది మహిళలు ఉంటారన్నారు. ఈ ఐదుగురు ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గాల నుంచి ఎంపికవుతారన్నారు. మిగిలిన వారంతా ఓసీలుగా ఉంటారన్నారు.

## అట్టడుగు వర్గాలకు జగన్ చేయూత

పెనుగొండ ఏప్రిల్ 21 ప్రభాతవార్త: పెనుగొండ మండలం ములపర్రు శివారు పితాని వారి పాలెం లో శుక్రవారం నాడు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లలో పలు సంక్షేమ పథకాలును అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు ఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని సుభాష్ చంద్రబోస్ అన్నారు, మన రాష్ట్రంలో ఎక్కువ శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉంటారని వారికి రూ .లక్ష 27 వేల కోట్లు మంజూరు చేశారన్నారు, ఇవేగాక సీఎం జగన్ విద్య, వైద్యం పేద ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని వారికోసం రెండు లక్షల 20 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేనని స్థలాలు ఈ ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు112 హామీలు ఇచ్చి12 మాత్రమే అమలు చేశారన్నారు, ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు తమ నియోజకవర్గ ప్రజల కోసం ఎంతో కృషి చేస్తున్నారని, ఆయన ఇచ్చిన మాట తప్పకుండా అమలు చేస్తారని సుభాష్ చంద్రబోస్ అన్నారు, శ్రీ రంగనాథరాజుకు ప్రజల సహకారం అందిస్తే ఇంకా ఎన్నో ప్రయోజనాత్మకమైన కార్యములు చేస్తారని తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ మర్రే రాజేశ్వరి, మంగాదేవి, బి రమణ, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..





రంగంలోనే స్థిరపడాలని నిర్ణయించుకుంది.

**ఆ సమస్యకు పరిష్కారంగా..** వ్యాపారమైతే చేయాలనుకుంది కానీ.. ఎలాంటి వ్యాపారం ప్రారంభించాలన్న విషయంలో అప్పటికి కృతికకు పూర్తి స్పష్టత లేదు. అయితే ఇదే సమయంలో తన చుట్టూ ఉన్న కొంత మంది తల్లిదండ్రులు-పిల్లల్లో ఓ సాధారణ సమస్యను గుర్తించింది కృతిక. పిల్లలకు కొనే చెప్పులు/షూస్ కొన్నాళ్లకు పట్టకపోవడం, అదే పెద్ద సైజు షూస్ తీసుకుంటే వదులుగా, అసౌకర్యంగా ఉండడం గుర్తించిదామె. ఈ సమస్యకు ఎలాగైనా పరిష్కారం చూపాలన్న దిశగా ఆలోచయిస్తూ.. పిల్లల పాదాల సైజు విషయంలో ఓ చిన్నపాటి అధ్యయనం చేసింది. ఈ క్రమంలోనే కొన్ని విషయాల్ని గ్రహించిందామె. అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర్నుంచి వారికి మూడేళ్లు వచ్చే వరకు ప్రతి మూడు నాలుగు నెలలకోసారి వారి పాదం సైజు క్రమంగా పెరుగతుందని తెలుసుకుంది. అలాగే ప్రతి ముగ్గురు పిల్లల్లో ఒకరు అసౌకర్యంగా ఉండే షూస్ ధరిస్తు గుర్తించిందామె. అంతేకాదు. పాదాలకూ, మానసిక ఎదుగుదలకూ సంబంధ ముందని గ్రహించిన ఆమె. ఈ సమస్యలకు తగిన

సాగుతాయన్నమాట. ఇందుకోసం వీటి తయారీలో మూడు రకాల పద్ధతులు ఉపయోగిత్తున్నామంటున్నారు కృతిక. మా వద్ద రూపొందించే షూస్ తయారీలో మూడు రకాల టెక్నిక్స్ ఉపయోగిస్తున్నాం. మొదటిది-సూపర్ గ్రూవ్స్. ఇవి సోల్ చుట్టూ అక్కడక్కడా 'వై' ఆకృతిలో ఉంటాయి. పిల్లల పాదం పెరిగే కొద్దీ. దాన్ని బట్టి ఇవి విస్తరిస్తాయి. తద్వారా షూ ఉట్టూ ఒకే రకమైన సాగుదల ఉండి చూడ్డానికి సహజంగా పెద్ద షూస్‌లాగే కనిపిస్తాయి. ఒక రెండోది-సూపర్ స్క్విషీ ఫోమ్.. ఇది జెల్లీ తరహా మృదువైన, మెత్తనైన పదార్థం. సోల్ తయారీలో వాడే దీనివల్ల పిల్లల పాదాలపై ఒత్తిడి పడకుండా ఎంతో సౌకర్యాన్నిస్తాయి.

మూడోది-ఇన్ఫినిట్ త్రీడీ ఆధారిత ఫ్యాబ్రిక్ ఇది. సాగేలా, చూడ్డానికి ఉన్నిలా కనిపించే ఈ మెటీరియల్‌పై ఉండే అతి సూక్ష్మ రంధ్రాలు.. పిల్లల పాదాలకు గాలి తగిలేలా చేస్తాయి. ఇలా ఈ మూడు పద్ధతులు ఉపయోగించి తయారుచేసే ఈ షూస్ పాదం పరిమాణం పెరుగుతున్న కొద్దీ చుట్టూ సమానంగా సాగుతూ చూడ్డానికి సహజ లుక్‌ని అందిస్తాయి. అంతేకాదు. ఈ షూస్ తయారీలో వాడే ప్రత్యేకమైన సోల్

# ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ సంపాదిస్తూ..

పిల్లలు చూస్తుండగానే పెరిగిపోతార'న్న ఉద్దేశంతో కాస్త పెద్ద సైజు షూస్ కొంటాం.. అవి వదులుగా ఉండడంతో వేసినప్పుడల్లా వారు అసౌకర్యానికి గురవుతుంటారు. అలాగే ఎదిగే వయసులో పిల్లలకు వప్పాయనో లేదంటే మనకు నచ్చాయనో.. జతల కొద్దీ చెప్పులు/షూస్ కొనేస్తుంటాం. కానీ వాళ్లు ఎదుగుతున్న కొద్దీ ఒక్కోసారి అవి పట్టవు.. మళ్లీ కొత్తవి కొనాల్సి వస్తుంది. ఇలాంటి సందర్భాలలో పిల్లలు తమ పాదరక్షల విషయంలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. ఇలాంటప్పుడే అనిపిస్తుంటుంది. ఎదిగే పిల్లలతో పాటు పెరిగే షూస్ కూడా ఉంటే బాగుంటుందని! పుణేకు చెందిన కృతికా లాల్ కూడా ఇలాగే ఆలోచించింది. అయితే అక్కడితో ఆగకుండా దాన్ని ఆచరణలో పెట్టే క్రమంలో.. తన చిన్ననాటి ఫ్రెండ్‌తో కలిసి ఓ షూ బ్రాండ్‌ను సృష్టించింది. ఇప్పుడదే ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించింది. కోట్ల వ్యాపారంగా విస్తరించింది. 'మనసుంటే మార్గముంటుంద'ంటూ పిల్లల షూ సైజ్ సమస్యకు వినూత్నంగా పరిష్కారం చూపుతోన్న కృతిక స్టార్టప్ జర్నీ గురించి తెలుసుకుందాం..

కృతిక పుణేలోని 'సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మీడియా అండ్ కమ్యూనికేషన్ నుంచి ఎంబిఎ పూర్తిచేసింది. ఆపై మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్‌గా, బిజినెస్ మేనేజర్‌గా పలు ఎమ్మెన్సీ సంస్థలు, స్టార్టప్‌లలో పనిచేసింది. ఈ క్రమంలోనే వ్యాపార, కమ్యూనికేషన్ మెలకువలు మరింతగా మెరుగుపరచుకున్న ఆమె. ఎప్పటికైనా వ్యాపార

పరిష్కారం చూపాలని నిర్ణయించుకుంది. ఇందులో భాగంగానే తన చిన్ననాటి స్నేహితుడు సత్యజిత్ మిట్టల్‌తో కలిసి ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా 'ఆరెట్టో' పేరుతో సరికొత్త ఫుట్‌వేర్ బ్రాండ్‌ను ప్రారంభించింది కృతిక. మూడు సైజులకు పెరిగేలా .. సాధారణ షూస్ పాదం



పరిమాణానికి మాత్రమే సరిపోతాయి. అదే పాదం సైజు పెరిగితే సరిగ్గా పట్టవు. కానీ అరెట్టో షూస్‌ని. అప్పటి సైజును బట్టి తీసుకుంటే. అపై పెరిగే మూడు సైజుల దాకా సౌకర్య వంతంగా ధరించచ్చు. అంటే ఈ షూస్

పిల్లల్లో ప్రవర్తన లోపాల్ని సవరించి, మెదడు అభివృద్ధికి దోహదం చేస్తుంది. అంటూ చెప్పుకొచ్చారు కృతిక. తాము స్వయంగా అభివృద్ధి చేసుకున్న ఈ మూడు ప్రత్యేకమైన పద్ధతులపై 20కి పైగా దేశాల్లో పేటెంట్ హక్కుల కోసం కూడా దరఖాస్తు చేసుకుంది మిత్ర ద్వయం.

**భవిష్యత్తులో....** కేవలం భారత్‌లోని పిల్లలకే కాదు.. యూఎస్/యుకె/ఈయూ.. వంటి దేశాల్లోని పిల్లల పాదాల సైజుల్ని బట్టి కూడా వీళ్లు షూస్ తయారుచేస్తున్నారు. ఇక ఈ షూస్ తయారీలో వాడే ఆయా మెటీరియల్స్ కూడా రీసైక్లింగ్ చేసినవే కావడం విశేషం. 2021లో ప్రారంభమైన ఈ బ్రాండ్.. ఏటికేడు వేలాది ఉత్పత్తుల్ని విక్రయించి కోట్ల రూపాయలు ఆర్జిస్తోంది. ప్రస్తుతం మీరు 0-2, 5-7, 5-9 ఏళ్ల పిల్లలకు సరిపోయే షూస్ తయారుచేస్తున్నారు. భవిష్యత్తులోఓ 11 ఏళ్ల పిల్లల దాకా షూస్ తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామంటున్నారు కృతిక. అలాగే ప్రి-స్కూల్స్, ప్రైమరీ స్కూల్స్, పిల్లల శిక్షణ కేంద్రాలు. మొదలైన వాటి భాగస్వామ్యంతో తమ బ్రాండ్‌ను మరింతగా విస్తరించే దిశగా ప్రణాళిక రచిస్తున్నట్లు చెప్పుకొచ్చారామె. ❑

# రంజాన్ వెజ్ హాలీమ్



**కావాల్సినవి :** క్యారెట్ తురుము- అరకప్పు, బీన్స్ బంగాళాదుంప ముక్కలు, బఠానీలు- అర కప్పు చొప్పున పచ్చిమిర్చి తరుగు- రెండు చెంచాలు, గోధుమ రవ్వ- అర కేజీ, నెయ్యి-200గ్రా, జీడిపప్పు, బాదం పప్పు, పలుకులు, పిస్తా పప్పు-అరకప్పు చొప్పున, మిరియాలు-చెంచా, యాలకులు-ఆరు, పసుపు- చెంచా, ఉప్పు- తగినంత, పుదీనా ఆకులు-అర కప్పు, నిమ్మ చెక్కలు- నాలుగు, ఉల్లిపాయ-ఒకటి, పాలు- అర కప్పు,

**తయారీ :** కూరగాయ ముక్కలను తగినన్ని నీళ్లు పోసి ఉడికించి, ఆ నీటిని పక్కన పెట్టాలి. తర్వాత పాన్‌లో నెయ్యి వేసి కరిగాక జీడిపప్పు, బాదం, పిస్తా పప్పు ముక్కలు వేసి వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. తర్వాత అదులో ఉల్లి తరుగు వేసి వేయించాలి. మందపాటి గిన్నెలో సగం నెయ్యి వేసి యాలకులు, మిరియాలు, ఉడికించిన కూరగాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి వేయించాలి.


ఇప్పుడు పసుపు, గోధుమరవ్వ వేసి పది నిమిషాలు వేయించాలి. కూరగాయలు ఉడికించిన నీళ్ల, పాలు, ఉప్పు వేసి మరో అరగంటపాటు ఉడికించి ముక్కలను పప్పు గుత్తితో మెదపాలి. ఆ తర్వాత ముందుగా వేయించి పెట్టుకున్న బాదం, పిస్తా జీడి పప్పు పలుకులు వేసి నిమ్మరసం కలపాలి. వేయిం చిన ఉల్లిపాయ ముక్కలు కొత్తిమీర, పుదీనా, నిమ్మ చెక్కలతో అలంకరించి వేడివేడిగా అందించాలి. ❑

**చెలి చిట్కా**

టొమాటో సూప్‌కు మంచి రంగు రావాలంటే అందులో బీట్‌రూట్ ముక్క వేయాలి.

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో ప్రక్క తడపడం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి


సాధారణంగా పసిపిల్లలు తరుచుగా ప్రక్క తడుపుతుంటారు. 2-3 సంవత్సరాలు వచ్చేసరికి మూత్రాశయంపై కంట్రోలింగ్ పవర్ వల్ల 80% పిల్లలు నిద్రలో ప్రక్క తడపడం మానివేస్తారు. అయితే 20% మంది పిల్లలు 5-6 సంవత్సరాలు దాటిన ప్రక్క తడుపుతుంటారు. మరి కొంతమంది 5% పిల్లలు 10-12 సంవత్సరాలు వచ్చినా మూత్ర విసర్జనపై నియంత్రణ లేకపోవడం వల్ల ప్రక్క తడుపుతుంటారు. పిల్లలు వారికి తెలియకుండా, అప్రయత్నంగా నిద్రలో, మూత్ర విసర్జన చేయడాన్ని బెడ్ వెట్టింగ్, శయ్యా మూత్రం, నీక్టర్నల్ ఎన్యూరసిస్, యూరిన్ ఇన్‌కాంటిన్సెస్ అని అంటారు. ఇది కిడ్నీ వ్యాధి కాదు. మూత్రాశయ కండరాల పటుత్వం లేకపోవడం, మూత్ర విసర్జనపై సరైన నియంత్రణ లేకపోవడం వల్ల వస్తుంది. ఇది 5-10% పిల్లల్లో కన్పించే సర్వసాధారణమైన సమస్య. 1వ శతాబ్దం బిసిలో లూక్రెటియస్ శాస్త్రవేత్త దీన్ని మొదట గుర్తించడమైనది. ఆడ పిల్లల కన్నా మగ పిల్లల్లో రెండు రెట్లు ఎక్కువగా, ప్రపంచ వ్యాప్తంగా 5 మిలియన్ బాధితులున్నట్లు గుర్తించడమైనది.

**కారణాలు :** మూత్రశయం చిన్నగా ఉండడం, సరిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల రాత్రిళ్ళు మూత్రం నిల్వ ఉండకుండా పోవడం, మూత్రాశయం, యురెత్రల్ వాల్వ్సులో లోపాలు, మూత్రాశయం నిండినట్లు, మూత్ర విసర్జనకు లేచిపోవాలని తెలియక పోవడం, మూత్రాశయ సంకోచ వ్యాకోచాలు, రిఫ్లెక్స్ సరిగా లేకపోవడం, మెదడు నుండి సరైన సంకేతాలు గాఢనిద్ర వల్ల అందకపోవడం కారణం కావచ్చు. మానసిక, శారీరక ఒతివ్తడి, ఆందోళన, అభద్రతా భావం, తెలియని భయాల వల్ల, రాత్రి కలలతో మూత్రవిసర్జన చేసేస్తుంటారు. కొంతమంది పిల్లలు నిద్రలో లేచి (స్లీప్ వాకర్స్) బాత్‌రూమ్‌లో కాకుండా బెడ్ ప్రక్కన మూత్ర విసర్జన చేస్తారు. కొందరు స్లీప్ ఆప్నియా వంటి సమస్యల వల్ల కూడా మూత్రం పోసేస్తుంటారు. వంశ చరిత్రలో ఈ సమస్య ఉంటే 15% తల్లిదండ్రులిరువురిలో వుంటే 40-70% తల్లిదండ్రుల్లో ఒకరికి ఉంటే 25-30% వారి పిల్లలకు వస్తుంది. 26.6% మందిలో న్యూరాలాజికల్ ప్రాబ్లమ్స్ వల్ల 14% మందిలో పుట్టుకతో, గాయాలు, ఆక్సిడెంట్స్ వల్ల వెన్నెముక ప్రాబ్లమ్స్ వల్ల ఈ సమస్య వస్తుంది. ఆహారంలో కెఫిన్, డయూరిటిక్స్ ఎక్కువగా ఉన్నా మూత్రాన్ని ఆపుకోలేరు. పోషకాహార లోపం, దీర్ఘకాలిక రోగాలున్న, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న, బుద్ధి మాంధ్యం ఉన్న పిల్లల్లో ఎక్కువ కడుపులో మలిపురుగులు, కొరికి పురుగులున్నప్పుడు ఈ సమస్య ఉంటుంది. ఇన్ఫెక్షన్స్ వల్ల, ఎడినాయిడ్స్, టాన్సిల్స్, కోరింతదగ్గు, గురక వంటి వ్యాధులవల్ల, ఫుడ్ ఎలర్జీల వల్ల కూడా ప్రక్కతడుపుతుంటారు.

**రకాలు :** ఈ సమస్య రెండు రకాలుగా ఉంటుంది.

1. ప్రైమరీ నాక్టర్నల్ ఎన్యూరసిస్ : ఇది 80% మందిలో ఉంటుంది జెనిటిక్ సమస్యలు, బద్ధకం, నిద్ర నుండి లేవలేకపోవడం,న టాయిలెట్ ట్రైనింగ్ లేకపోవడం వల్ల, మూత్రాశయ సమస్యలవల్ల వచ్చి 5-6 సంవత్సరాలు లేదా ఇంకా ఎక్కువగా ఉండి తగ్గిపోతుంది.

2. సెకండరీ నాక్టర్నల్ ఎన్యూరసిస్: ఇది 20% మందిలో ఉంటుంది. స్ట్రెస్, పేరెంట్స్ కేర్ లేకపోవడం,



ఇంట్లో గొడవలు, టైప్ 1 డయాబెటిస్, యూరిన్ ఇన్ఫెక్షన్స్, న్యూరాలాజికల్ సమస్యల వల్ల పిల్లల్లో తరుచుగా కన్పిస్తుంది. 1-2% పెద్దయిన తర్వాత కూడా కన్పిస్తుంది. ❑

# అందమైన గులాబీ సోయగం





ఎన్ని రకాల పూలున్నా.. గులాబీల ప్రత్యేకతే వేరు. ముఖ్యంగా ఫ్యాషన్ యువనికపై రోజా పువ్వుది ప్రత్యేక స్థానం. అమ్మమ్మ, అమ్మల తరంలోనే కాదు.. మా తరానికీ ఇదే హాట్ ఫేవరెట్ అంటోంది యువత. ఎప్పటికప్పుడు కొత్త అందాలను మూటకట్టుకుని మురిపించే ఈ పువ్వు.. ఇప్పుడు డిజిటల్ ప్రింట్ రూపంలో దుస్తులపై హొయలుపోతోంది. చీరలూ, లెహెంగాలూ, షర్టులూ, కుర్తీలూ, దుపట్టాలూ, ఒకటేమిటి అన్నింటి మీదా అందంగా ఒదిగిపోతోన్న ఈ ట్రెండ్.. కట్టుకున్నవారికి కొత్త కళనూ తెచ్చిపెడుతోంది. వేసవిలో గుబాళిస్తోన్న ఈ గులాబీ పూల సోయగాన్ని మీరూ చూసేయండి.





# చిన్నారులు ఒంటరిగా..

తోటి పిల్లలతో ఆడుతూ ఉల్లాసంగా గడపాల్సిన సమయంలోనూ కొందరు ఒంటరిగా ఉంటారు. కారణ మడిగితే చికాకు పడతారు. కొంత సేపటికి వారే మామూలు అవుతార్లే అని వదిలిపెట్టఉడదదంటున్నారు నిపుణులు.

స్కూల్లో, స్నేహితులతో గొడవ పడ్డారేమో కనుక్కోవాలి. అనునయంగా మాట్లాడుతూ సమాచారాన్ని రాబట్టగలగాలి. సరైన సమాధానం చెప్పకపోతే ఆ విషయాన్ని కాసేపు వదిలేసి వేరే వాటి గురించి మాట్లాడాలి. ఒంటరిగా, ఖాళీగా కూర్చోనివ్వకుండా వారికిష్టమైన ఏదోక పని చెప్పి



చేయమనాలి. అప్పుడు వారి బాధ/కోపం తగ్గుముఖం పడుతుంది. తర్వాత వారే మెల్లగా నోరు విప్పుతారు.

**కారణం...** చిన్నపిల్లలకేం సమస్యలుంటాయని తేలిగ్గా తీసుకోవద్దు. వారి ప్రతి కదలిక వెనుక ఏదో ఒక విషయం దాగి ఉంటుంది. చిన్నారులతో ఎంత ఎక్కువగా మాట్లాడతే అంతగా వారి హృదయాన్ని చదవగలం. తమ సమస్యను చెప్పినప్పుడు అది పెద్దవాళ్లకు చిన్నగానే కనిపించొచ్చు. అయితే పిల్లలస్థాయికి అది పెద్దది కావొచ్చు. వారి భావోద్వేగాలకు వలువనివ్వాలి. అదే స్థాయిలో ఆలోచించి పరిష్కారం చెప్పినట్లుగా ఉంటేనే వారికి తృప్తి. అప్పుడే వారి ఆందోళన, ఒత్తిడి దూరమవుతాయి.

**స్పష్టత..** చిన్నారుల ఆలోచనా విధానంలో ఎంత స్పష్టత ఉందో గుర్తించాలి. సమస్యను చెప్పనివ్వాలి. పిల్లల ముందు కాకుండా, వీలైనప్పుడు ఉపాధ్యాయులతో మాట్లాడాలి. పిల్లలెలా నడుకుంటున్నారన్నది వారి కోణం నుంచీ తెలుసుకుంటేనే అన్ని వైపుల నుంచి వాళ్ల మనసు అర్థమవుతుంది. స్కూల్‌లో ఎటువంటి వాతావరణాన్ని కల్పిస్తున్నారో గుర్తించాలి. అక్కడ పిల్లల ప్రవర్తనెలా ఉందో తెలుసుకోవాలి. ఆ ప్రభావమూ పిల్లలనై పడే ప్రమాదం ఉంది.

**భరోసా...** తమ బాధ, వేదనను చెబితే పెద్ద వాళ్లు సానుకూలంగా తీసుకొని పరిష్కారం చెబుతారనే భరోసా పిల్లలకు దొరకాలి. తప్పు చేసినప్పుడు దండించినా, స్నేహితులుగానే మెలగాలి. అప్పుడు వారికి అమ్మ బడి లేదా నాన్న సాన్నిధ్యం భరోసాగా ఉంటుంది. అది సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్ని స్తుంది. మచి అలవాట్లు నేర్పాలి. ఇతరులు మాట్లాడే విధానాన్ని బట్టి వారినెలా అర్థం చేసుకోవాలో శిక్షణ నివ్వాలి. దీనికి ఇంట్లో చిన్నచిన్న డిబేట్స్ ఏర్పాటు చేసి సరదాగా వారికి తెలియ కుండానే నేర్పడానికి ప్రయత్నిస్తే చాలు. వారి కంటూ బలమైన వ్యక్తిత్వం ఏర్పడుతుంది. చిన్న చిన్న సమస్యలను భయపడటం మానేస్తారు. ❑

# అక్షయ తృతీయ

అంటేనే నేటికాలంలో బంగారం, వెండి లేదా ఇతర ఏదేని విలువైన వస్తువులు కొనడ అనేది ప్రచారంలో ఉంది. ఈ రోజన కొన్నది అక్షయం అవుతుందని చెప్పిన వ్యాపార ప్రచారాన్ని వాస్తవంగా నమ్మి వాటిని కొనుగోలు చేయడం అనవాయితీగా మారింది. అసలు అటువంటివి కొనాలని అనుకుని డబ్బు లేకున్నా అప్పుచేసో, తప్పుచేసో కొంటే కొన్న బంగారం అక్షయం అవడం అటుంచి చేసిన అప్పులు, తప్పులు తత్సంబంద పాపాలు అక్షయం అవుతాయని శాస్త్రాలు వివరిస్తున్నాయి. మత్స్య పురాణ అరవై ఐదవ అధ్యాయం ప్రకారం. ఈశ్వరుడు పార్వతీదేవికి సర్వకామ ప్రథమైన అక్షయ తృతీయ వ్రతం గూర్చి చెప్పాడు. వైశాఖ శుద్ధ తదియనాడు చేసే ఏ వ్రతమైనా, జపమైనా, హూమమైనా, దానాదులేనైనా లేక పుణ్య కార్యాచరణమేదైనా దాని ఫలితము అక్షయ మౌతుంది. అలాగే పుణ్య కార్యాచరణ వల్ల వచ్చే ఫలితం అక్షయమైనట్లే, పాపకార్యాలచరణ వల్ల వచ్చే పాపం కూడా అక్షయమే అవుతుంది. ఈనాడు, తృతీయా తిథి బ్రహ్మాతో కలిసి ఉంటుంది. అందుచే విశేష పూజీ నాయమైనది. ఈనాడు ఉపవాస దీక్షజరిపి, ఏ పుణ్య కర్మనాచరించినా కూడా తత్సంబంద ఫలము అక్షయముగానే లభిస్తుంది. ఈ తిథినాడు అక్షయుడైనా విష్ణువు పూజింపబడతాడు. అందుకే దీనికి అక్షయ తృతీయ అని పేరు. ఈ రోజు అక్షతోదకముతో స్నానం చేసి, అక్షతలను విష్ణు భగవానుని పాదములపై ఉంచి, అర్చించి, తరువాత ఆ బియ్యమును చక్కగా మరోసారి ఏరి బ్రాహ్మణులకు దానమిచ్చి , మిగిలిన వాటిని దైవోచ్ఛిష్టంగా, బ్రాహ్మణోచ్ఛిష్టంగా తలచి వాటిని ప్రసాద బుద్ధితో స్వీకరించి భోజనం చేసిన వారికి ఈ ఫలం తప్పక కలుగుతుంది అని పురాణంలో ఈశ్వర హక్కు ఇలా ఒక్క వైశాఖ శుక్ల తదియనాడు పైన చెప్పిన విధంగా నియమంతో అక్షయ తృతీయా వ్రతాన్ని ఆచరించిన తరువాత వచ్చే 12 మాసాలలో శుక్ల తృతీయ నాడు ఉపవసించి విష్ణువును ప్రీతితో అర్పిస్తే రాజసూయ యాగము చేసిన ఫలితము కలిగి అంత్యము ముక్తిని పొందగలడు. అక్షతలు అంటే ఏ మాత్రము విరగని, పగుళ్ళు లేని, గట్టిగా ఉన్న బియ్యము అవి వరి ధాన్యము నుండి కావచ్చు. గోధుమ దాన్యము నుండి కావచ్చు. యవల నుండి కావచ్చు. ఇటువంటి వాటితో సిద్ధం చేసిన ఆహారమును అక్షతాన్నము లేదా అక్షతాహారము అంటారు. ❑

ఆధ్యాత్మికం

# సమస్యలొస్తాయ్ జాగ్రత్త..

ఫ్యాషన్ సౌకర్యం, శ్రద్ధ.. పేరుతో నిత్యం మనం చేసే కొన్ని పనుల వల్ల కొత్త సమస్యలు ఎదురుకొవొచ్చు. హాని కూడా కలగొచ్చు. అవేంటో చూడండి.

- ఎండ కాలుష్యం నుంచి రక్షణగా కట్టుకునే స్కార్ఫ్‌వల్ల జుట్టు రాలడం, మొటిమలు వంటి ఇబ్బందులు ఎదురువుతాయి. దుమ్ము, ధూళి నుంచి రక్షణగా వాడే సాక్సులు, గ్లవుజులను ఎక్కువ సమయం ఉంచుకోవడం, పదేపదే వాడటం చేయకూడదు. ఇన్‌ఫెక్షన్లకు దారి తీస్తాయి.
- ఒంటికి అతుక్కుపోయే లెగి ంగ్స్, జెగ్గింగ్స్ వంటి వాటిని ఎక్కువ సమయం వేసుకుంటున్నారా? చర్మానికి గాలి తగలదు. అలర్జీలు ఇబ్బందిపెడతాయి. వీలైతే తక్కువ సమయం వాడేందుకు ప్రయత్నించండి.
- ఎప్పుడూ చెప్పులేసుకొని తిరగటం వల్ల పాదాలు మరీ సున్నితంగా మారతాయి. గార్డెన్‌లో అయినా సరే కాసేపు చెప్పులేసుకోకుండా నడిచి చూడండి. ఒత్తిడి తగ్గి, రక్త సరఫరా మెరుగుపడుతుంది. ఉదయం వేసుకున్న మేకప్ తీయకుండా పడుకోవద్దు. తలకి పెట్టుకునే పిన్నులు, రబ్బరు బ్యాండ్లతో జుట్టు బిగుతుగా ఉంటుంది. అప్పటికవి అందంగానే ఉన్నా భవిష్యత్తులో జుట్టు ఎక్కువగా రాలుతుంది.



- బిగుతైన బ్రాలు వాడటం వల్ల క్యాన్సర్లు వస్తున్నట్లు వివిధ అధ్యయనాల్లో తేలింది. నిద్రపోయే ముందు వాటిని తీసేయడం మర్చిపోకండి.
- ఫ్యాషన్ యాక్సెసరీస్ వాడే విధానంలో తెలిసీ, తెలియక తప్పులు జరిగితే అవి మన శరీరానికి అనారోగ్య సమస్యలను తెచ్చిపెడతాయి. అందుకే కొత్త వస్తువులు వాడేప్పుడు వాటి ప్రయోజనాలు, దుష్ఫలితాలను తప్పనిసరిగా తెలుసుకోండి. ❑

# చైనా ఏసియన్ గేమ్స్‌కు భారత్ క్రికెటర్లు నో!




**న్యూఢిల్లీ:** చైనాలోజరిగే ఏసియన్‌గేమ్స్‌కు భారత క్రికెట్ జట్లను పంపించలేమని బిసిసిఐ స్పష్టంచేసింది. మహిళలు, పురుషుల టీమ్‌లను కూడా పంపించలేమని, ఫ్యూచర్‌టూర్‌ప్రోగ్రాంలోభాగంగా కొన్ని కమిట్‌మెంట్స్ ఉన్నందువల్ల ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ ఏడాదిసెప్టెంబరు 23నుంచి అక్టోబరు 8వవరకూ చైనాలోని హాంగ్జౌవేదికగా ఏసియన్‌గేమ్స్ జరగనున్నాయి.

గత ఏడాది బర్మింగ్‌హామ్ కామన్‌వెల్త్‌గేమ్స్‌కు బిసిసిఐ మహిళల క్రికెట్‌జట్టును పంపిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన హర్మన్‌సేన సిల్వర్‌మెడల్ గెలిచింది. కామెన్వెల్త్‌లాగే ఏసియన్ గేమ్స్‌లోనూ ఈ సారి క్రికెట్‌ను ప్రవేశపెట్టారు. భారత ఏసియన్‌గేమ్స్ చీఫ్ భూపేందర్ భజ్వామమాట్లాడుతూ చైనాలో జరిగే ఏసియన్ గేమ్స్‌లో అన్నివిభాగాల్లో ఎంట్రీపేర్లు ఇచ్చాం. ఒక్క క్రికెట్‌పేరు ఇవ్వలేదు. క్రికెట్‌జట్లను అక్కడికి పంపించకూడదని బిసిసిఐ నిర్ణయించిందని చెప్పారు. డెడ్‌లైన్‌కు ఒక్కరోజు ముందు మాకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌నుంచి మెయిల్ వచ్చింది. అప్పటికే బిసిసిఐ పురుషులు, మహిళల క్రికెట్ షెడ్యూలను ప్లాన్‌చేసింది. ఏసియన్‌గేమ్స్ సమయంలో ముఖ్యమైన మ్యాచ్‌లు ఉన్నాయి. అందుకే భారత క్రికెట్‌జట్లను చైనాకు పంపించకూడదని నిర్ణయించినట్లు తెలిపారు. ఎఫ్‌టిపి ప్రకారం టీమిండియా మెన్స్ జట్టు అక్టోబరు నవంబరునెలల్లో స్వదేశంలో వన్డేప్రపంచకప్ ఆడనుంది. అదేసమయంలో మహిళల జట్టు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లలో సిరీస్‌లు ఆడనుంది.

అయితే ఏసియన్‌గేమ్స్ కూడా అప్పుడే జరుగుతున్నందున వేరేదారిలేక పోటీల్లో తాము పాల్గొనడంలేదని బిసిసిఐ నిర్ణయం తెలిపింది. మహిళల క్రికెట్‌కు ఛాన్స్‌లేకపోయినా పురుషుల క్రికెట్‌లో ఛాన్స్ ఉంది. వన్డేప్రపంచకప్‌కు సీనియర్‌జట్టు ఉన్నందున ఏసియన్‌గేమ్స్‌కు జూనియర్ జట్టును పంపించవచ్చని సిఫారసులు వస్తున్నాయి. 1998లో కౌలాలంపూర్‌లోజరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో భారత పురుషుల జట్టుపాల్గొంది. అదే సమయంలో పాకిస్తాన్‌తో టొరంటోలో మరో టీమిండియా జట్టు వన్డే సిరీస్‌ను ఆడింది. తాజాగా 2021లో భారత సీనియర్‌జట్టు ఇంగ్లండ్‌లో టెస్టుమ్యాచ్ ఆడేందుకు వెళ్లగా శిఖర్‌ధావన్ సారథ్యంలో జూనియర్ జట్టు శ్రీలంకలో వన్డేసిరీస్ ఆడింది. ఇపుడు అదే సిరీస్‌ను చైనా ఏసియన్‌గేమ్స్‌కు వర్తింపచేయాలని చూస్తున్నారు.



# ఒకే టీమ్‌పై వార్నర్ పరుగుల రికార్డ్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ బోణీకొట్టింది. వెటరన్ ప్లేయర్లు ఇషాంత్‌శర్మ, డేవిడ్ వార్నర్ల మెరుపులతో కోల్‌కత్తాపై తొలివిజయం సాధించింది. డేవిడ్ వార్నర్ సైతం ఈసీజన్‌లో నాలుగో అర్ధసెంచరీ నమోదుచేసాడు. తొలి ఐదు మ్యాచ్‌ల్లో నెమ్మదిగా ఆడిన వార్నర్ ఈమ్యాచ్‌లో తనదైనశైలిలో బ్యాటింగ్‌చేసాడు. కోల్‌కత్తా బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 33 బంతుల్లోనే అర్ధసెంచరీచేసిన డేవిడ్ ఈక్రమంలో 11 ఫోర్లు బాదేసాడు. లోయర్ ఆర్డర్ విఫలం అయినప్పటికీ వార్నర్ అర్ధసెంచరీ సాధించడంతో ఢిల్లీ లక్ష్యాన్ని చేరుకోగలిగింది. గత సీజన్‌లో 432 పరుగులు చేసిన వార్నర్ ఈసీజన్‌లో ఇప్పటికే 285 పరుగులుచేసారు. ఆరెంజ్ క్యాప్‌రేసులో డుప్లెసిస్ 343 పరుగులు వెనుకే వార్నర్ నిలిచాడు. ఈమ్యాచ్‌లో ఢిల్లీని గెలిపించడమే కాకుండా రోహిత్‌శర్మ, శిఖర్‌ధావన్‌లను వెనక్కినెట్టి వార్నర్ మరో రికార్డుసాధించాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌పై 1075 పరుగులుచేయడంద్వారా ఐపిఎల్‌లో ఓ జట్టుపై అత్యధికపరుగులుచేసిన క్రికెటర్‌గా వార్నర్ నిలిచాడు. ఈక్రమంలో కోల్‌కత్తాపై రోహిత్‌వర్మ 1040 పరుగులు, చెన్నై సూపర్‌కింగ్స్‌పై శిఖర్‌ధావన్ 1029 పరుగులు చేసిన రికార్డులను వార్నర్ బ్రేక్‌చేసాడు. పంజాబ్‌కింగ్స్‌పైనా వార్నర్ 1005కిపైగా రన్స్ చేయడం గమనార్హం. సిఎస్కేపై 985 పరుగులుచేసిన కోహ్లీ ఈజాబితాలో ఐదోస్థానంలో నిలిచాడు.

# అయ్యర్‌కు శస్త్ర చికిత్స విజయవంతం



**కోల్‌కత్తా:** టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్, కెకెఆర్ ఫుల్‌టైమ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వెన్నుగాయంపై అప్‌డేట్ వచ్చింది. బ్యాక్‌పెయిన్‌తో బాధపడుతున్న అయ్యర్ ఈసీజన్ మిస్సయ్యాడు. లండన్‌లోని ఓవల్ స్టేడియంలోజరిగే ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కూడా దూరం అయ్యాడు. లండన్‌లో చికిత్స చేయించుకుంటున్న కెకెఆర్ కెప్టెన్ ఐపిఎల్‌కుముందే లండన్‌కువెళ్లిపోయాడు. తాజాగా శస్త్రచికిత్సను కూడా వైద్యులు పూర్తి చేసారు.

ఆసుపత్రి బెడ్‌పైనుంచి థమ్సప్ సిగ్నల్ ఇస్తూ శ్రేయస్ అయ్యర్ లేటెస్ట్ ఫోటోను విడుదలచేసాడు. బ్యాక్ సర్జరీ ముగిసిన తర్వాత కొద్దిసేపు నడిచినట్లు తెలిసింది. నడుస్తుండగా ఎలాంటి ఇబ్బందులు లేవని మునపటిలా పెయిన్‌కూడా లేదని అయ్యర్‌కు సర్జరీ నిర్వహించిన వైద్యులను ప్రస్తావిస్తూ వార్తలు వచ్చాయి. 28 ఏళ్ల ఈ డ్యాషింగ్ బ్యాటర్ మూడు నెలల విరామం తర్వాత పూర్తిస్థాయిలో క్రికెట్‌లో ఎంట్రీ ఇవ్వవచ్చని అంచనావేసింది. మూడునెలల రెస్ట్‌తర్వాత బెంగళూరులోని నేషనల్‌క్రికెట్ అకాడమీలో రీహ్యాబిలి టేషన్ క్యాంప్‌కు హాజరు కావాలి.

తన ఫిట్‌నెస్ నిరూపించుకోవాలిస ఉంటుంది. పూర్తిఫిట్‌నెస్ సాధిస్తే ఈఏడాది అక్టోబరునవంబరు మధ్య జరిగే ఐసిసి ప్రపంచకప్ 2023కోసం జట్టుకు అందుబాటులోకి రాగలడని అంచనా.

# చోరీ జరిగిన ఢిల్లీ కేపిటల్స్ క్రికెట్ కిట్లు రికవరీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ టీమ్‌లోని కొందరుప్లేయర్ల కిట్‌లు చోరీకి గురయ్యాయి. బెంగళూరు మ్యాచ్ అనంతరం తదుపరి మ్యాచ్ కోసం ఢిల్లీకి చేరింది. ప్రయాణంలో ఢిల్లీ జట్టులోని కెప్టెన్ డేవిడ్ వార్నర్, ఆల్‌రౌండర్ మిచెల్‌మార్ష్, యంగ్ బ్యాటర్‌యశ్‌దూల్ బ్యాట్స్ చోరీకి గురయ్యాయి. దీనితో కోల్‌కత్తా మ్యాచ్‌లో పూర్తిస్థాయి కిట్‌లేకుండానే ముగ్గురూ మ్యాచ్ ఆడారు. బెంగళూరునుంచి ఢిల్లీకి ప్లేయర్లు వెళ్లేక్రమంలో వారి లగేజి తరలింపు బాధ్యతని ఓ ప్రైవేటు ఏజెన్సీకి ఢిల్లీ టీమ్‌మేనేజ్‌మెంట్ అప్పగించింది ఆ ఏజెన్సీలో పనిచేసే వ్యక్తులు ముగ్గురు క్రికెటర్ల కిట్‌లోని బ్యాట్‌లను దొంగిలించారు. పోలీసులు తమ దర్యాప్తులో నిందితుల్ని అదుపులోకి తీసుకుని ప్లేయర్లకు వారి బ్యాట్‌లను అందచేసారు. ఈ మేరకు ఆబ్యాట్‌ల ఫోటోని డేవిడ్ వర్నర్ తన ట్విట్టర్‌ఖాతాలో షేర్‌చేసాడు. ఇంకా కొన్ని బ్యాట్‌లు మిస్ అయ్యాయని వార్నర్ వెల్లడించాడు.

# మా విజయాన్ని ఊర్వశి ఖాతాలో వేయడమేంటి?

## ఢిల్లీకేపిటల్స్ విక్టరీపై ఫ్యాన్స్ కామెంట్స్




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఎట్టకేలకు తొలివిజయం సాధించింది. కెకెఆర్‌తో జరిగిన మ్యాచ్లఓ 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయాన్ని కొందరు మాత్రం బాలివుడ్ నటి ఊర్వశి రౌతేలా క్రెడిట్‌లో వేయడం ఆసక్తి కలిగించింది. ఇక ఢిల్లీకేపిటల్స్ కెకెఆర్‌మ్యాచ్‌లో బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పసుపు కలర్ మిడ్డీలో వచ్చిన ఆమె తన అందంతోప్రేక్షకులను కట్టిపడేసింది. ఊర్వశిరౌతేలా ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఢిల్లీకేపిటల్స్ విజయాన్ని ఆమెతో ముడిపెట్టడం ఏంటని కొందరు ఫ్యాన్స్ మండి పడుతున్నారు.

ఆమే ఏదో మ్యాచ్‌చూడ్డానికి వచ్చింది. అలా అని ఢిల్లీ కేపిటల్స్ విజయానికి రౌతేలా అనడం కరెక్ట్ కాదు. ఇది వినడానికే విడ్డూరంగా ఉంది. ఇంకెంతకాలం ఊర్వశి రౌతేలా జపంచేస్తారు అని కామెంట్ చేసారు.



TATA IPL 2023 Playoffs and final schedule

| Date | Match | Venue |
| --- | --- | --- |
| 23-May-23 | Qualifier 1 - Team 1 vs Team 2 | Chennai |
| 24-May-23 | Eliminator - Team 3 vs Team 4 | Chennai |
| 26-May-23 | Qualifier 2 - Winner of Eliminator vs Loser of Qualifier 1 | Ahmedabad |
| 28-May-23 | Final - winner of Qualifier 1 vs winner of Qualifier 2 | Ahmedabad |

## ప్లేఆఫ్స్, ఫైనల్స్‌కు

# బిసిసిఐ షెడ్యూల్

**ముంబయి:** ఉత్కంఠభరితంగా సాగుతున్నఐపిఎల్ 16వ సీజన్‌లో ప్లేఆఫ్స్ ఫైనల్ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూలు, వేదికలను భారత క్రికెట్ నియంత్రణ మండలి ఖరారుచేసింది. చెన్నై, అహ్మదాబాద్ మైదానాలు వేదికలుగా ఈ మ్యాచ్‌లు జరుగుతాయని వెల్లడించింది. మే 23వ తేదీన క్వాలిఫయర్ వన్, 24వతేదీ ఎలిమినేటర్‌మ్యాచ్‌లు చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా నిర్వహిస్తారు. ఇక మే 26వ తేదీ క్వాలిఫయర్ రెండు, 28వ తేదీ ఫైనల్‌మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియం వేదికగాజరుగుతాయని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించారు. ఐపిఎల్ 16వ సీజన్ లీగ్ దశలో మొత్తం 70 మ్యాచ్‌లు జరుగుతాయి. మే 21వ తేదీతో లీగ్‌మ్యాచ్‌లు ముగుస్తాయి. తర్వాత ప్లేఆఫ్ మ్యాచ్‌లు ప్రారంభంఅవుతాయి. ప్రస్తుతం ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగాను, ఉత్కంఠ భరితంగాను సాగుతోంది.

# వాణిజ్యం

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఐటి, కన్స్యూమర్ గూడ్స్ రంగ షేర్లలో వచ్చిన అమ్మకాలు హరించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ చివరికి 22.71 పాయింట్లు లాభపడి 59,655.95 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 0.40 పాయింట్ల స్వల్ప లాభాంతో 17,624.05 మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 18 పైసలు పతనమై రూ.82.22 వద్ద నిలిచింది. ఐటిసి, టిసిఎస్, విప్రో, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, మారుతి సుజుకీ, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటి కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 2022-23 నాలుగో త్రైమాసికంలో రూ.3,983 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. ఆదాయాలు 18శాతం వృద్ధి చెంది రూ.26,606 కోట్లకు చేరాయి. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు 1.03 శాతం పెరిగి రూ.1,048.20 వద్ద నిలిచింది. వొడాఫోన్ ఐడియా బోర్డులోకి కుమార మంగళం బిర్లా తిరిగొచ్చిన నేపథ్యంలో కంపెనీ షేర్లు శుక్రవారం పుంజుకున్నాయి. షేరు విలువ 6.61శాతం పెరిగి రూ.6.40వద్ద నిలిచింది. జెన్‌సోల్ ఇంజినీరింగ్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.633 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. దీంతో ఈ షేరు 1.76శాతం పుంజుకొని రూ.1,140 వద్ద నిలిచింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ షేరు 2.09 శాతం క్షీణించి రూ.156.65 వద్ద నిలిచింది.



# పసిడిపైనే సంపన్నుల పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** దేశంలోని అత్యంత సంపన్న వర్గం (యుహెచ్‌ఎన్ డబ్ల్యూఐ) 2022లో తమ మొత్తం పెట్టుబడిలో ఆరుశాతం బంగారంపై పెట్టారని ఓ నివేదిక తెలిపింది. చైనాలోని అధిక సంపన్నులు సైతం బంగారంపై 6శాతం పెట్టుబడితో భారత్‌తో పాటు సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నారని ఒక ప్రకటనలో తెలిపింది.

మొదటి స్థానంలో ఆస్ట్రియాలోని అత్యంత సంపన్న వర్గం తమ సంపదలో 8శాతాన్ని బంగారంపై పెట్టారు. ప్రపంచ ఆసియా-పసిఫిక్ ప్రాంతాల సగటు కంటే భారతీయ అధిక సంపన్నులే ఎక్కువగా బంగారం కోసం కేటాయిస్తున్నారు. గతేడాది ప్రపంచంలోని యుహెచ్‌ఎన్‌డబ్ల్యూఐలు బంగారంపై 3శాతం పెట్టుబడి పెట్టగా, ఆసియా-పసిఫిక్ ప్రాంతం సగటు బంగారంపై పెట్టుబడి 4శాతంగా ఉంది. కొన్నేళ్లుగా పసిడి అందిస్తున్న రాబడి కారణంగానే సంపన్నులు బంగారంపై పెట్టుబడులకు ప్రధాన కారనాలలో ఒకటని కూడా ఆ నివేదిక తెలిపింది. 2019-2023 మధ్య ఐదేళ్లలో బంగారం 69శాతం కంటే



ఎక్కువ రాబడిని ఇచ్చింది. కరోనా మహమ్మారి, తక్కువ వడ్డీరేట్లు, ప్రపంచంలోని అనేక సెంట్రల్ బ్యాంకులు అనుసరించిన లిక్విడిటీ చర్యల తో పసిడి ధరలు పెరిగిన విషయం విదితమే. ప్రస్తుత అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో స్థిరంగా, ద్రవ్యోల్బ ణాన్ని అధిగమించి రాబడి, రక్షణను అందించే బంగారం లాంటి పెట్టుబడి మార్గాలను ప్రజలు ఎంచుకుంటున్నారని కూడా నివేదిక వెల్లడించింది.

# కియా, హ్యూండాయ్ కార్ల రీకాల్

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** దక్షిణ కొరియాకు చెందిన దిగ్గజ వాహన తయారీ సంస్థలైన కియా, హ్యూండాయ్ కంపెనీల కార్లను అమెరికా దేశంలో రీకాల్ చేసేయాలని ఆ దేశ ఫెడరల్ ప్రభు త్వానికి అభ్యర్థనలు వచ్చాయి. ఎందుకంటే ఆ కార్లను సులువుగా దొంగిలిస్తున్నారని. అమెరికాలోని 17 రాష్ట్రాల అటార్నీ జనరల్‌లు మిలియన్ల కొద్దీ కియా, హ్యూండాయ్ కార్లను రీకాల్ చేయాలని ఫెడరల్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అమెరికా దేశంలో గత దశాబ్దంలో విక్రయించిన కొన్ని కియా, హ్యూం డాయ్ కార్లలో ఇంజిన్ ఇమ్మొ బిలైజర్‌లు లేవు. వీటిని చాలా కార్లలో ప్రామాణిక ఫీచర్‌గా పరిగణిస్తారు. కీ లేకుండా ఇంజిన్‌ను స్టార్ట్ చేయకుండా ఈ ఇంజిన్ ఇమ్మొబిలైజర్‌లు నిరోధిస్తాయి. కేవలం స్క్రూడ్రైవర్, యుఎస్‌బి కేబుల్‌తో కియా, హ్యూండాయ్ కార్లను ఎలా కొట్టేయొచ్చో చూపించే కొన్ని విడియలో సోషల్ మీడియాలో, టిక్‌టాక్‌లో దర్శనమిస్తున్నారు. లాస్ ఏంజిల్స్‌లో కేవలం హ్యూండాయ్, కియా కార్ల దొంగతనాలు 2022లో దాదాపు 85శాతం పెరిగాయి. నగరంలో జరిగిన మొత్తం కార్ల దొంగతనాలలో హ్యూండాయ్, కియా కార్ల దొంగతనాలు 20శాతంగా ఉన్నాయని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ కార్యాలయం తెలిపింది. దొంగిలించిన ఈ కార్లు 14 ప్రమాదాలు, ఎనిమిది మరణాలకు కారణమయ్యాయని పేర్కొంటోంది.




# ఇపిఎఫ్ఒలో 13.46 లక్షల మంది చేరిక

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** రిటైర్‌మెంట్ ఫండ్ బాడీ ఇపిఎఫ్ఒ ఈ యేడాది ఫిబ్రవరిలో 13.96 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్‌లను నమోదు చేసింది. ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ తాత్కా లిక పేరోల్ డేటాలో ఈ మేరకు హైలైట్ చేసిం ది. కొత్త సభ్యుల్లో దాదాపు 7.38 లక్షల మంది తొలిసారిగా ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చారని కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కొత్తగా చేరిన సభ్యుల్లో అత్యధికంగా 2.17 లక్షల మంది 16-21యేళ్ల వయస్సు గలవారు కాగా, 1.91 లక్షల మంది 22-25 యేళ్ల మధ్య వయ స్కులని కేంద్రం తెలిపింది. ఫిబ్రవరిలో నమో దైన మొత్తం కొత్త సభ్యుల్లో 18-25 సంవత్సరాలున్న వారు 55.37 శాతం మంది ఉండడం విశేషం. అయితే దేశంలోని సంఘటిత రంగం లోకి అడుగిడిన మోజారిటీ సభ్యులు మొదటి సారి ఉద్యోగార్థులు అని పేర్కొంది. దాదాపు 10.15 లక్షల మంది సభ్యులు ఇపిఎఫ్ఒ సభ్యత్వంలో తిరిగి చేరారని, గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య 8.59 శాతం పెరిగిందని కార్మిక శాఖ విడుదల చేసిన డేటా చెబుతోంది. అయితే వీరు గత కంపెనీలో ఫైనల్ సెటిల్ మెంట్ కోసం దరఖాస్తు చేయడానికి బదులు వారి అకౌంట్లను బదిలీ చేసుకున్న వారని పేర్కొంది. లింగం వారీగా చూస్తే నికర మహిళా సభ్యుల నమోదు 2.78 లక్షలు ఉండగా, ఆ నెలలో మొత్తం చేరిన మెంబర్స్‌లో వారి వాటా 19.93 శాతమని వెల్లడించింది.




వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో మహిళల భాగస్వామ్య ధోరణిని ఈ డేటా సూచిస్తోందని చెప్పింది. తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, జార్ఖండ్,పశ్చిమ బెంగాల్ మొదలైన రాష్ట్రాల్లో నికర సభ్యుల చేరికలో ట్రెండ్ నెల వారీగా పెరుగుతోంది. నికర సభ్యుల చేరిక విషయానికి వస్తే మొదటి 5 స్థానాల్లో మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, ఢిల్లీ లు ఉన్నాయి. ఇవి కలిసి ఫిబ్రవరిచేరికల్లో 58.62 శాతాన్ని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర లో అత్యధికంగా 20.90 శాతం కాగా తమిళ నాడు 11.92 శాతంతో రెండో స్థానంలో ఉంది.

# కోకాకోలా భూమి ప్రభుత్వానికి అప్పగింత

**తిరువనంతపురం, ఏప్రిల్ 21:** శీతల పానీయాల తయారీ సంస్థ కోకాకోలా పాలక్కాడ్ జిల్లాలోని ప్లాచిమడలో తన 35 ఎకరాల భూమిని కేరళ ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకోసం కోకాకోలా కంపెనీ చర్చల ప్రక్రియను ప్రారంభించింది. హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆఫీసర్ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ ట్రోవాటో, రాష్ట్రానికి ఆస్తి, భవనాన్ని అప్పగించాలనే కంపెనీ నిర్ణయాన్ని తెలియచేస్తూ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు లేఖ పంపారు.




రైతుల నేతృత్వంలోని ప్రతిపాదిత ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కోసం భూమిని విడుదల చేయడానికి కోకో కోలా కంపెనీ ఇప్పటికే చర్చలు ప్రారంభించింది. విద్యుత్ శాఖ మంత్రి కెఇ కృష్ణంకుట్టి నేతృత్వంలో జరిగిన చర్చల ప్రారంభంలోనే శీతల పానీయాల తయారీదారుడు భూమిని బదలీ చేసేం దుకు అంగీకరించారు. అక్కడి రైతులకు డెమో ఫామ్ ఏర్పాటు చేసేందుకు సాంకేతిక సహకారం అందించడానికి కంపెనీ ముందు కొచ్చింది.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఏప్రిల్ 21:** అక్షయ తృతీయ ముందు పసిడి ప్రియులకు షాక్ ఇస్తూ బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి.



ఇప్పటికే గత రెండు రోజులుగా పెరుగుతున్న బంగారం ధరలు శుక్రవారం కూడా మళ్లీ పెరిగాయి. 22క్యారెట్ల బంగారం పై రూ.200, 24క్యారెట్లు 10గ్రాముల బంగారంపై రూ.220 చొప్పున పెరిగాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,050, 10గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,150గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,200లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,250గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,050గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,150గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారంధర రూ.56,00గా ఉండగా, 10గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ.16,180గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం, కడప, కర్నూలు, చిత్తూరు, గుంటూరు, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,050గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,150గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు అత్యధికంగా ఉండే తమిళనాడులోని చెన్నై, మధురై, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరునవ్వేలి, తిరుచ్చిలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.61,800లుగా కొనసాగుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.